ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**బుధవారము, మార్చి 5, 2008**

**12 వ శా. స. XIII స. వాల్యూం -- III నంబరు -- 6**

**శక సంవత్సరము - 1929, ఫాల్గుణం - 15**

## WEDNESDAY, THE 5TH MARCH, 2008

**12 L.A. XIII S. VOL-- III No. - 6**

15 - Phalgun, 1929 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదమూడవ సమావేశము : పద్దెనిమిదవరోజు)
**బుధవారము, మార్చి 5, 2008**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు(అనుబంధము -2)
4. 344వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

    రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు గురించి

5. ప్రభుత్వ తీర్మానము
    1. కోలాలంపూర్‌లో జరిగిన ప్రపంచ కప్ (అండర్ 19) విజేతలైన ఇంటియా జట్టుకు అభినందనలు తెలియజేయడు గురించి.
    2. ఒడిఐ-ట్రై సిరీస్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించిన ఇండియా జట్టుకు అభినందనలు తెలియజేయడం గురించి.
6. 344వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము (కొనసాగింపు)

    రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు గురించి

7. వివరణలు
    1. సబ్సిడీ ధరకు పామోలిన్ ఆయిల్ మరియు కందిపప్పు పంపిణీ విధానం గురించి
    2. నర్సీపట్నం ఎం.ఎల్.ఎ., శ్రీ సిహెచ్ అయ్యన్న పాత్రుడు (టిడిపి) ఆయన సహచరులు మంత్రి బొత్సా సత్యనారాయణగారి కాన్వాయిని అడ్డుకొనగా వారిని ప్రక్కకు తొలగించుట గురించి


----------------

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానములను గురించి

DR.NAGAM JANARDHAN REDDY: Sir, I came here after doing meditation.

MR.SPEAKER: If you have done meditation, I can presume it to be a very smooth day today.

DR.NAGAM JANARDHAN REDDY: Let the Hon'ble Finance Minister also meditate Sir.

MR.SPEAKER: Adjournment motions have been received today.

The first adjournment motion from Sri E.Dayakar Rao Garu and others regarding the problems being faced by the farmers and domestic consumers including students who are appearing for examinations, due to acute shortage of power in the State, is disallowed.

The second adjournment motion from Sri Nomula Narsimhaiah Garu and others regarding the problems being faced by the farmers, domestic consumers and the students who are appearing for examinations and staying in social welfare hostels due to acute shortage of power in the State, is disallowed.

The third adjournment motion from Sri Chada Venkat Reddy Garu and others regarding the measures to be taken for supply of uninterrupted power for the convenience of the farmers and domestic consumers in the State, is disallowed.

The fourth adjournment motion from Sri G.Kishan Reddy Garu regarding the low voltage and supply of uninterrupted power to the agriculture at least seven hours a day in villages causing heavy loss to the farmers community in the State, is disallowed.

The last but not the least adjournment motion from Sri Komoreddi Ramlu Garu regarding the sanction of protected water supply scheme to the flouride villages in Kutlapur, Medipalli, Ibrahimpatnam, Mallapur and Metpally in Ketpalli Mandal and some villages in Korutla Mandal in Metpally Constituency, is disallowed.

నాకు చాలా సంతోషం మీరందరూ కూడా ఒకే ఇష్యూపై ఇచ్చారు. ఆ ఇష్యూను చర్చించడానికి మూవ్ అయింది. మీరు సుదీర్ఘంగా చర్చించేందుకు అవకాశం వుంది. చాలా సంతోషం. ఇప్పుడు మీరంతా కలిసి పవర్‌పై ఇచ్చారు. నిన్ననే డిమాండ్స్ మూవ్ అయి వున్నాయి. The issue is opportunity is there and elaborately you can discuss it. అంతకు ముందు మీరు ఇచ్చిన 344 ఆరోగ్య శ్రీ పైన వారు ఇచ్చారు. మీరు పెట్రోల్ డీజిల్‌పైన, కరెంటు ఇష్యూలో ఈ రోజే మాట్లాడానికి అవకాశం వుంది. So there is opportunity for you. నోముల నర్సింహ్యా గారు ఈ రోజు పవర్‌పైన డిమాండు మూవ్ అయింది కదా.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)రోజు పవర్‌పైన డిమాండు వున్నది. కనుక మాట్లాడానకి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః విద్యుత్తు కోతపై మీరు ఏదైతే మాట్లాడాలి అనుకున్నారో, దానిని చర్చించడానికి ఈ రోజు మాట్లాడానికి అవకాశం వుంది. We will take up now. Kindly cooperate. It is only 8.30 a.m. now. You have ample opportunity and tremendous scope to put forward your views during the discussion on debates. అందరు ఒక దానిపై మాట్లాడడానికి ఇచ్చారు. ఈ రోజు ఉదయం. 11.30 గంటల తర్వాత దాని గురించి మాట్లాడానికి అవకాశం వస్తుంది.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ సీట్ల వద్ద " విద్యుత్తు కోత ప్రజలకు వాత" అనే ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేసారు)

మిస్టర్ స్పీకర్ః మీరు ఒక ముఖ్యమైన అంశము మీద అడ్జర్న్‌మెంట్ నోటీస్ ఇచ్చారు. Though there is scope, you want to go beyond the scope. ఈ రోజు ఉదయం. 11.30 గంటల తర్వాత దాని గురించి మాట్లాడడానికి అవకాశం వస్తుంది. After 11.30 a.m. you avail the opportunity and speak on that. That is enough now.

శ్రీ నోముల నర్సింహయ్యః ఈ రోజు పవర్‌పైన డిమాండు వున్నది. కనుక మాట్లాడానికి అవకాశం ఇవ్వండి.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ సీట్ల వద్ద " విద్యుత్తు కోత ప్రజలకు వాత" అనే ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేసారు)

MR.SPEAKER: My appeal to the Floor Leaders is ఈ రోజు మీరు చెప్పిన అన్ని విషయాలు ఎజెండాలో వున్నాయి. మాట్లాడడానికి అవకాశం వస్తుంది. అల్లరి చేస్తే, మీ సమయం కోల్పోతారు. మీరు ఏమి మాట్లాడుతారో, అన్ని కూడా మీ వైపున వున్నాయి. It is up to you. Whatever you want, it is there in the agenda. Please sit down.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఈ రోజు పోస్టు చేస్తున్న క్వశ్చన్ నం . 1 (9128), మరియు 10(9333) మీరు అనుమతి ఇస్తే, 2 ప్రశ్నలకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

MR.SPEAKER: I have no problem. It is the same question. One is general and the other is specific. ఒకటి నిజామాబాదునకు పరిమితం అయింది. ఒకటి రాష్ట్రానికి సంబంధించి ఈ రోజు We will go by it. No problem. He is saving your time.

ఉ.8.40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## సమగ్ర భూమి రికార్డులు

ప్రశ్న నెం . 1 (9128)

సర్వశ్రీ ఆన ం వివేకానంద రెడ్డి (నెల్లూరు), సర్వశ్రీ ఆదాల ప్రభాకర రెడ్డి (సర్వేపల్లి), సర్వశ్రీ ఎన్.సుబ్రహ్మణ్యం (సూళ్లూరుపేట), శ్రీమతి మాగుంట పార్వతమ్మ (కావలి), సర్వశ్రీ కె.విష్ణువర్ధన రెడ్డి (ఆలూరు), ఎం. చంద్రశేఖర్ రెడ్డి (ఉదయగిరి) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. ప్రభుత్వం రాష్ట్రంలోని భూములకు సంబంధించి సమగ్ర రికార్డులను తయారు చేయాలని ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఈ విషయంలో తీసుకొనబోతున్న సమగ్ర చర్యలు ఏమిటి?

**రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)ః**

అ. అవునండీ.

ఆ. ప్రభుత్వం భూభారతి ప్రాజెక్టును మంజూరు చేసింది. ప్రాజెక్టు ప్రధాన అంశాలు ఈ విధంగా వున్నాయి.

I) గ్రామీణ, పట్టణ ప్రాంతాల రెండింటిలో ల్యాండ్ పార్సిల్‌కు సంబంధించిన టెక్స్ ట్యూయల్, గ్రాఫికల్ భూ సమాచారం ఇమిడివున్న ఏకీకృత హక్కుల డిజిటల్ రికార్డు.

II) ఆటో అప్‌డేటింగ్ – దీనివల్ల అన్ని సమయాలలో వాస్తవాల సమాచారం అందుబాటులో వుంది.

III) పారదర్శకమయిన, అందుబాటు – సమాచార కియోస్కులు, ఇంటర్‌నెట్, ఇ సేవా కేంద్రాల ద్వారా సింగిల్ పాయింట్ మల్టి పాయింటు అందుబాటును కల్పిస్తుంది.

IV) స్వయం పోషకత్వం – దీనివల్ల నిర్వహణలకోసం ప్రభుత్వ నిధులపై ఆధార పడనక్కర్లేదు.

V) జిఐఎస్ – విధానం సమగ్ర భూ సమాచారం – గ్రామీణ, పట్టణ ప్రాంతాలకోసం వ్యక్తిగత భూ కమతాలనుండి రాష్ట్ర స్థాయివరకు మల్టి లేయార్డు జిఐస్‌లో అందుబాటులో వుంది.

VI) సిస్టం, పౌరుల స్నేహపూరిత సేవలను సింగిల్ డెడికేటేడ్ ఏజన్సీచే నిర్వహణ.

## రాష్ట్రంలో 'భూ భారతి ' కార్యక్రమం అమలు

ప్రశ్న నెం. 10(9333)

శ్రీ వి.నరేందర్ రెడ్డి (మహబూబాబాదు), శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ), శ్రీ జి. శాయన్న (సికింద్రాబాదు కంటోన్మెంటు), శ్రీ కె.హరీశ్వర్ రెడ్డి (పరిగి) – గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. నిజామాబాద్ జిల్లాలో ప్రయోగాత్మక ప్రాతిపదికపైన సమగ్ర భూముల సర్వే కోసం చేపట్టిన భూభారతి కార్యక్రమం ప్రస్తుతం ఏ దశలో ఉంది?

ఆ. ప్రస్తుతం రాష్ట్రంలోని ఎన్ని జిల్లాలలో సదరు కార్యక్రమాన్ని అమలు పర్చడమవుతున్నది,

ఇ. రాష్ట్రం అంతటా సదరు కార్యక్రమాన్ని అమలుపర్చేందు కోసం అయ్యే అంచనా వ్యయమెంత,

ఈ. ఇప్పటివరకు నిర్వహించిన సదరు సమగ్ర సర్వే నుండి పొందిన ఫలితాలు ఏమిటి? ఈ విషయాలలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి?

**రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)ః**

అ. అవునండీ . మొత్తం 922 గ్రామాలకు గాను 343 గ్రామాలలో సర్వే పని పూర్తయింది.

ఆ. నిజామాబాద్ జిల్లాలో మాత్రమే అమలు పర్చడమవుతున్నది.

ఇ. అంచనా మొత్తం సుమారు రూ.1556 కోట్లు.

ఈ. ఇప్పటివరకు, రికార్డులు ఖచ్చితంగా వుండటానికి గాను క్రాస్ వెరిఫికేషన్ కోసం 2,62,455 ల్యాండ్ పార్శిల్ మ్యాప్‌లను భూ యాజమానులకు జారీ చేయడమయింది. వ్యత్యాసం ఏదైన వున్నట్లయితే, దానిని పరిశీలించి, సవరించిన భూ పార్శిల్ మ్యాప్‌లను తక్షణమే భూ యాజమానులకు జారీ చేయడమవుతున్నది.

శ్రీ వి.నరేందర్ రెడ్డిః అధ్యక్షా, భూ భారతికి సంబంధించి 2007, జూన్ లోపు నిజామాబాద్‌లోని, పైలెట్ ప్రాజెక్టుపై సర్వే పూర్తి చేయాలని జీవో ఇవ్వడం జరిగింది. కాని వాస్తవంగా చూస్తే రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ద్వారా చేసే సర్వే వల్ల గ్రామాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తెలంగాణా ప్రాంతాల్లో 100 సంవత్సరాల క్రితం సర్వే జరిగింది. ఈ సర్వే వల్ల భూ రికార్డులకు సంబంధించి చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో పెద్ద కమతాలన్నీ కూడా చిన్న కమతాలుగా తయారవుతున్నాయి. నిజామాబాద్ జిల్లాకు సంబందించి 4,17,125 సర్వే నెంబర్లు ఉన్నాయి. మొత్తం18,54,000 ఎకరాలు, 922 గ్రామాలలో ఉంటే అందులో 350 గ్రామాల్లో సర్వే పూర్తి అయినట్లుగా జవాబు చెపుతున్నారు. కానీ, వాస్తవంగా వీరు సర్వే చేసిన భూములలో 83 శాతం తేడా ఉన్నట్లు అక్కడ ఉన్న రైతుల ద్వారా తెలుస్తోంది. సాధ్యాసాధ్యాలు ఎంతవరకు జరుగుతాయనే విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచించకుండా ఈ కార్యక్రమం చేపట్టడం వలన గ్రామీణ ప్రాంతాలలో అల్లర్లు జరిగే అవకాశం మనకు స్పష్టంగా కనిపిస్తోంది. సర్వే వాస్తవానికి దగ్గరగా లేదు.

సర్వేలో 82 నుండి 85 శాతం వరకు తప్పులున్నాయని తెలుస్తోంది. ఫీల్డ్ లెవెల్లో ఎవ రయితే ఉన్నారో, వారు ఎంత భూప్రమాణంలో ఉన్నారో ఆ సర్వే నెంబర్లు తీసుకొని సర్వే చేస్తే ఆ సర్వే వాస్తవం గా ఉంటుంది. ఏరియల్ సర్వే వల్ల రైతులకు న్యాయం జరుగుతుందనే విషయం వాస్తవం కాదు. దీని

సాధ్యాసాధ్యాల విషయం కూడా మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసి ఉంది. ఈ రోజు ప్రభుత్వం రూ. 1,554 కోట్లు రాష్ట్ర వ్యాప్తంగా కేటాయించామంటున్నారు. నిజామాబాద్ జిల్లాకు రూ.34 కోట్లు కేటాయించడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలో మొత్తం తొమ్మిది మండలాలలో పని జరుగుతోంది. కానీ, సర్వే జరిగే చోట ఎక్కడా కూడా రెవెన్యూ స్టాఫ్ లేదు. జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ పోస్టు ఖాళీగా ఉంది. సర్వే ఇన్స్పెక్టర్లు ఇద్దరు ఉన్నారు. సర్వేయర్లు 20 మంది ఉన్నారు. డిప్యూటీ సర్వేయర్లు ఒక్కరే ఉన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు 72 మంది ఉండవలసిన చోట ఆరుగురు మాత్రమే ఉన్నారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టులో ఒక్కరే ఉండగా, 35 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పరిస్థితులు ఈ విధంగా ఉంటే పైలెట్ ప్రాజెక్టు ఏ విధంగా నడుస్తుంది? ఈ కార్యక్రమాన్ని మంచి ఉద్దేశ్యంతో చేపట్టారా? లేక సర్వే చేసే ఏజెన్సీకి లబ్ది చేకూర్చాలని చెపట్టారా? అనే విషయాలు మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి. ఇది ఆచరణ సాధ్యమైన కార్యక్రమమేనా అని సభలో చర్చ జరగాలి. ప్రభుత్వం ఏజెన్సీకి రూ.1,554 కోట్లను అప్పచెప్పాలనే ఉద్దేశ్యం మాత్రమే ఉందా?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, ఈ భూభారతి కార్యక్రమం వలన రైతులే కాకుండా నిరుపేద రైతు కూలీలు కూడా లబ్ది పొందే విధంగా అనూహ్యమయినటువంటి పరిణామాలు, లాభధాయకమైన పరిణామాలు ఈ రోజు రాష్ట్రంలో రావడం జరిగింది. భూభారతి సర్వే ద్వారా ఇప్పటివరకు ల్యాండ్ బ్యాంక్‌లో శ్రీకాకుళం, నిజామాబాదు, అనంతపూర్,కడప, నెల్లూరు, కరీంనగర్ జిల్లాలే కాకుండా ఈ రాష్ట్ర వ్యాప్తంగా ఈ భూభారతిని విస్తరింపచేసే అవకాశం ఉందా? అని మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. భూయజ్ఞంలో నెల్లూరులో నాలుగు విడుతల కార్యక్రమంలో 47,043 ఎకరాల భూపంపిణీ జరిగింది. అటువంటి మంచి కార్యక్రమాన్ని చేయడమే కాకుండా గతంలో ఇచ్చినటువంటి డి-ఫారం పట్టాలను కొంతమంది అనర్హుల చేతి నుంచి ఈ ప్రభుత్వం చేజిక్కించుకుంది. డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు తీసుకున్న నిర్ణయాలకు ఈ రోజు రైతులందరూ కూడా వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు.

ఎకో డెవలెప్‌మెంట్ క్రింద ఎంత భూమిని ఆదీనంలోకి తీసుకున్నారో కూడా మంత్రిగారిని తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. గతంలో మెట్ట ప్రాంతాలయినటువంటి ఆత్మకూరు, ఉదయగిరి, రాపూరు ప్రాంతాలలో ఉన్నటువంటి లార్జ్ ఎక్స్టెంట్ ఆఫ్ పొలాల్ని ఈ రోజు ఇందిరా క్రాంతి పథకం క్రింద వాళ్లకు ఒక్క భూమిని ఇవ్వడమే కాకుండా, ఆ భూమిని అభివృద్ధి చేసుకోవడానికి కావలసిన నిధులను కూడా సమకూర్చాలి. వాటికి కావలసినటువంటి సదుపాయాలనన్నింటినీ కూడా ఏర్పరచాలనే ఒక మహత్తరమైన ఆశయంతో ఇందిరా క్రాంతి పథకం తరపున ఈ ప్రభుత్వం చేపట్టిన భూభారతి కార్యక్రమాలను వేగవంతం చేసింది. నెల్లూరు జిల్లాలో ఎన్ని ఎకరాలు సాగులోకి తీసుకున్నారో కూడా తెలియచేయవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చాడ వెంకట రెడ్డిః అధ్యక్షా, భూభారతి కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం . తెలంగాణా ప్రాంతాల్లో సర్వే నెంబర్లు సరిగా లేక చాలా తగవులు వస్తున్నాయి. నిజామాబాద్ జిల్లాలో భూభారతి సర్వే ఎప్పుడు ప్రారంభించారు? ఎప్పటి లోగా ఈ సర్వే పూర్తి చేయాలని లక్షంగా నిర్ణయించుకున్నారు?

ఉ.8.50

ఇక రెండవ ప్రశ్న, భూభారతి సమగ్ర సర్వే నిమిత్తం నిజామాబాద్ జిల్లాలో ఎంత ఖర్చు చేశారు? ఈ కార్యక్రమంలోని మొదటి దశ కింద సర్వే చేపడుతున్న జిల్లాలేవి? ఆ జిల్లాల్లో ఎప్పటి నుండి సర్వే కార్యక్రమం

మొదలుపెడతారు? ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతటా ఎప్పటిలోగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదో తెలియచేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సార్, ఇది ఒక బాధ్యత గల ప్రభుత్వం చేసిన కార్యక్రమం. రాష్ట్రంలోని పరిస్థితి చూస్తే, ఎప్పుడో 1894 సంవత్సరంలో సర్వే ప్రారంభమయింది. తరువాత, 1909లో ఒకసారి జరిగింది. సహజంగా ప్రతి 45 సంవత్సరాలకు ఒకసారి సమగ్ర సర్వే చేసి, ల్యాండ్ రికార్డ్సును అప్ డేట్ చేయవలసిన అవసరం ఉంది. దురదృష్టవశాత్తు, నాడు ఉన్న ప్రభుత్వాలు ఈ కార్యక్రమం మీద శ్రద్ధ చూపించలేదు. బహుశా, పెద్దఎత్తున నిధులు ఖర్చు పెట్టవలసి వస్తుందని కాని, లేకపోతే, manual గా చేస్తున్నటువంటి సర్వేకు అనేక సంవత్సరాల సమయం పడుతుందని కాని వారికి ఆసక్తి లేకుండా పోయింది. దీని ద్వారా రాష్ట్రంలో పరిస్థితి ఎట్లా వచ్చిందంటే, ఒకసారి మనం చూసుకున్నట్లయితే ఇప్పటి వరకు ల్యాండ్ రికార్డ్స్ స్టేటస్ ఏ విధంగా ఉంది అంటే రాష్ట్రంలో 28, 449 గ్రామ పట్టాలకు సంబంధించి 8219 టిప్పన్స్, 37,17,726కు గాను 11,67,254, FMB లు అయితే, 47,67,552 కు గాను, కేవలం 6,08,418, సేత్వారీలకు సంబంధించి 28,449 కు గాను 6354 పూర్తిగా కనిపించడమే లేదు. అసలు నా దృష్టిలో కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన సమస్య కాదు ఇది. ఆస్తికి సంబంధించి ఏ వ్యవస్థలో అయితే సులువుగా, త్వరగానూ, చౌకగాను తన ఆస్తికి సంబంధించి సమాచారాన్ని నిరూపించుకోవడానికి అవకాశం పౌరుడికి లేకుండా పోతుందో ఆ సమాజంలో రెండు విషయాలు మనం గమనించ వలసి వస్తుంది. ఒకటి, బలహీనులైనటువంటి వారి ఆస్తిని ధనవంతులు కైవసం చేసుకునే అవకాశం వస్తుంది లాంగ్ టైమ్ లిటిగేషన్స్ వల్ల, ఇతర సమస్యల వల్ల వస్తుంది. రెండవది, సమాజంలో శాంతిభద్రతల సమస్య కూడా వస్తుంది. ఋజువు చేసుకోవడానికి అవకాశం లేని పరిస్థితుల్లో ఉన్నటువంటి వ్యవస్థ సమాజంలో కలహాలకు, యుద్ధాలకు దారితీసే పరిస్థితి వస్తుంది. నేడు గ్రామాల్లో ఇటువంటి పరిస్థితిని అందరం చూస్తున్నాము. చాలా ప్రాంతాల్లో మల్టీ క్లెయిమ్స్ ఉన్నాయి. తన భూమి తనదని ఋజువు చేసుకోవడానికి తంటాలు పడుతూ, నిరాశ పరిస్థితుల్లో ధనవంతులకే *చివరకు ఆ భూమిని వదిలివేసే సంఘటనలు మనకు కనిపిస్తున్నాయి. అంచేత ఈ పరిస్థితుల్ని సరిదిద్దడానికి ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఎక్కువగా రికార్డులు పోయినట్లుగా గుర్తించాము. ఎందుకంటే ఎప్పుడో 100 సంవత్సరాల క్రితం తయారుచేసిన రికార్డు ఉంటుందని ఆశించడం కాని, దాన్ని అప్‌డేట్ చేయకపోవడం వల్ల వచ్చిన నష్టాన్ని కాని* సహజంగానే ఎవరైనా ఊహించుకోవచ్చు. ఈ పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఒక ప్రాజెక్టును, ఒక concept ను అప్రూవ్ చేసి పైలట్ ప్రాజెక్టు కింద నిజామాబాద్ జిల్లాను ఎంపిక చేయడం జరిగింది. ఈ విధానం ఇప్పటికే కొన్ని దేశాల్లో అమల్లో ఉంది. ఇంతకు ముందు ప్రధాన ప్రశ్నకు సమాధానంగా నేను కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. ROR లేకపోతే, Registration కు సంబంధించిన ఇతర డిపార్టుమెంట్ల చుట్టూ ఒక వ్యక్తి తన అవసరం కోసం వెళ్లవలసి వస్తుంది. దాని వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటాడు. సమయం, ధనం అన్ని రకాల ఇబ్బందులు వస్తున్నాయి. కాబట్టి సమగ్రంగా ఇంటిగ్రేట్ చేసే ఒక వ్యవస్థను తీసుకుని రావాలని చేసిన బాధ్యతాయుతమైన నిర్ణయమే ఈ భూ భారతి పేరుతో సమగ్ర సర్వేకు ఆర్డర్ చేయడానికి కారణం. ఇది ఇప్పటికే కొన్ని దేశాలలో చాలా successeful గా జరుగుతోంది. దానిని మనం ఇప్పుడు ఇక్కడ అమలు చేస్తున్నాము. మొదటి దశలో పైలట్ ప్రాజక్టుగా నిజామాబాద్ జిల్లాను ఎన్నుకోవడం జరిగింది. నిజామాబాద్ జిల్లానే ఎందుకు తీసుకున్నారని అంటే, మన రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల కంటే నిజామాబాద్ జిల్లాకు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ జిల్లాలో కొండలు, గుట్టలు, నదులు, పట్టణ ప్రాంతాలన్నీ కలిసి ఉన్నాయి. కాబట్టి ఇటువంటి జిల్లాను తీసుకుంటే, మనకు అన్ని రకాల అనుభవాలు వస్తాయని చెప్పి నిజామాబాద్ జిల్లాను తీసుకోవడం జరిగింది. మిత్రులు మాట్లాడుతూ, దీనికి చాలా పెద్ద

ఎత్తున 1500 కోట్ల రూ.ల పైనే ఖర్చు పెట్టేస్తున్నట్లు , ఎవరికో కంట్రాక్టరుకు ఇచ్చేస్తున్నట్లుగా ఆరోపణలు చేశారు. అది కానే కాదు. ఈ ప్రాజక్టుకు సంబంధించి రూ. 17.50 కోట్ల ఎస్టిమేట్ వేస్తే, ఇప్పటి వరకు ఖర్చు పెట్టింది కేవలం రూ. 12.96 కోట్లు. అయితే 1500 కోట్లు ఖర్చు పెట్టేస్తున్నారని, అప్పుడే టెండర్లు ఇచ్చేసారంటూ విమర్శలు చేసారు కొంత మంది మిత్రులు. ఎంతసేపూ ఈ ఆలోచనే తప్ప బాధ్యతయుతంగా ఈ రాష్ట్రానికి సంబంధించి సర్వే రికార్డ్సుకు సంబంధించి మనం పౌరులకు ఏం చెపుతాం అనేటువంటి ఆలోచన లేకపోవడం చాలా దురదృష్టకరం అధ్యక్షా. నాకు తెలిసినంత వరకు, దీని వల్ల **future generations** కు చాలా ప్రయోజనం కల్గుతుంది. ఈ సమస్యకు ఏదైనా పరిష్కారాని ప్రభుత్వాలు కనుక్కోవలసి ఉంది. రికార్డ్సు లేవు, మీ మానాన మీరు పోండి, పౌరులందరూ తగలబడండి, తన్నుకు చావండి అని చెప్పేటటువంటి బాధ్యత లేని ప్రభుత్వం కాదు ఇది.

ఇకపోతే, రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని నాలుగు విడతలుగా చేపట్టాలనుకుంటున్నాము. 2012 సంవత్సరం వరకు పూర్తి చేయాలని నిర్ణయించుకున్నాము. కాకపోతే, ఒకటి రెండు సంవత్సరాలు పెరిగితే పెరగొచ్చు. ఇందులో చాలా ఇబ్బందులున్నాయి. నరేందర్ రెడ్డి చెప్పినట్లు కొన్ని ఉన్నాయి. అయితే దానికి ఎవరు కారకులు? సర్వే డిపార్టుమెంట్ను రద్దు చేసింది ఎవరు? ఆ డిపార్టుమెంటుకు చెందిన 500 మంది ఉద్యోగుల్ని తీసేసింది ఎవరు? అంటే సర్వే డిపార్టుమెంట్ అవసరం లేదా? సర్వే కొంత టెక్నికల్ జాబ్తో కూడుకున్నది అధ్యక్షా. మనం ఎప్పుడూ కంటిన్యూ చేస్తూ ఉండాలి. వారు ఆ పనిచేయకపోతే, ఈ ప్రభుత్వం వచ్చాక రిక్రూట్మెంట్కు అనుమతించాము. సర్వీసు కమీషన్ కొంత మందిని రిక్రూట్ చేసింది. అదే విధంగా డిఎస్సి కొంత కార్యక్రమం చేసింది. అయితే హైకోర్టులో ఉన్న చిన్న వ్యాజ్యం వల్ల కొంత ఆలస్యం జరిగింది. అక్కడ నుండి జడ్జిమెంట్ రాగానే సర్వేయర్స్ రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఏయే దశల్లో ఏయే జిల్లాల్లో ఈ ప్రోగ్రామ్ తీసుకుంటారని గౌ.సభ్యులు అడిగారు. మొదటి దశ కింద అంటే నిజామాబాద్ జిల్లాలో ప్రారంభించిన పైలట్ ప్రాజక్టుతో కలిపి, శ్రీకాకుళం, నెల్లూరు, అనంతపురం, కడప, కరీంనగర్ జిల్లాల్లో ఈ ఆర్థిక సంవత్సరం నుండి టేకప్ చేస్తాము. దీని కోసం బడ్జెట్లో కొంత డబ్బు కూడా కేటాయించడం జరిగింది. ప్రాసెస్ మొదలయింది. టెండర్లు పిలవడం జరిగింది. రెండవ దశ కింద అంటే రేపు రాబోయే ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్టణం, ప్రకాశం, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో టేకప్ చేయడం జరుగుతుంది. మూడవ దశ కింద, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి విజయనగరం, గుంటూరు, చిత్తూరు, మహబూబ్నగర్, ఖమ్మం జిల్లాల్లోనూ, నాల్గవ దశ కింద ఆ తరువాతి ఆర్థిక సంవత్సరం నుండి మిగిలిన జిల్లాల్లో సమగ్ర సర్వే కార్యక్రమం టేకప్ చేయడం జరుగుతుంది. అయితే ఇది వెంటనే పూర్తయ్యే కార్యక్రమం కాదు. దీనికి అత్యాధునికమైన సర్వే టెక్నిక్స్ అవలంభించడం, ఎక్విప్మెంట్, టెక్నాలజీని ఉపయోగించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది. ఇది కనుక ఒకసారి పూర్తయితే, ఈ **concept** కనుక పూర్తిగా విజయవంతం అయితే, దేశంలోనే ఈ విషయంలో మన రాష్ట్రం ఒక ఆదర్శప్రాయమైన రాష్ట్రంగా రూపొందుతుంది. ఈ కార్యక్రమం యొక్క ఫలితాల్ని చూసి, దేశమంతటా విస్తరింపచేయాలని కేంద్ర ప్రభుత్వం కూడా ఎదురుచూస్తోంది.

తరువాత, నరేందర్ రెడ్డిగారు చెప్పారు. తగువులు వస్తున్నాయి సర్వే నంబర్లు సమగ్రంగా లేవని అన్నారు. అది కరెక్టు కాదు. ఏరియల్ ఫొటోగ్రఫీ అనేది ఒక ప్రక్రియ. గ్రౌండ్ ట్రూతింగ్ అనేది విలేజ్కు పోయి మళ్లీ సర్వే నంబరు వేసి, వాళ్లకు మళ్లీ ఒకసారి అవకాశం ఇచ్చి, అనేక స్థాయిల్లో వారికి ఈ లెజిస్లేషన్

వస్తుంది. ఆ లెజిస్లేషన్‌లో ప్రతి సర్వే నంబరుకు అనుమానం ఉన్న ప్రతి రైతుకు అవకాశం ఉంటుంది. అదే విధంగా అనేక స్థాయిల్లో న్యాయవ్యవస్థ ఉంటుంది. అంచేత, ఒకరి సర్వే నంబరు ఇంకొకరికి ఇచ్చే అవకాశం, ఒకరి హక్కులు ఇంకొకరికి కల్పించే అవకాశం ఇందులో రాదు అధ్యక్షా. అయితే ఈ పైలట్ ప్రాజక్టు యొక్క ఫలితాలు వచ్చిన తరువాత మళ్లీ మనమందరం కూర్చోవడం జరుగుతుంది. అవసరమైతే మీ అభిప్రాయాలను తీసుకోవడం, మీ అనుమానాలు క్లారిఫై చేసే అవకాశం ఉంటుంది. అన్ని విషయాలు చాలా సిస్టమ్యాటిక్‌గా చేయడం జరుగుతుంది. దీనికి సంబంధించి లా రిఫామ్స్ కూడా ప్రభుత్వం ఎప్పుడో సిద్ధ చేసింది. అది ప్రిపరేషన్‌లో ఉంది. దీని కోసం లా ఫరమ్స్ యొక్క consultation తీసుకున్నాము.

ఉ . 9 .00

చాలా జాగ్రత్తగా ప్రభుత్వం దీనిమీద పనిచేస్తున్నది . అలాగే ఆనం వివేకానంద రెడ్డిగారు రెండు మూడు ప్రశ్నలు అడిగారు . ప్రాజెక్టు కు సంబంధించిన సర్వే వివరాలు, ఈ ప్రాజెక్టు క్రింద టేకప్ చేస్తే ఈ ప్రాజెక్టు క్రిందకు రాదు . ఉన్న సర్వే విధానంలోనే వారికి ఉన్నటువంటి సమాచారాన్నంతా వారికి పంపిస్తాము . వారు అడిగిన ప్రశ్నలో ఏదన్నా సమాచారం కావలసి వస్తే నెల్లూరు జిల్లాకు సంబంధించిన సమాచారాన్ని వారికి అందజేస్తాము .

మిస్టర్ స్పీకర్ : రెండు ప్రశ్నలు క్లబ్ చేశాము కాబట్టి రిప్లయి సమగ్రంగా వచ్చింది . ఏదన్నా స్పెసిఫిక్‌గా ఉంటే అడగండి .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నరేందర్ గారు అడిగిన అంశాలలో నిజామాబాద్‌కు సంబంధంచి పైలట్ ప్రాజెక్టు చేసినదాంట్లో లోపాలేమయినా ఉన్నాయా ? లేదా ? ఇందులో 83 శాతం మాత్రమే సరైన పరిస్థితిగా వుంది . మిగిలింది లేకుండా ఉంటే పుంఖానుపుంఖాలుగా దాంట్లో పనిచేసేవాళ్లు కొంతమంది కొన్ని పేపర్స్ ఇచ్చారు . పత్రికలలో వచ్చింది . దానికి సంబంధించి లోపాలు సరిచేసుకోడానికి ప్రయత్నం చేశారా ? రెండవది ఈ టీపెన్స్, సేత్వార్ రికార్డు గురించి చెప్పారు . మీ జిల్లానే సార్ . టీపెన్స్ సేత్వార్ లేకుండా నాకయితే పెద్దగా, మీరు ఇచ్చిన ల్యాప్‌టాప్‌లో నేర్చుకున్నది తప్ప నాకు పెద్ద పరిజ్ఞానం లేదు . దానంతట అదే సెటిలైట్స్ పోయి, సర్వే నెంబర్లు ఎక్కడున్నాయో చూచి, రాళ్లు వేసి చూపిస్తుందా ?

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, ఇది అమలయిన దేశాన్ని మీరు పర్యటించి వచ్చారు .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, వెనుక విద్యుత్తు లేకుండా కంప్యూటర్స్ నడిపించిన పరిస్థితి వ్యూహగానాలలో తేలిపోతున్నారు మా రెవిన్యూ మంత్రిగారు . నా దగ్గర ఇప్పటికి పటేల్ పట్వారీ దుర్మార్గమైన వ్యవస్థ రద్దయింది . అందరం ఆనందించాము . కాని ఆ రోజు నుండి ఈ రోజు వరకు ఒక్కటంటే ఒక్కటి పొసెషన్ కాలంలో రాసిన రికార్డు తీయించగలుగుతారా ? అసలు ఇప్పటివరకు ఎవరు కబ్జాలో ఉన్నారో వాడికి ఎంఆర్‌వో ఆఫీసులలో కబ్జారాసిచ్చే దిక్కులేదు . మీరు చేసే కార్యక్రమం చెడ్డది అని నేను అనడంలేదు . మంచిదే . రాసేవాడు లేకుండా, పొసెషన్ రికార్డులు చేసేవాడు లేకుండా భూభారతి చేస్తామని అంటే, మింగమెతుకు లేదు మీసాలకు సంపెంగనూనె రుద్దుకున్నట్లు ఉంటుంది మంత్రిగారూ, అందుకని మీ రెవిన్యూ స్టాఫ్ సంగతి ఏమిటి ? మీ

రెవిన్యూకు అంతటి శక్తి ఉందా ? దయచేసి శక్తికి మంచి మాట్లాడకండి . నేను ఎడ్వకేటుగా చేసిన అనుభవంతో చెబుతున్నాను . మీరు చేసే సర్వేవలన వాడికి వచ్చే సర్వేనెంబరులో ఖచ్చితంగా ఎక్కువనో తక్కువనో తేలుతుంది . దానిని ఎట్లా క్లెయిమ్ చేసుకోవాలి . క్లెయిమ్ చేసుకోవడంలో గొడవలు ఉన్నాయా లేదా ? దీనికి ఏ విధంగా లెజిస్లేషన్ తయారుచేస్తారు ? ఇంతకుముందు రికవరీ ఆఫ్ పొజీషన్‌కు వేయాలి సార్ . ఏదో పెద్దవాడయితే, బలవంతుడయితే గుంజుకుంటాడు తప్ప పేదవాడయితే రికవరీ ఆఫ్ పొ జీషన్ కు సూట్ వేయాలి . దీనిపై క్లారిటీ కావాలని కోరుతున్నాను .

శ్రీ జి . కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః అధ్యక్షా, ఇది ఇతరదేశాలలో చేపడుతున్నారుగానీ , ఇతరదేశాలలో భూ కమతాలు చాలా పెద్దగా ఉంటాయి . మనకు అటులవంటివి తక్కువ . సన్నకారు, చిన్నకారు రైతులు , జనాభా పెరుగుతున్నపుడు, భూమి రీ డిస్ట్రిబ్యూషన్ చేసుకోవడం వలన చిన్న కమతాలు ఉన్నాయి . ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే, రెండు మూడు ఎకరాలకు సంబంధించి సరిహద్దు నిర్ణయించడంలో గానీ, వీటన్నింటిలో పొరబాట్లు జరిగినట్లు పత్రికలలో ఆరోపణలు, ముఖ్యమంత్రిగారికి కూడా వివిధ పొలిటికల్ పార్టీల నుండి లెటర్లు వచ్చాయా లేదా ? దీనిపై ఎటువంటి ఆలోచన చేశారు . ఈ సరిహద్దులు నిర్ణయించడంలో రెవిన్యూ, సర్వే డిపార్ట్‌మెంట్స్ ఏవిధంగా కో ఆర్డినేట్ చేసుకుంటున్నారు . అందులో వస్తున్న ఇబ్బందులు ఏమిటి ? వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలేమిటి ?

శ్రీ వి . నరేందర్ రెడ్డి ః సార్, మంత్రిగారు ఇంతకుముందు లేదు, ఇప్పుడే ప్రారంభమయింది అని చెబుతున్నారు . వాస్తవానికి ఇది 1998 లో జిపిఎ విధానం ద్వారా రైతుల సమక్షంలోనే చేయాలనే ఆలోచనతో దీనిని తీసుకున్నారు . ఆ రోజులలో కరీంనగర్ జిల్లాలోని మాలకొండూరు, చిత్తురు జిల్లలో వి . కోట . గుంటూరు జిల్లాలో తాడేపల్లి గూడెం లలో కొన్ని సర్వేలు చేశారు . రైతుల సమక్షంలో చేస్తే బాగుంటుందని ఆ రోజులలో దాని కంటిన్యుయేషన్ ప్రోగ్రాం ఉంది . ఈ రోజు మంత్రిగారు 262455 మంది ల్యాండ్ పార్సెల్ మ్యాప్ క్రింద భూ యజమానులకు ఇచ్చినట్లుగా చెప్పారు . ఇందులో ఎన్ని కరక్టుగా ఉన్నాయనేది మంత్రిగారు చెప్పాలి . 82 నుండి 85 శాతం వరకు తప్పు అని రైతులు, అక్కడ వున్న రైతు సంఘాలు ఆందోళన చేస్తునారు . అందరినీ ఇన్‌వాల్వ్ చేయడంలేదు . ఉన్నంతలో ఏరియల్ సర్వేచేసి మేము తయారుచేశామని చెబుతున్నారు గానీ పూర్తిగా లోపభూఇష్టంగా ఉంది . ప్రభుత్వం చెబుతున్నారు, పట్టణాలలో చిన్న చిన్న ఆక్రమణలు కూడా ఉండకుండా మొత్తం మేము బాగు చేస్తామనేవిధంగా మంత్రిగారు చెబుతున్నారు . ఎక్కడ గానీ వీటికి సంబంధించి, ఇప్పుడు ఉన్నవాటికి కూడా ఆర్ ఒఆర్ పాస్‌బుక్ లేదు . ఉన్నచోట సేత్వార్, టీపెన్స్ లేవని మాట్లాడుతున్నారు . ఉన్నచోట వీళ్లు ఎంతవరకు ఇచ్చారో చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ . సుబ్రహ్మణ్యం ః సార్, రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాల నుండి దళితులు, హరిజనులు, గిరిజనులు ఎంతోకాలం నుండి భూములు అనుభవిస్తుంటే, గత ప్రభుత్వంలో వీటికి సంబంధించి సంపూర్ణ పాస్‌బుక్‌లు ఇవ్వకపోయినా, డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత హరిజన, గిరిజనుల పట్ల ఆయనకు ఉండే ప్రేమాభిమానాలతో సమగ్రమైన రికార్డులు ఇవ్వడం చాలా సంతోషం . రైతు కూలీలను రైతులుగా మార్చిన ఘనత డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వానికి దక్కుతుంది . ఈ సందర్భంగా మీద్వారా మంత్రిగారిని అడిగేది సిబిఎఫ్ఎస్

భూములు కొన్ని లక్షల ఎకరాలు ఉన్నాయి . నెల్లూరు జిల్లాలో సుమారు 3 వేల కోపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీలు ఉన్నాయి . చాలాకాలం నుండి ఆర్‌డివో మీదనో, సబ్ కలక్టరు మీదనో వాటి పట్టాలు ఉంటాయి . ఇవి కేవలం హరిజన గిరిజనులు అనుభవించేదానికి హక్కు ఉంటుంది . ప్రభుత్వం వారికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చే అవకాశం ఉందా లేదా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, గౌరవ నర్సింహయ్యగారు ఈ ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి, మీరు తప్పు చేస్తున్నారనే భావనతో మాట్లాడడం చాలా అన్యాయం . ఇంత బాధ్యత లేకుండా ఇన్ని సంవత్సరాలు రాష్ట్రంలో సర్వే చేపట్టకపోతే, ఈ ప్రభుత్వం స్వార్థమైన ప్రయోజనాలు, తాత్కాలికమైన ప్రయోజనాలు ఆశించకుండా ఇంత పెద్దఎత్తున ఈ కార్యక్రమం చేపట్టినందుకు అభినందించాలి . రికార్డుల పరిస్థితి ఇప్పుడు మాట్లాడినపుడు చెప్పారు . సేత్వార్ లేదు, ఆర్ ఒ ఆర్ సరిగా లేదు . గ్రాస్‌రూట్ లెవెల్లో రెవిన్యూ రికార్డులు పాడైపోయాయని అంటున్నారు . ఇవన్నీ కారణం . నేడు రాష్ట్రంలో ఉండే పరిస్థితికి మీరు చెప్పే మాటలే అద్దం పడుతున్నాయి . దీనిని చక్కదిద్దడం ఒక బాధ్యతాయుతమైన పని . రెండు విషయాలు నరేందర్‌గారు, నర్సింహయ్యగారు అడిగారు . ఏ పర్సంటేజ్ మీకు వచ్చింది అన్నారు . మొత్తం ల్యాండ్ సోర్సింగ్ మ్యాప్‌లు పట్టాదారులకు ఇచ్చినవి 2,62,455 . ఇందులో అభ్యంతరాలు వచ్చినవి 4797 మాత్రమే రావడం జరిగింది . ఆ ల్యాండ్ మనం సర్వే చేసినపుడు గ్రౌండ్ ట్రూతింగ్ చేసినపుడు ఆ చుట్టుప్రక్కల రైతులకు నోటీసులు ఇచ్చి చేస్తారు . ఆ విధంగా చేసినపుడు 4797 మాత్రమే ఈ పైలట్ ప్రాజెక్టులో అబ్జక్షన్స్ రావడం జరిగింది . దీనిని పర్సంటేజ్ వైజ్ తీసుకుంటే 1 . 88 ఉంది . మీరు చెప్పినట్లుగా భారీ సంఖ్య రిపోర్టు కాలేదు . తరువాత లా కు సంబంధించి ఏరియా వెరిఫికేషన్‌లో తీసుకుంటే 92 వచ్చాయి . ఇది 1 . 20 శాతం . అలాగే రాంగ్ ఎంట్రీలు రిజిస్టర్ చేసినవి 328, ఇది 0 .12 శాతం . నాన్ రిసీట్ ఆఫ్ ల్యాండ్ పార్సిల్ మ్యాప్స్ కంప్లయింట్ వచ్చినవి 763 ఇది 0 . 29 శాతం . జాయింట్ పట్టాలకు సంబంధించి 614 వస్తే ఇది 0 .24 శాతం . ఈ కాటగరీస్ వచ్చాయి . సుబ్రహ్మణ్యంగారు అడిగిన దానికి సంబంధించి జాయింట్ ఫార్మింగ్ సొసైటీస్‌కు సంబంధించి ప్రభుత్వానికి ఒక అభిప్రాయం ఉంది . జాయింట్ ఫార్మింగ్ సొసైటీల కాన్సెప్ట్ కొంతవరకు ప్రయోజనాలు ఇవ్వలేదని గుర్తించాము . అందుకోసం వివిధ సొసైటీలు ఇచ్చిన విజ్ఞప్తులు, వివిధ పొలిటికల్ పార్టీలు ఇచ్చిన విజ్ఞప్తులు, దీనికొరకు యాజిటేషన్ చేస్తున్న కొంతమంది వ్యక్తులు చేస్తున్న సూచనలు తీసుకుని వీలయితే ఆ సొసైటీలలో వున్న రైతులను విడదీయడానికి ఉండే అవకాశాలను గురించి పరిశీలించమని కోరడం జరిగింది . ఇన్ ప్రిన్సిపుల్ డెసిషన్ తీసుకోవడం జరిగింది .

ఉ.9.10

అయితే సాధ్యాసాధ్యాలను, ' లా ' ను స్టడీ చేసి ఒక ఆలోచనతో రమ్మని అధికారులను కోరడం జరిగింది. జాయింట్ ఫార్మింగ్స్‌లో వుండే ఎక్స్‌టెంట్‌ను రైతులకు సర్దేసి ఇచ్చేయ్యాలనే అభిప్రాయంతో ప్రభుత్వం వుంది. సుబ్రహ్మణ్యం గారు అడిగిన దానికి ఈ ప్రశ్నతో సంబంధం లేకపోయినా, దానిని కన్‌సిడర్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

' లా 'కు సంబంధించి వారు అడిగారు, అటువంటి అబ్జెక్షన్స్ వచ్చినపుడు మీరు ఏమి చేస్తారని అన్నారు. ' లా 'లో చాలా సమగ్రమైన ప్రొవిజన్స్ వుంటాయి. ట్రిబ్యునల్స్ వుంటాయి, సివిల్ కోర్టులు వుంటాయి, వీటి అన్నిటికీ అవకాశాలు వుంటాయి. ఏ డిస్‌ప్యూట్‌నైనా న్యాయమైన పద్ధతిలో పరిష్కరించడానికి, అన్యాయం జరగకుండా వుండడానికి ప్రొవిజన్స్ పెడుతున్నాము. ఆ ' లా ' విషయం వచ్చినపుడు మనం చర్చించవచ్చు. ఇప్పటి వరకూ వుండే తగాదాలకు సంబంధించి ' సర్వే అండ్ బౌండరీస్ ' వుంది, దాని ప్రకారం పరిష్కరించడం జరుగుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, మంత్రి గారిని నేను రెండు విషయాలు అడుగుతున్నాను. ఒకటి, పైలట్ ప్రాజక్ట్ చేసామని అన్నారు. ఇంతకు ముందు ఒక పైలట్ ప్రాజక్ట్ జరిగింది, గవర్నమెంట్‌లో వుంది. మనకు ప్రాక్టికాలిటీ ఇంపార్టెంట్. ఈ రోజు రైతుల మధ్య గొడవలు ఎట్లా వస్తున్నాయంటే, ఒక సెంటు అటు ఇటు మారినా ఎప్పటినుంచో సాగు చేసుకునే భూమి మీద గొడవలు వస్తున్నాయి. నేను ముఖ్యమంత్రిగా వున్నపుడు ఖమ్మం జిల్లాలో 2, 3 మండలాలకు సర్వే నిర్వహించాము. ఆ సర్వే చేసినపుడు బౌండరీస్ అన్నీ మారిపోయాయి. ఆయన ఆధీనంలో వుండే భూమి ఒకటి, దున్నుకునేది ఒకటి, రికార్డులలో వుండేది మరొకటి.

మీరు నిజామాబాదులో చేసామని అంటున్నారు. నిజామాబాదులో చేసిన తరువాత ఫిజికల్ వెరిఫికేషన్ అయిందా ? మీరు సెటిలైట్ ద్వారా చేసిన తరువాత, అన్నీ అయ్యాక, మ్యాప్‌లు తీసుకునే ముందు ఒక గ్రామాన్ని ఫిజికల్‌గా వెరిఫై చేసి, ఇంకా తగాదాలు వస్తున్నాయా అనేది చూస్తే, ముందు ఒక ఐడియా వస్తుంది. అదే మాదిరిగా రైతులకు నోటీసులు ఇచ్చారా ? ఇవ్వకపోతే వారికి నోటీసులు ఇవ్వండి. మీరు ఆ సర్వే రిపోర్టులను కాని, మ్యాప్‌లను కాని, ఆ ఊర్లో పెట్టి కరెక్ట్‌గా ఫిజికల్ వెరిఫికేషన్ చేసిన తరువాత ఇంటర్నెట్‌లో పెట్టండి, చాలా బాగుంటుంది.

మీన్‌వైల్ నేను అడిగేది, ఇది కరెక్ట్‌గా జరుగుతోందా లేదా అనేది చూడడానికి ఒక హౌజ్ కమిటీని వేయండి. లేకపోతే ఆల్ పార్టీ వారిని పంపించండి. నా ఎక్స్‌పీరియన్స్‌ను బట్టి నా భయం నాకుంది. కెనడా నుంచి టెక్నాలజీ వచ్చిందని అన్నారు. ఆ దేశంలో పెద్ద పెద్ద హోల్డింగ్స్ వుంటాయి కాబట్టి అక్కడ అప్లయ్ చేసారు. బెస్ట్ సిస్టమ్ ఏమిటంటే డిజిటలైజ్ చేసి, ఆన్‌లైన్ చేసి, జిఐఎస్ పెడితే దానికంటే మించింది లేదు. కాని ప్రాక్టికల్‌గా నేను ఖమ్మంలో చూసింది ఏమిటంటే, ఒక రైతుకు 2 ఎకరాల భూమి వుంటుంది. ఆ రైతు తన భూమి కాకుండా వేరే దగ్గర వున్న భూమిని సాగు చేసుకుంటున్నాడు. మన దగ్గర రికార్డులు లేవు. ఆ రికార్డులను ఎస్టాబ్లిష్ చేయకుండా మీరు డిజిటలైజేషన్, జిఐఎస్, ఇంటర్నెట్ – ఇవన్నీ మాట్లాడుతున్నారు. అందువల్ల చాలా ప్రాబ్లమ్స్ వస్తాయి. అన్నీ సవ్యంగా వుంటే మనకు రు.10 ఖర్చయినా పరవాలేదు కాని గ్రామాలలో గొడవలు వస్తాయి. ఇది పెద్ద లా అండ్ ఆర్డరు దారి తీస్తుంది కాబట్టి ఫస్ట్ పైలట్‌గా తీసుకోండి, చూడండి. మేమంతా కోపరేట్ చేస్తాము. గ్రామాలకు వెళ్లి, ఫిజికల్‌గా వెరిఫికేషన్ చేసిన తరువాత సమస్యలు రాకపోతే చేయండని చెబుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇంత పైలట్ ప్రాజక్ట్‌లో కేవలం ఈ ఏరియల్ ఫోటోగ్రఫీతోనే చేసేస్తున్నారనే భావనతో వారున్నారు, అది కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను. గ్రౌండ్ టూతింగ్ జరుగుతుంది. ప్రతి పార్సెల్‌ను, ప్రతి సర్వే నెంబరును చూసేందుకు సర్వే బృందం ఆ గ్రామానికి వెళ్లి చూస్తున్నారు. సర్వే

చేసినపుడు చుట్టుప్రక్కల వుండే రైతుల సమక్షంలోనే చేయడం జరుగుతోంది. ఆ పార్సెల్స్‌ను వారికి హాండోవర్ చేయడం జరుగుతుంది. దాని మీద వచ్చే అబ్జెక్షన్స్‌ను తీసుకోవడం జరుగుతుంది. దీని తరువాత వచ్చే అబ్జెక్షన్స్‌కు సంబంధించి అవసరమైన ట్రిబ్యునల్స్ ఈ సిస్టమ్‌లో వుంటాయి.

సర్వేకు సంబంధించి రాష్ట్రంలో సర్వే జరపాలనే దాంట్లో ఎవరికీ అబ్జెక్షన్ లేదు. గత 100 సంవత్సరాలుగా సర్వే జరగలేదు కదా. మరి ఈ ప్రభుత్వం చేసింది కదా. రాష్ట్రమంతా టేకప్ చేయడంలో అనేక స్థాయిలు వున్నాయి. కన్‌క్లూజివ్ టైటిల్ అనేది ఇవ్వలేని పరిస్థితి వస్తే ఇబ్బంది వస్తుందని అంటున్నారు. అట్లా కన్‌క్లూజివ్ టైటిల్‌ను మనం ఇవ్వలేనపుడు కూడా ఈ సర్వే వృధాగా పోదు. మీరు అనుకున్న అన్ని ప్రయోజనాలూ మనకు వస్తాయి. మన దేశంలో వుండే చట్టాలు కాని, మనం తీసుకొచ్చే చట్టాలు కాని ఈ ప్రొవిజన్ ఇవ్వలేకపోతే కూడా ఈ కన్‌క్లూజివ్ సర్వే వృధా పోదని నేను అభిప్రాయపడుతున్నాను. పైలట్ ప్రాజక్ట్‌లో అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతుంది. వరల్డ్‌వైడ్‌గా వ చ్చిన న్యూ టెక్నాలజీస్‌ను ఎడాప్ట్ చేసుకోవాలి. అట్లానే మనం ఎడాప్ట్ చేసుకుంటున్నాము.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్, నేను మంత్రిగారిని విమర్శించడానికి అనడం లేదు. వారు టెక్నాలజీ గురించి చెబుతున్నారు. మేము, మా హయాంలో టెక్నాలజీని ఏ విధంగా ప్రమోట్ చేసామో మీకు తెలుసు. టెక్నాలజీ ఇక్కడ సమస్య కాదు. జిఐఎస్, సెటిలైట్, సర్వేలు అన్నీ చేయవచ్చు. నేడు మన రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన పరిస్థితి వుంది. ల్యాండ్ రికార్డులలో ఒకటి వుంటుంది, సర్వేలో ఇంకొక చోట వుంటుంది. ప్రక్కన ఆక్యుపేషన్‌లో సేద్యం చేసుకుంటూ వుంటాడు.

నేను అనేది ఒక హౌజ్ కమిటీ వేయండి, వారు వెళ్లి చూసి వస్తారు. అట్లాగే మంత్రి గారు సర్వే వృధాగా పోదు, భవిష్యత్‌లో ఉపయోగపడుతుందని అంటున్నారు. సర్వే వల్ల ఏమీ ఉపయోగం వుండదు. ఎందుకు అంటున్నానంటే, ఎగ్జాక్ట్‌గా భూమి హోల్డింగ్స్ ఎక్కడెక్కడ వున్నాయో, వారికి ఆ బౌండరీస్ ఇంపార్టెంట్. వారి ఆక్యుపెన్సీలో ఏముంది, సర్వేలో ఏముంది, రికార్డులలో ఏముంది అనేది టాలీ కావాలి. ఈ మూడూ కాన్‌ఫ్లిక్ట్ అయినపుడు ప్రాబ్లమ్స్ వస్తాయి. మన డబ్బులు కూడా వేస్ట్ అవుతాయి. డబ్బులు కన్నా ముఖ్యం, లేనిపోని విద్వేషాలు వచ్చే అవకాశం వుంది. పెద్ద వయొలెన్స్ రావడానికి అవకాశం వుంటుంది.

ఎందుకంటే, మా ఊర్లో నేను చూసాను. మా బంధువులకు సంబంధించిన భూమిని కరణాలు, వి.ఎం.లు సర్వే చేసినపుడు ఒక సెంట్ భూమి ప్రక్కకు పోయి కోర్టుకు పోయారు, ఆ లిటిగేషన్‌లో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వచ్చింది, కొట్టుకుని, చంపుకునే పరిస్థితి వచ్చింది. ఇటువంటి సెన్సిటివ్ ఇష్యూస్ చాలా వుంటాయి. ఆ సెన్సిటివ్ ఇష్యూస్‌ను హేండిల్ చేయమని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నేడు అటువంటి పరిస్థితి రాష్ట్రమంతటా నెలకొని వుంది. ఇది ఒక జిల్లాకు, ఒక్క గ్రామానికి సంబంధించింది కాదు. రాష్ట్రమంతా భూ వివాదాలు పెద్దఎత్తున పెరిగిపోతున్నాయి. గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్, గ్రాస్ రూట్ లెవెల్ రికార్డులు, సర్వేకు సంబంధించిన రికార్డులు మన దగ్గర లేవు. సర్వే ఎప్పుడో 100 సంవత్సరాల క్రితం జరిగింది, ఇప్పుడు తప్పనిసరిగా జరపవలసిన అవసరం వుంది.

గ్రౌండ్ టూతింగ్ చేయకుండా చేసేస్తున్నారు అనే భావనతో వారున్నారు, అది కరెక్ట్ కాదు. ఏరియల్ ఫోటోగ్రఫీ, ఇతర టెక్నాలజీస్ మనం ఉపయోగించినప్పటికీ కూడా చుట్టు ప్రక్కల వుండే వారికందరికీ, రైతులకు నోటీసులు ఇచ్చి, వారి సమక్షంలోనే ఆ సర్వే నెంబర్లలో సర్వే నిర్వహించడం జరుగుతుంది. వారి ఆమోదంతోనే రికార్డులను చేయడం జరుగుతుంది. మీకు అనుమానం అవసరం లేదు. ఇది పైలట్ ప్రాజక్ట్. ఈ ప్రాజక్ట్ తరువాత మరిన్ని నిర్ణయాలను తీసుకోవడానికి అవకాశం వుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నిజామాబాదు మంత్రులు వున్నారు. ఎవరైనా చూసారా ? రెవిన్యూ మంత్రి గారు చూసారా ? కడకు మీరైనా చూసారా ? ఏరియల్ సర్వే ఫీల్డ్‌లో కరెక్ట్‌గా వుందా లేదా అనేది చెక్ చేసుకోవడంలో తప్పు లేదు. నేను అనేది వందల కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్నారు. నా అభిప్రాయం ఇది అసాధ్యమని. మంత్రి గారు అంటున్నారు, ప్రాక్టికల్‌గా సాధ్యమని. నాకు అభ్యంతరం లేదు. ఒక హౌజ్ కమిటీని వేయమనండి. లేకపోతే ఆల్ పార్టీ డెలిగేషన్‌ను పంపించమనండి. వారు వెళ్లి చూసొస్తే బాగుంటుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : దేని మీద హౌజ్ కమిటీ వేయాలని అంటున్నాను. కావాలంటే అన్ని పార్టీల శాసన సభ్యులను తీసుకెళ్లిప్రాజక్టును చూపిస్తాము. వారు ఏమైనా టెక్నికల్‌గా సలహాలిస్తే, అవి అడాప్ట్ చేసుకోడానికి అవకాశం వుంటే వాటిని పరిగణనలోకి తీసుకోవచ్చు. తీసుకెళ్లడానికి అభ్యంతరం లేదు. భవిష్యత్ తరాల కోసం ప్రభుత్వం బాధ్యతాయుతంగా చేస్తున్న కార్యక్రమం ఇది. శాసన సభ్యులను పంపించే ఏర్పాటు చేస్తాము. ఇందులో ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరమూ లేదు.

ఉ.9.20

## పేద విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు సహాయం

ప్రశ్న నెం.**26** (9156)

SRI. P. SHASHIDHAR REDDY(MEDAK) -Will the Minister for Higher Education be pleased to state:

a) whether there is any proposal with the Government to send the poor students who cannot pursue their higher education on their own, in the State, to foreign countries for higher education with Government expenditure; and
b) if so, the details thereof?

**MINISTER FOR HIGHER EDUCATION (SRI D. SRINIVAS):**

a) No Sir.
b) Does not arise.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : మంత్రిగారి సమాధానం చాలా బాధాకరంగా ఉంది. హైయ్యర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన ప్రశ్నతోబాటు టెక్నికల్ ఎడ్యుకేషన్, మెడికల్ అండ్ హెల్త్‌కి సంబంధించిన ప్రశ్న ఇది. ఒక వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి బిసి,ఎస్‌సి,ఎస్‌టి, మైనారిటి విద్యార్థుల స్కాలర్‌షిప్స్‌తోబాటు సంక్షేమ విషయంలో పెద్ద పీట వేస్తున్న ప్రస్తుత తరుణంలో హయ్యర్ స్టడీస్ బి.టెక్, ఎంటెక్, ఎంఎస్., మొదలగు ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన బడుగు, బలహీనవర్గాలు, దళితులు, విదేశాలకు తమ స్వంత ఖర్చుతో వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తోంది. కాబట్టి తమ ద్వారా కోరేదేమంటే, బ్యాంకుల ద్వారా లోన్ ఇప్పిస్తే

బాగుంటుంది. బ్యాంకుల సంగతి తెలుసు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి గట్టిగా మాట్లాడితే సమాధానం ఇచ్చే స్థితిలో ఉంటారు. కానీ బ్యాంకులు కాస్త ఉన్న వారికి మాత్రమే, లేని వారికి బ్యాంక్ లేదు. బ్యాంక్‌వారు మాట్లాడే స్థితిలో ఉండరు. పేద విద్యారులకు ప్రభుత్వం ద్వారా లో రేట్ ఆఫ్ ఇంట్రస్ట్‌తో పంపిస్తే, వారికి ఉద్యోగం వచ్చిన తరువాత వారి ఈక్విల్ ఇన్స్‌టాల్‌మెంట్ ద్వారా లోన్ కట్టించే ప్రపోజల్ ప్రభుత్వందగ్గర ఉన్నదా?

శ్రీ ఎం.ఏ.గఫూర్ (కర్నూలు): శశిధర్ రెడ్డిగారుచెప్పిన దానికి ఇంకా ముందుకు పోయి చెప్పదలచుకున్నాను. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. నా ఆవేదన ఏమంటే, మన రాష్ట్రం నుండి విదేశాలకు చాలా మంది చదువులకు వెళుతున్నారు. విదేశాలలో వారికి రక్షణ లేదు. రెండు నెలలక్రింద కరీంనగర్‌లో సైంటిస్ట్‌గా చేస్తున్నతను, కర్నూలుకు సంబంధించి సైంటిస్ట్ మొత్తం థిసిస్ సబ్మిట్ చేశారు. డిగ్రీ తీసుకొని వాపసు వచ్చే సందర్భంలో దుండగులు చంపివేశారు. నిన్ననే ఒక డాక్టర్ శ్రీనివాస్‌ని చంపారు. కర్నూలుకు సంబంధించిన అతని గురించి నాకు తెలుసు. వారిది చాలా పేద కుటుంబం. ఉన్నదంతా ఖర్చు పెట్టి అమెరికాకి పంపించారు. అమెరికాలో అంతా చాలా ఎఫీషియంట్ ఆఫీసర్లు ఉంటారు. ఇంతవరకూ వారు కేసును తేల్చలేదు. మొత్తం ఇప్పటివరకూ బయట దేశాలకు వెళ్లి బలి అవుతున్నారు. సదరు కేసులు బయటకు రావడం లేదు. అక్కడ ప్రభుత్వం సహాయం చేయడం లేదు. మన పిల్లల రక్షణకుగాను గౌరవ ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చాము. సదరు కుటుంబాలు వీధిన పడ్డాయి. విదేశాలకు వెళ్లి బలి అయిన, హత్యకు గురైన మన పిల్లలను ప్రభుత్వం ముందుకు వెళ్లి ఆ కుటుంబాలని ఆదుకుంటుందా?

శ్రీ డి. శ్రీనివాస్: ప్రభుత్వం బయటకు వెళ్లే విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తుందాఅంటే అవకాశం లేదని అన్నాము. బయటకు వెళ్లే విద్యార్థులు ఏ కోర్సులకు వెళుతున్నారో, వాస్తవంగాచూస్తే, ఇక్కడ లేని కోర్సులు లేవు. ఇక్కడ కావలసిన అసిస్టెన్స్, స్కాలర్‌షిప్స్ ద్వారా ఇంకోరకంగా ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ద్వారా అన్ని కాలేజీలలో ఇవ్వడం జరుగుతుంది. అన్ని కోర్సులు ఉన్నాయి. ఎక్కడా కూడా అటువంటిది లేదు. ఇంట్రస్ట్ ఉన్న వారు సొంతంగా వెళ్లి బ్యాంకులో లోన్ తీసుకొని వెళుతున్నారు. ప్రభుత్వ పరిశీలనలో వారు చెప్పింది లేదు. ప్రత్యేకంగా ఏదైనా కోర్సులు, స్పెసిఫిక్‌గా అక్కడే ఉన్నవి లేవు. మన దేశంలో లేని కోర్సులు లేవు. .ప్రతి ఒక్క కోర్సు అవైలబుల్‌గా ఉంది. గఫూర్‌గారు అడిగారు. వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అక్కడ ఒకరి తరువాత ఒకరి హత్యలు జయగుతున్నాయి.అది నాకు సంబంధించిన అంశం కాదు. అయినప్పటికి దీని మీద ప్రభుత్వం స్పందించవలసిన అవసరం ఉంది. ఏ రకంగా చర్యలు తీసుకోవాలనేది ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు, ఆల్‌రెడి ఇది వారి పరిశీలనలో ఉంది. చర్యలు తీసుకుంటున్నారు. దానిని పకడ్బంధీగా అక్కడ ఆ ప్రభుత్వం మీద ఏమయినా గవర్నమెంటర్ ఆఫ్ ఇండియా నిబంధన పెట్టే ప్రయత్నం చేస్తుంది.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్): ఈ రోజు ప్రభుత్వం ఇస్తున్న ఎంకరేజ్‌మెంట్ మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో చాల మంది విద్యార్థులు చదువుమీద ఆశక్తితో ముందుకు వెళుతున్నారు. ముఖ్యంగా పరిస్థితులు అనుకూలించక బయటకు వెళ్లే స్థోమతలేని వారు మన రాష్ట్రంలోనే ఎంసెట్, మెడిసిన్‌లాంటి చాలా కోర్సులలో సీట్లు సంపాదించుకుంటున్నారు. కట్టడానికి అంటే మినిమం ఫీజు కట్టే పరిస్థితి లేక ముందుకు రావడం లేదు. మేము బలవంతంగా బ్యాంకుల వారితో మాట్లాడి లోన్ శాంక్షన్ చేస్తున్నాము కానీ అమౌంట్ రిలీజు చేయడం లేదు. అటువంటి పరిస్థితిలో బ్యాంకర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ లోన్ రైతులకు మహిళలకు ఇచ్చే విధంగా పావలా వడ్డీ వర్తింప చేసేటట్లు త్వరగా అమౌంట్ రిలీజు చేస్తే బాగుంటుంది. చాలా

మంది పేద విద్యార్థులు ఉన్నత స్థానాలలోకి చేరుకునేందుకు అవకాశం కలుగుతుందని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ః దీని మీద ఇంత చర్చ అవసరం లేదు. ఎందుకంటే, ఇప్పుడు సోదరీమణి సునీత గారు అడిగారు. ఈ రోజు ఎస్సి,ఎస్టి,బిసి, మైనారిటిలకు శాచ్యురేషన్ పద్ధతిలో స్కాలర్షిప్స్ ఇస్తున్నాము. ఫీజు రీఇంబర్స్మెంట్ ఉంది. సాధారణంగా సభ్యులుచెప్పిన పరిస్థితి ఎక్కడా లేదు. ఊహించనంతగా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తోంది. అటువంటి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని అనుకోవడం లేదు. ఏది ఉన్నా ఆ కమిట్మెంట్తో స్కాలర్షిప్ రీఇంబర్స్మెంట్ శాచ్యురేషన్ పద్ధతిలో చేశాము. దానితోబాటు ఎకనమికలీ బ్యాక్వర్డ్ క్లాసెస్వారికి స్కాలర్ షిప్స్ ఇస్తున్నాము. వారు చెప్పిన పరిస్థితి నార్మల్గా అయితే రాకూడదు.

శ్రీ పి. శశిధర్ రెడ్డిః తమ ద్వారా అడిగేదేమంటే, మన భారతదేశంలో లేని అనేక స్పెషలైజ్డ్ కోర్సులు విదేశాలలో ఉన్నాయి. వాటి గురించి చదువుకోడానికి పేద విద్యార్థుల దగ్గర సొంత ఖర్చుతో విదేశాలకు వెళ్లడానికి డబ్బు లేదు. కాబట్టి ఆ విషయం గురించి ఆలోచన చేయాలి.

డా.ఎస్. శైలజానాథ్ (సింగనమల)ః మంత్రిగారు ఇచ్చిన సమాధానం నచ్చలేదు. అధ్యక్షా, చాలా కోర్సులు ఉన్నాయి. మహారాష్ట్ర ఎస్సిలను విదేశాలకు పంపించడానికిగాను రు.20 లక్షల డబ్బు ఇస్తుంది. రాజ్యాంగం ప్రకారంగా చదువుకోవడానికి సమానావకాశాలు కల్పిస్తుంది. అంతేకాకుండా, డబ్బులు లేని కారణంగా నాణ్యత కలిగిన కాలేజీలలో చదువుకోకపోవడం ఘోరమైనది. బి.సివెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి విద్యార్థులను విదేశాలకు పంపించడానికి ఆర్థిక సహాయం చేస్తున్నామని డిమాండ్లో ఉన్నట్లుగా గుర్తు. అది పరిశీలించాలని తమ ద్వారా కోరుతున్నాను. అన్నీ ఇస్తున్నామని కాదు. సమాన అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ః చాలా క్లియర్గా శశిధర్ రెడ్డి గారు కోర్సులు స్పెషలైజ్డ్ ఉన్నాయని చెప్పారు. అటువంటి రేర్ కోర్సెస్ ఉంటే, దానికి బ్రహ్మాండమయిన అవకాశాలు ఉంటే బ్యాంకర్స్ పరుగెత్తుకు వచ్చి లోన్స్ ఇస్తున్నారు. అటువంటిది ఉంటే దయచేసి నాకు చెప్పమనండి. నాకైతే ఐడియా లేదు. నేను విద్యాశాఖా మంత్రిగా ఉన్నాను. అటువంటి కోర్సులు ఉంటే నాకు వ్రాసి పంపిస్తే బాగుంటుంది. అటువంటిది ఉంటే దాని మీద బ్యాంకర్స్తో ఏ విధంగా అయినా మాట్లాడి సహాయం అందించడానికి ప్రయత్నం చేస్తాము. అదే విధంగా ఈ రోజు డా.శైలజానాథ్గారు కొన్ని విషయాలు అడిగారు. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్ విద్యార్థులకు ఫీజు రీ-ఇంబర్స్మెంట్ చేస్తున్నాము. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని రీతిలో డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు స్కాలర్షిప్స్ రీ-ఇంబర్స్మెంట్లో ఒక గొప్ప నిర్ణయం తీసుకొని శాచ్యురేషన్ పద్ధతిలో 100 శాతం ఎలిజిబిలిటి విద్యార్థులకు ఇస్తున్నాము. దానికిగాను హర్షించవలసిన అవసరం ఉంది. ఇంత డబ్బు పెంచడం జరిగింది. విద్యార్థులందరూ సంతోషంగా ఉన్నారు. దానిలో ఏ మాత్రమూ ఇబ్బంది లేదు. ఈ విధంగా వారికి ప్రోత్సాహం లభిస్తోంది. వారు చెప్పిన పరిస్థితులు ఉత్పన్నం కాదు.

( అంతరాయం )

శ్రీ ఎం.ఏ. గఫూర్: తెలుగు పిల్లలకు సంబంధించింది. గౌరవ ముఖ్యమంత్రిగారు రియాక్ట్ కావలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని రియాక్ట్ కావలసిందిగా కోరుతున్నాను...

మిస్టర్ స్పీకర్: అది రిలేటెడ్ ఇష్యూ కాదు. క్వశ్చన్ అవర్‌ని అర్థం చేసుకోండి. మీరు అడిగింది చాలా ముఖ్యమైన విషయమే. మీరు చాలా సీనియర్ సభ్యులు. అలా చేయకండి. అర్థం చేసుకొని మాట్లాడండి. ఆ విధంగా అడిగితే న్యాయం జరగదు.

( అంతరాయం )

**ఉ.9.30**

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెండర్ 9168 మినిస్టర్ ఫర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్......

(అంతరాయం )

నర్సింహయ్య గారూ, మీరడుగుతున్నదానికి ఈ ప్రశ్నకు సంబంధం లేదు. మీరు చెప్పదలచుకున్నది మినిస్టర్ గారి నోటీసుకు తీసుకొచ్చారు. ఫర్దర్‌గా వారు .. kindly understand what I am saying. This is Question Hour. This is not the forum to do justice to such an important matter. How can you be insistent on an issue, which is not connected to the question? ఆ ప్రశ్నచాలా ఇంపార్టెంట్. దానిపై రెండో అభిప్రాయం లేదు. ఏదో మేం ప్రశ్న అడిగి కూర్చుంటామంటే దానికి పరిష్కారం దొరకదు. దానికి సమాధానం కావాలంటే వేరేరూపంలో చర్చకు అడగండి. It is a very sensitive and important matter. ఇవ్వాళ పిల్లలను విదేశాలకు పంపించడానికి గవర్నమెంట్ స్పాన్సర్ చేస్తుందా అనే ప్రశ్నకు రిలేటెడ్‌గా మినిస్టర్ గారు జవాబు చెప్పారు. విదేశాల్లో చదువుకుంటున్నపిల్లలకు ఏమైనా జరిగినప్పుడు వారి రక్షణకు సంబంధించి మీరు కేవలం ప్రశ్న వేసి కూర్చుంటామంటే కాదు కదా! (ఉన్నత విద్యాశాఖ మంత్రి గారినుద్దేశించి) మంత్రి గారూ ఈ ప్రశ్నకు రిలేటెడ్ కాకపోయినా విదేశాల్లో చదువుకుంటున్న పిల్లల రక్షణ గురించి మీరేమైనా స్పందిస్తారా?

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, ఆ విషయంపై నేను క్లారిటీతో స్పందించాను. నేను వారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. ఆ సమస్య వుందని చెప్పాను.

(శ్రీ కె.రాములు గారిచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్: రాములు గారూ, మినిస్టర్ గారు మాట్లాడుతున్నారు. వారు చెప్పేది కూడా పూర్తిగా వినకుండా మీరీ విధంగా చేయడం మంచిది కాదు.

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, నేను రాములు గారిని మీ ద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను. నేను వారు చెప్పిన విషయంపై రియాక్ట్ అయ్యాను.

(శ్రీ కె.రాములు గారిచే మళ్లీ అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః రాములు గారూ, గ్రామ సభ కూడా అజెండా ప్రకారం నడుస్తుంది. కాని శాసనసభలో మీరు లేచి మాట్లాడతానంటే ఎట్లా? ఇది శాసనసభ కదా, ఒక పద్ధతి ప్రకారం నడవాలి...... మీరు లేవనెత్తిన సమస్య ప్రాధాన్యం లేనిదని నేను అనటం లేదు. We have to do some justice. రాములు గారూ మీ ఆవేదన నాకు తెలుసు. కరీంనగర్ జిల్లా విద్యార్థి ఒకరికి అలా జరిగింది. అట్లాగే నర్సింహయ్య గారు ఒక విద్యార్థి గురించి, గఫూర్ గారు ఒక విద్యార్థి గురించి చెప్పారు. వాటికి సంబంధించి ఈ హౌస్‌లో రెండో అభిప్రాయం లేదు. మీరు అడుగుతున్నది విదేశాలలో చదువుకుంటున్న పిల్లల రక్షణకు సంబంధించి మినిస్టర్ గారు ముఖ్యమంత్రి గారితో మాట్లాడానని చెప్పారు. ఇది ఎక్స్‌టర్నల్ అఫేర్స్ మినిస్ట్రీకి సంబంధించిన అంశం కాబట్టిముఖ్యమంత్రి గారు కూడా ఎక్స్‌టర్నల్ అఫేర్స్ మినిస్టర్ గారితో మాట్లాడతారు. అప్పుడు దానిపై I will give you opportunity on this.

(శ్రీ కె.రాములు గారిచే మళ్లీ అంతరాయం )

మీరు దానిపై ఇంకా డీటెయిల్డ్‌గా చర్చించాలనుకుంటే I will give you. But suddenly if you want to interfere and just mention it, my belief is that justice will not be done that way. It has to be deliberated at length. It is an external affairs' related matter.

(శ్రీ కె.రాములు గారిచే మళ్లీ అంతరాయం )

Anyway, Hon'ble Minister is responding to it.

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, నేను చాలా క్లారిటీతో చెప్పాను. నేను వారి యొక్క ఆవేదనతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ప్రభుత్వం కూడా వారి యొక్క ఆవేదనతో పూర్తిగా ఏకీభవిస్తున్నది. ఈసంఘటనలు ఒకటి తరువాత ఒకటిగా జరుగుతున్నాయి. మూడు నాలుగు రోజుల క్రితం కోరుట్లకు సంబంధించి డాక్టర్ శ్రీనివాస్ అనే అబ్బాయి పై జరిగిన దాని గురించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది. ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఇది వున్నది. అయితే ఆ విషయం భారత ప్రభుత్వానికి సంబంధించిన అంశం. ఏదియేమైనా చాలా దారుణమైన పరిస్థితి. దానిపై ప్రభుత్వం స్పందించి ఎక్స్‌టర్నల్ అఫేర్స్ మినిస్ట్రీ ద్వారా దానిని కంట్రోల్ చేసే ఒక చక్కటి మార్గం వుంది కాబట్టి వారికి లేఖ రాయాల్సిందిగా నేను ముఖ్యమంత్రి గారికి నివేదిస్తాను. విద్యార్థులకు సంబంధించిన అంశం కాబట్టి తప్పకుండా దీనిపై తగు చర్య తీసుకుంటాము.

MR.SPEAKER: If there is any assistance to be provided, which comes under the purview of the State Government, for example they mentioned about dead body. Even with regard to logistic support, you kindly look into it. ఆ డెడ్‌బాడీని ఇక్కడికి తెప్పించటానికికాని మిగతా అంశాలలో కాని రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించటానికి వీలుగా తగిన చర్యలు తీసుకోండి.

శ్రీ డి.శ్రీనివాస్ః డెడ్‌బాడీని తీసుకురావడంలో కాని మిగతా విషయాలలో కాని ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాన్ని తప్పకుండా అందించేందుకు చర్యలు తీసుకుంటాము అధ్యక్షా.

MR.SPEAKER: Let the House be reassured that the full House is concerned about the happenings there.

( శ్రీ పి.శశిధర్ రెడ్డి గారిచే అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, నేను ఒక మాట క్లారిటీతో చెప్పదలచుకున్నాను. వారడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పాను. వారికి కావలసిన సమాధానమేమిటో నాకు తెలియదు. ఈ అసెంబ్లీలో ప్రశ్నలకు సంబంధించి సమాధానాలను స్టాట్యుటరీగా వున్న ఫ్యాక్ట్స్ చెప్పగలుగుతాను తప్ప వారికి కావలసిన సమాధానమే కావాలనుకుంటే వారు దానిని రాసిస్తే దానిని పరిశీలించి అది అవుతుందో కాదో చెప్పగలుగుతాను.

## కండోం వెండింగ్ మిషన్లు

ప్రశ్న నెం.**41(9168)**

**పి.శంకర రావు, (షాద్‌నగర్)** - గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. ప్రభుత్వం సేకరించిన కండోమ్ వెండింగ్ మిషన్ల సంఖ్య ఎంత?

ఆ. అట్టి వెండింగ్ మిషన్లను నెలకొల్పడానికి సంబంధించిన విధివిధానాలు ఏమిటి?

ఇ. అనేక మిషన్లు సక్రమంగా పని చేయడం లేదన్న విషయం వాస్తవమేనా?

ఈ. అట్టి మిషన్ల సేకరణలో భారీస్థాయిలో నిధులు దుర్వినియోగం అయిన విషయం కూడా వాస్తవమేనా?

ఉ. అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ సంబాని చంద్ర శేఖర్)ః**

అ. ప్రభుత్వం ఎట్టి కండోమ్ వెండింగ్ మిషన్లను సేకరించలేదు. అయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ త్రివేండ్రంలోని కేంద్రప్రభుత్వరంగ సంస్థ అయిన హిందుస్తాన్ లేటెక్స్ లిమిటెడ్(HLL)తో సొసైటీ గుర్తించిన బహిరంగ ప్రదేశాలలో రు. 17.50 లక్షల మొత్తానికి మూడు సంవత్సరాల కాలానికి ఒక్కొక్క మిషనుకు రు. 3,500/-ల చొప్పున కండోమ్‌ల సామాజిక మార్కెటింగ్ కోసం కౌలు ప్రాతిపదికన 500 కండోమ్ వెండింగ్ మిషన్లను నెలకొల్పడానికి 2005,సెప్టెంబర్ 1వ తేదీన అవగాహనా ఒప్పందాన్ని (MOU)కుదుర్చుకుంది.

ఆ. ఎం ఓ యు ప్రకారం హిందుస్తాన్ లేటెక్స్ లిమిటెడ్ పని చేయని మిషన్లకు 48 గంటల లోపు మరమ్మత్తులను చేపడుతుంది. కండోమ్‌లను కూడా హెచ్ఎల్ఎల్ రీఫిల్ చేస్తుంది. కండోమ్ వెండింగ్ మిషన్ల పనితీరును ఎపిఎస్ఎసిఎస్ క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తుంది. ఎంఓయు ప్రకారం ఒక వారం పాటు కండోమ్‌లను రీఫిల్ చేయడంలో హెచ్ఎల్ఎల్ విఫలమయినప్పుడు అట్టి నిర్దిష్ట గడువు కాలానికి ఎపిఎస్ఎసిఎస్ చెల్లింపును నిలిపి వుంచుతుంది. మిషన్లు రు. 5.00/-ల కాయిన్‌ను చేర్చడం ద్వారా మాత్రమే కండోమ్‌లను విక్రయిస్తుంది. ఎపిఎస్ఎసిఎస్ 50 శాతం వార్షిక అద్దెను అడ్వాన్సుగాను, మిగిలిన అద్దెను సంవత్సరం చివరలో చెల్లించడమవుతుంది.

ఇ. లేదండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్‌సొసైటీ మిషన్ల పనితీరును నియతకాలికంగా తనిఖీ చేస్తుంది. పరిశీలన జరిపిన తరువాత మాత్రమే హిందుస్తాన్ లేటెక్స్ లిమిటెడ్‌కు అర్ధసంవత్సర చెల్లింపులను చేస్తారు. అన్ని కండోమ్ వెండింగ్ మిషన్లు సక్రమంగా పనిచేస్తున్నాయి.

ఈ. లేదండి. అన్ని 500 పెండింగ్ మిషన్లను హెచ్ఎల్ఎల్ నెలకొల్పడం జరిగింది. ఎపిఎస్ఎసిఎస్ కండోమ్ పెండింగ్ మిషన్ల నిర్వహణ, సేవల కోసం హెచ్ఎల్ఎల్‌కు అద్దెను మాత్రమే చెల్లిస్తుంది. అందువల్ల దుర్వినియోగమయిందనే ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.9.40

డాక్టర్ పి. శంకర్‌రావు : అధ్యక్షా, ఎయిడ్స్ నివారణా సంస్థలో అవినీతి తాండవిస్తోందని, కొనుగోలు విషయంలో అవకతవకలు జరిగాయని అంటే లేదని మంత్రిగారు అంటున్నారు, అధికారులు మంత్రిగారికి సరైన సమాచారం ఇవ్వలేదు, తప్పుడు సమాచారం ఇచ్చారు. ఐదు వందల మిషన్స్ కొన్నారని చెప్పారు, అవి ఎక్కడ పెట్టారో చెప్పాలని కోరుతున్నాను. డిపార్టుమెంటులో ఎన్నో రకాలుగా అవకతవకలు జరుగుతున్నాయి. ఈరోజు ప్రాజెక్టు డైరెక్టర్ భార్య సార్స్ అనుబంధ సంస్థలో విధులు నిర్వహించడం యాదృచ్ఛికమని అంగీకరించారు. యాదృచ్ఛికానికి నిర్వచనం ఏమిటో చెప్పాలి. సీనియర్ ఐఏయస్ అధికారి భార్య అయిన ఆమె బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే అదే సంస్థలో నాలుగింతలు అదనపు జీతానికి పని చేయడం, అదే విధంగా మూడు వందల మందికి ట్రీట్‌మెంటు ఇచ్చామన్నారు. ఎవరికి ట్రీట్‌మెంటు ఇచ్చారో చెప్పమనండి. వారి పేర్లు చెప్పమనండి, మీ జిల్లాలో ఒకరిద్దరు పేషంట్ల పేర్లు చెప్పమనండి. ఈవిధంగా అవకతవకలు చేస్తూ, ప్రభుత్వానికి, సంస్థకుల చెడ్డ పేరు తెస్తున్నారు. పి.డి. గారి భార్యగా ఆమెకు గల అర్హతలు ఏమిటి, ఏవిధంగా పోస్టింగు ఇచ్చారు? ముందు ఎటువంటి నియామక ఉత్తర్వులు లేకుండానే ఆమె చేరిన తర్వాతే ఉద్యోగంలో చూపిస్తున్నారు. రీబౌండ్ రిబ్బన్ల కార్యక్రమం పేరుతో కళాశాలలకు, యువజన సంఘాలకు, యూనివర్శిటీలకు, క్రీడా సంస్థలకు ఇష్టారాజ్యంగా ఇవ్వడం వల్ల కోట్ల రూపాయల అవకతవకలు జరిగిన మాట వాస్తవమా? ఎయిడ్స్ నివారణా సంస్థలో కంటి వైద్యులు, అనస్థీసియా వైద్యులకు ఏమి సంబంధం? ఎయిడ్స్ రోగులను చేరదీస్తామని, చేయూతనిస్తామంటూ వందలాది బోగస్ సంస్థలు పుట్టుకొస్తున్నాయి. వారికి కోట్ల రూపాయలు ఇస్తున్నారు. ఇది ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేయడం కాదా? ఆ సంస్థలు ఎక్కడ వున్నాయి? ఎంక్వైరీ వేయించండి, హౌస్ కమిటీ వేయండి. ఎయిడ్స్‌కు సంబంధించి ఎమ్మెల్యేల ఫోరం కూడా కొన్ని అబ్జర్వేషన్స్ చేయడం జరిగింది. ఎయిడ్స్ నివారణా సంస్థలో అధికారుల అక్రమాలకు అంతులేదని చెప్పారు. శాసనసభ్యుల ఫోరంలో వున్న శైలజానాథ్‌గారు ఏమన్నారంటే– కాకి లెక్కలతో కాలక్షేపం చేస్తున్నారని అన్నారు. ఇది రూలింగ్ పార్టీ సభ్యుడు చెప్పిన విషయమే. ఏమి చేస్తున్నారో ఎవ్వరికీ తెలియదు అని అపోజిషన్ సభ్యులు గఫూర్‌గారు అన్నారు. అజమాయిషీ కొరవడిందని కిషన్‌రెడ్డిగారు అన్నారు, స్వచ్ఛంద సంస్థల ముసుగులో దోపిడీ అని అధికార పార్టీ అనుబంధ సభ్యురాలు డి.కె. అరుణగారు చెప్పారు. కావున ఈ విషయంపై విచారణ చేయడానికి ఒక హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి (ఆత్మకూరు) : సార్, మాకు కూడా ఈ అంశంపై మాట్లాడే అవకాశం ఇవ్వండి. ఇది అందరికీ వర్తించే విషయం . ఇది మా ఒక్కరి అంశమే కాదు.

MR.SPEAKER: Pratap Reddy garu, you are a senior Member. You are well versed with the Rules. 9.30 తర్వాత సింగిల్ సప్లిమెంటరీ ఉంటుంది, ఒక సభ్యుడు మాత్రమే క్వశ్చన్స్ అడగాలి, ఎందుకంటే మిగతా ప్రశ్నలు కూడా పూర్తి చేయాలి కాబట్టి.

శ్రీ సంభానీ చంద్రశేఖర్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు, మాట్లాడుతున్న దానికి సంబంధం లేదు. ఐదు వందల మిషన్లు కొన్నారన్నారు, కానీ అలాంటి కొనుగోలు జరగలేదు. కేవలం ఐదు మిషన్లు మాత్రమే లీజు మీద తీసుకుని జంటనగరాలలో ఏర్పాటు చేయడం జరిగింది. వాటిని ఏఏ ప్లేసెస్‌లో పెట్టారని అడిగారు, ఆ ప్లేసెస్ వివరాలు మీ అనుమతితో మీద్వారా గౌరవ సభ్యులకు పంపిస్తాను. అవినీతి గురించి మాట్లాడారు, ప్రశ్నకు దీనికి సంబంధం లేదు. వేరే రూపంలో వస్తే తప్పకుండా సమాధానం చెబుతామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డాక్టర్ పి. శంకరరావు ః డిపార్టుమెంటులో జరుగుతున్న కొనుగోలు విషయంపై హౌస్ కమిటీ వేయాలి. శాసనసభ్యుల ఫోరం రెయిజ్ చేసిన పాయింట్స్‌ను కూడా నేను ఇంతకు ముందే చెప్పాను. మొత్తం ఈ నోట్స్‌ను మీకు పంపిస్తున్నాను. దీని మీద హౌస్ కమిటీ వేయాలి.

మిస్టర్ స్పీకర్ ః మంత్రిగారూ, హౌస్ కమిటీ కావాలని అడుగుతున్నారు, దీనికి మీరు అంగీకరిస్తారా?

శ్రీ సంభాని చంద్రశేఖర్ ః ఈ ప్రశ్నకు సంబంధించి హౌస్ కమిటి అవసరం లేదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## విజిలెన్స్ కమీషనర్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎ.సి.బి. నివేదికలపై తీసుకున్న చర్యలు

ప్రశ్న నెం.2(9296)

Given notice by Sarvasri Nagarm Janardhan Reddy (Nagarkurnool), P.Keshav, V.Narender Reddy, K.Atchannaidu (Harischandrapuram), Ch.Ayyannapatrudu (Narsipatnam)and Devineni Uma Mahewara Rao, (Nandigama) - Will the Chief Minister be pleased to state:

a) whether it is a fact that the post of Vigilance Commissioner is vacant for the last 5 months;
b) The number of reports received by Vigilance Commission from Vigilance Enforcement, A.C.B. and other agencies;
c) if so, the action taken on the reports of Vigilance Enforcement and A.C.B., and
d) The details thereof?

**MINISTER FOR HIGHER EDUCATION (DEPUTISING CHIEF MINISTER) (SRI D.SRINIVAS):**

a) Yes Sir.
b) 148 (V.& E.reports-41 and A.C.B. reports-197)
c) and d) Since the post of Vigilance Commissioner is vacant, the office of A.P.V.C. has been requested to forward the reports received by them to the concerned departments of Secretariat and the departments have been requested to take necessary further action, following the relevant orders/instructions on the subject including the A.P. Government Business Rules. Depending on urgency and merits of the case, the Department concerned may take appropriate action after obtaining orders in circulation.

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి ః సార్, ఈ క్వశ్చన్‌కు సంబంధించి పోస్ట్‌పోన్‌మెంట్ అడిగాం, మిమ్ములను రిక్వెస్ట్ కూడా చేశాం . ఎందుకంటే పోస్ట్‌పోన్ అయితే సెపరేటుగా తీసుకుంటే మాకు ఎక్కువ టైము దొరికి

వుండేది.   . ఇప్పుడు సింగిల్ సప్లిమెంటరీ క్రింద వచ్చింది.  సింగిల్ సప్లిమెంటరీ అంటే సింగిల్ పర్సన్ మాట్లాడాలి.  గతంలో వున్న సాంప్రదాయాన్ని కొనసాగించండి, మాకు సంపూర్ణమైన న్యాయం చేయండి.

మిష్టర్ స్పీకర్ : మీప్రక్కన వున్న రామకృష్ణుడి గారి అడ్వయిజ్ తీసుకోండి.

డాక్టర్ నాగం జనార్థన్ రెడ్డి : రామకృష్ణుడు గారు కూడా సింగిల్ పర్సనే అంటున్నారు సార్.

మిష్టర్ స్పీకర్ : జనార్థన్‌రెడ్డిగారూ, మీరు సింగిల్ పర్సన్ అయినా మీకు పది మంది సభ్యుల కెపాసిటీ వుంది.

డాక్టర్ నాగం జనార్థన్ రెడ్డి : థ్యాంక్యూ సార్ .  పది మంది సభ్యులకు ఇచ్చే సమయాన్ని నాకు ఇవ్వమని సవినయంగా మనవి చేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ : అంత కేపబిలిటితో మౌల్డ్ చేసి ఒక ప్రశ్న అడగండి.

డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి :  పది మంది ఒకే ప్రశ్న ఎలా అడుగుతారు సార్?  మినిమమ్ పది ప్రశ్నలు అడగాలి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు, ఎసిబి నుంచి విజిలెన్స్ కమిషన్‌కు అందిన నివేదికల సంఖ్య ఎంత అని అడిగితే, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు నుంచి 41, ఎసిబి నుండి 107 నివేదికలు మొత్తం 148 నివేదికలు అందాయన్నారు.  నేను 'సి' ప్రశ్నలో – అయితే నిఘా, అమలు శాఖ, ఎసిబి నివేదికలపై తీసుకున్న చర్య ఏమిటి? అని అడిగితే, డిపార్టుమెంట్లకు పంపించామని అంటున్నారు.
ఉ.9.50

ఆ డిపార్ట్‌మెంట్ ఏ విధమైన చర్య తీసుకుందో చెప్పమని అడుగుతున్నాము. విజిలెన్స్ కమీషన్‌ను పునరుద్ధరించరా? దానిని ఏమైనా అబాలిష్ చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. జనవరి 1వ తేదీ అంటే మనందరం సంతోషంగా ఉండే రోజు. నేను ఆ రోజు ఉదయం " సూర్య " న్యూస్ పేపర్ చదివాను. ఎంతటి ఘనులనైనా వదలొద్దని డిసెంబర్ 31వ తేదీన మన ముఖ్యమంత్రి గారు ఏ.సి.బి వార్షికోత్సవంలో మాట్లాడారు. "సమాజంలో అవినీతి క్యాన్సర్ వంటిదని అభివర్ణించారు. ఒక మంచి సమాజం కేవలం నిజాయితీ, చిత్తశుద్ధితో పురోగమిస్తుందని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యలను వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ఈ సందర్భంగా గుర్తుచేశారు''.  అవినీతి అక్రమాలకు పాల్పడే అధికారులను, రాజకీయ నేతలను, వ్యాపార వేత్తలను పట్టుకొని చట్టం ముందు దోషులుగా నిలబెట్టేందుకు ఏ.సి.బి రాజీలేని పోరాటు చేస్తుందని ఉద్బోధించారు.

అధ్యక్షా, 2007 సంవత్సరం వరకూ 365 కేసులను ఏ.సి.బి నమోదు చేసిందని చెప్పారు. ఈ వార్త సాక్షాత్తు ముఖ్యమంత్రి గారు చేసిన రెవ్యూలో వచ్చింది. మంత్రి గారు ఇచ్చిన సమాధానం చూస్తే, ఏ.సి.బి 101 కేసులు, 47 విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు చేసారని చెప్పారు. అక్కడేమో 2007 వరకూ 365 కేసులు ఏ.సి.బి నమోదు చేసిందని చెప్పారు.  సార్, ఈ ఏ.సి.బి, విజిలెన్స్ కమీషన్ ప్రతి సంవత్సరం ఒక రిపోర్ట్ గవర్నమెంట్‌కు పంపిస్తుంది. ఇది 2004-05 వ సంవత్సరం రిపోర్ట్. ఇందులో క్లియర్‌గా ఉంది. 2004-05లో

వాళ్లు ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం ఏ.సి.బి 547 కేసులను నమోదు చేసారని చెప్పారు. 2002-03 లో 829, 2003-04 సంవత్సరంలో 815, 2004-05 సంవత్సరంలో 547 కేసులని క్లియర్‌గా ఉంది. ఇవ్వాళ తప్పుడు సమాచారాన్ని ఎందుకు మా ముందు పెట్టారని మంత్రి గారిని అడుగుతున్నాను. కరెక్ట్ సంఖ్య చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, సమాల్ గారు ఒక నివేదిక ఇచ్చారు. దాని పై అసెంబ్లీలో కూడా చర్చించాము. దానిపై సి.ఎస్ గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ ఏమైనా నివేదిక ఇచ్చిందా? ఆ నివేదికను సభ ముందు ఉంచుతారా? 2004 సంవత్సరం నుండి ఇప్పటివరకూ ఇయర్‌వైజ్‌గా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎన్ని కేసులు ఇచ్చింది, ఏ.సి.బి నుండి వచ్చిన రిపోర్ట్స్ ఎన్ని, ఆ వివరాలు సభ ముందు ఉంచాలని మంత్రి గారిని కోరుతున్నాను. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఏ.సి.బి ఈ రెండూ మంథ్లీ రిపోర్ట్స్ ఇస్తాయి. ఆ రిపోర్ట్స్‌ని కూడా సభ ముందు ఉంచమని మంత్రి గారిని కోరుతున్నాను. విజిలెన్స్ కమీషన్ ప్రతి సంవత్సరం విధిగా శాసనసభ ముందు ఆయా సంవత్సరాల రిపోర్ట్స్ ఉంచాలి. అది mandatory. విజిలెన్స్ కమీషన్‌నుండి ప్రభుత్వం తెప్పించుకొని సభ ముందు ఉంచాలి. 2004-05, 2005-06, 2006-07 సంవత్సరాలకు సంబంధించిన రిపోర్ట్స్ ఇవ్వలేదు. మొత్తం అన్ని సంవత్సరాల రిపోర్ట్స్ ఈ సభ ముందు ఉంచుతారా? All India Services Officers మీద వచ్చిన అలిగేషన్స్ ఎన్ని? వాటి గురించి ఒక ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ Right to Information Act క్రింద వివరాలు అడిగారు. ఆ విషయంలో ప్రభుత్వం ఏమైనా సమాధానమిచ్చిందా? ఈ వివరాలు తెలియజేయాలని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, విజిలెన్స్ కమీషనర్‌ను అపాయింట్ చేస్తారా, ఎప్పటికి అపాయింట్ చేసారని అడిగారు. సమాల్ గారు సెప్టెంబర్‌లో ఆఫీస్ రిలెంక్విష్ చేశారు. ఇప్పటికి అయిదు నెలలు దాటిపోయింది. ఇంతవరకూ చెయ్యలేదు. చెయ్యని మాట వాస్తవం. It is in the process. తొందరలోనే ప్రభుత్వం చేస్తుంది. ఇది మొదటిసారి కాదు.

(INTERRUPTIONS FROM SRI K. ATCHANNAIDU)

మమ్మల్ని జవాబు చెప్పమంటారా లేక మీరే మాట్లాడుకుంటారా? అంత ఓపిక లేకపోతే ఎట్లా? You have asked the question and I am trying to answer. సమాల్ గారు ఉన్నంత కాలం ఎటువంటి అఫీషియల్ రిపోర్ట్ ప్రభుత్వానికి రాలేదు. వారు ఆఫీసు వదిలేసిన తరువాత through Press Conference, వారు ఒక నివేదికను ప్రెస్‌కు రిలీజ్ చేశారు. మనకు ప్రెస్ ద్వారానే తెలిసింది. సాధారణంగా విజిలెన్స్ కమీషనర్ వైపు నుండి అటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో ఎప్పుడూ రాలేదు. వేరే రాష్ట్రాల సంగతి నాకు తెలియదు. అటువంటి పరిస్థితి వచ్చిన దృష్ట్యా చీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేయడం జరిగింది. సెప్టెంబర్‌లో ఆ కమిటీ వేశారు. అక్టోబర్ 10న ఆ కమిటీ సభ్యులు కూర్చొని డెలిబరేట్ చేసి, ఏ అంశాలను వారు రెయిజ్ చేశారో, వాటి గురించి సంబంధిత డిపార్ట్‌మెంట్‌కు రిఫర్ చెయ్యడం జరిగింది. ఆ రిపోర్ట్స్ రిటన్ రాలేదు. అంత లోపల సి.ఎస్ గారి రిటైర్‌మెంట్ దగ్గరకు వచ్చి వారు లీవ్‌లో వెళ్లిపోయారు. కొత్త సి.ఎస్ గారు ఛార్జ్ తీసుకున్నారు కనుకు the moment ఆ రిపోర్ట్ రాగానే, దాని పైన ఏ విధమైన యాక్షన్ తీసుకోవడం జరిగిందో, వాస్తవం ఏమిటో తెలుసుకొని భవిష్యత్‌లో తగు చర్యలు తీసుకుంటాము.

అధ్యక్షా, ఇది మొదటిసారి కాదు. 1998 సంవత్సరంలో నటరాజన్ గారు రిటైర్డ్ అయిన తరువాత జి.పి. రావు గారిని వెయ్యడానికి నాలుగున్నర మాసాలు పట్టింది. నటరాజన్ గారు highly reputed Officer. వారు రిటైర్డ్ అయిన తరువాత కమీషనర్‌ను వెయ్యడానికి నాలుగున్నర నెలలు ఎందుకు పట్టిందో నాకు అర్థం కావడం లేదు. అదే విధంగా కమలనాధన్ గారు రిటైర్డ్ అయిన తరువాత కమీషనర్‌ను వెయ్యడానికి మూడున్నర నెలలు టైం పట్టింది. మేము వచ్చిన తరువాత విజిలెన్స్ కమీషనర్‌ను వేసాము. ఇప్పుడు 5 నెలలు అయ్యింది. ఎక్కువ సమయమే అయ్యింది. ఆ విషయాన్ని avoid చెయ్యాలని మా ఉద్దేశ్యం కాదు. ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా we are just awaiting the Chief Secretary's report. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది, తప్పకుండా అపాయింట్ చెయ్యడం జరుగుతోంది. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని కేసులున్నాయి అని అడిగారు. ఆ వివరాలను చదివి వినిపించమంటే వినిపిస్తాను. లేదంటే సర్క్యులేట్ చెయ్యమంటే చేస్తాను. ఏదైతే సంఖ్య జవాబులో ఇచ్చామో, అసెంబ్లీకి జవాబు ఇచ్చే ముందు, ఈ అయిదు మాసాలలో వచ్చిన కేసులున్నాయో వాటిని మాత్రం అందులో పొందుపరచడం జరిగింది. ముఖ్యమంత్రి గారు మాట్లాడింది in general ఉండొచ్చు. Number of Reports received from the ACB from 8.9.2004 to 7.9.2007 is about 1155. Advice rendered by the VC - 1060, V.C. report - 507, Advice rendered - 41. అదే రకంగా షఫీకుజ్జమాన్ గారు requested for certain information. Since the information sought by him has to be verified from various files, the Chief Information Commissioner has been requested on 25-2-2008 to allow 2 months time. 25.2.2008 నాడు వారు సమయాన్ని కోరారు కనుక ఇన్‌ఫర్మేషన్ కమీషన్ వారి నుండి నివేదిక రాగానే తెలియజేయడం జరుగుతుంది.

ఉ.10.00

విజిలెన్స్ కమీషన్‌నుంచి నివేదిక రాగానే వారికి తెలియజేయడం జరుగుతుంది. దీనిని జాప్యంచేయాలని,, ఎవరినైనా రక్షించాలనే ప్రసక్తే లేదు. ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలలో యూనిఫార్మిటీ ఉండడంకోసం విజిలెన్స్ కమీషన్‌ను ఎందుకు స్థాపించడం జరిగింది అని అడిగారు. ఎందుకంటే వివిధ శాఖలు, ఆ సమయంలో ఉన్న అధికారులనుబట్టి వారి ఇష్టానుసారంగా, పొరపాట్లు జరిగినపుడు అందరికీ సమానంగా పనిష్‌మెంట్‌లో యూనిఫార్మిటీ ఉండాలని విజిలెన్స్ కమీషన్‌ను నియమించడం జరిగింది. They have been really useful. They are giving good advice as and when necessary. తప్పకుండా వారిచ్చిన సలహాను ప్రభుత్వం ఆలోచించి పాటిస్తుంది. కొన్ని సందర్భాల్లో అవసరానికి మించి పనిష్‌మెంట్ సజెస్ట్ చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వంలో వారు ఉన్నా, మేమున్నా అది నిరంతరంగా జరుగుతుంటుంది. దీనిలో ఏదో చేసి పనిష్మెంట్ ఇచ్చేస్తే ఎవరినో రక్షించాలనే ప్రయత్నం జరిగిందనే దానికి ఏమాత్రం తావు లేదు. Absolutely everything is clear. సమాల్‌గారి నివేదికను సభలో పెట్టలేదనేది వాస్తవం. అయితే సమాల్‌గారు వచ్చిన తరువాత డిపార్టుమెంట్లకు పంపించడం జరిగింది. నాకు తెలిసినంతవరకు చెబుతున్నాను. 2001 నుంచి రిపోర్టులను సభలో పెట్టలేదు, subject to correction. ఖచ్చితంగా అంతకు ముందు ప్రభుత్వం కూడా రెండు, మూడు సంవత్సరాలు పెట్టలేదు. The movement new VC was appointed ఆ రిపోర్టులన్ని సమీకరించే ప్రయత్నం జరుగుతున్నది. సమాల్‌గారు విజిలెన్స్ కమీషనర్‌గా ఉన్న కాలంలో I am not trying to blame him alone. అలానే ప్రభుత్వ బాధ్యత కూడా ఉంటుంది. విజిలెన్స్ కమీషన్ ఆఫీసులో ఉన్నవారిని నార్మల్‌గా ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రిగానీ ఎవరినీ ఇబ్బంది పెట్టే ప్రసక్తే ఉండదు. సమాల్‌గారు విజిలెన్స్ కమీషనర్‌గా ఉన్న మూడు సంవత్సరాల కాలంలో ఒక్క రిపోర్టు కూడా ప్రభుత్వానికి అందించలేదు.

(అంతరాయం)

Annual Reports from 1997-2004 are not been placed before the Legislature. Action taken reports are due from certain departments. వారు ప్రభుత్వంలో ఉన్న కాలంలో కూడా విజిలెన్స్ కమీషన్ రిపోర్టులు సభలో పెట్టలేదు. ఇప్పుడు కూడా పెట్టవలసి ఉన్నందున, వాటిని సభలో పెట్టే ప్రయత్నం ప్రభుత్వం తప్పకుండా చేస్తుందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

(శ్రీ నాగం జనార్ధనరెడ్డి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్: మీరు అడిగినవాటన్నింటికీ మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పారు. ఆ విషయంలో రిపోర్టు రాలేదని చెప్పారు. He has spelt out clearly that they are seeking reports from different departments. అవి రాగానే సభలో పెడతామని చెప్పారు. You don't try to interpret it. You leave it to the Chair.

శ్రీ నాగం జనార్ధనరెడ్డి: అధ్యక్షా, గతంలో ఇదే సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సింగిల్ సప్లిమెంటరీమీద చర్చ రెండు గంటలు కూడా జరిగింది. సమాల్‌గారు వారి రిపోర్టు గురించి మాట్లాడుతూ, నా ఆరోపణలలోని ప్రతి అక్షరానికి కట్టుబడి ఉన్నాను. పరువు నష్టం కేసు వేస్తే హైకోర్టు, సుప్రీంకోర్టు ఎదుట హాజరయ్యేందుకు కూడా తాను సిద్ధమని చెప్పారు. ఆ రిపోర్టును ఛీఫ్ సెక్రటరీగారు డిపార్టుమెంట్లకు పంపించారని మంత్రిగారు చెబుతున్నారు. 2003-04, 2004-05 సంవత్సరాలకు సంబంధించిన విజిలెన్స్ కమీషన్ రిపోర్టులు మా దగ్గర ఉన్నాయి. ప్రభుత్వం దగ్గర ఉండవా? ప్రభుత్వానికి కూడా వచ్చినవి. విజిలెన్స్ కమీషన్‌లో కూడా ఉన్నాయి. కొద్దిరోజుల క్రితమే విజిలెన్స్ కమీషన్‌లో సెక్రటరీని వేశారు. I am requesting the Government, 1997 నుంచి లేకపోతే 1990 నుంచి రిపోర్టులు తెప్పించుకొని సభముందు ఉంచాలని కోరుతున్నాను. విజిలెన్స్ కమీషన్ రిపోర్టులో చాలా స్పష్టంగా చెప్పారు. ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో అవినీతి పెచ్చరిల్లిపోయిందని, మిగతా శాఖలకు మార్గదర్శకంగా తయారైందని చెప్పారు. అందులోని ఒక వాక్యం చదివి వినిపిస్తాను. " Due to Jalayagnam.............

(INTERRUPTIONS FROM SRI D. SRINIVAS)

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, వారికి వినే ఓపిక లేకపోతే ఎట్లా? I am categorically informing the House that Mr. Samal has not submitted any report to the Government. After demitting the Office, ఆఫీసు నుంచి డెమిట్ చేసిన తరువాత వారు ప్రెస్‌కు ఇచ్చిన దానిమీద ప్రభుత్వం బాధ్యతతో, సమాల్‌గారు బహిరంగపరచారనే ఉద్దేశంతో ఆ విషయాలను పరిశీలించాల్సిన అవసరముందనే భావనతో ముఖ్యమంత్రిగారు ఛీఫ్ సెక్రటరీ ఆధ్వర్యాన కమిటీ వేశారు. We would have appreciated and complimented Mr. Samal. అటువంటి రిపోర్టులు ప్రతి సంవత్సరం ఇచ్చి ఉంటే probably things would have been different. After demitting the Office, he is no more a Vigilance Commissioner. సమాల్‌గారు ప్రెస్‌కు ఇచ్చిన నివేదికను ప్రభుత్వం బాధ్యతతో దానిని స్టడీచేయమని, ఈ రకమైన ఆరోపణలలో వాస్తవం ఏమిటో తెలుసుకోవడానికి ఛీఫ్ సెక్రటరీగారి ఆధ్వర్యాన కమిటీ వేసి సంబంధిత శాఖలన్నింటికి రిఫర్ చేశారు. కావున ఈ విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరంలేదు. అథారిటేటివ్ సంస్థ ఇచ్చిన రిపోర్టులాగా గౌరవసభ్యులు మాట్లాడుతున్నారు. ఆ రిపోర్టు గురించి we are

trying to collect the information. వారు సబ్మిట్ చేసిన రిపోర్టు కావడానికి వీలులేదు.  He has not submitted any report.

(తెలుగుదేశం సభ్యు లు శ్రీ నాగం జనార్థనరెడ్డిగారికి అవకాశమివ్వాలని కోరారు)

MR. SPEAKER:  Janardhan Reddy garu, you are trying to read out the reports. మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు.  They will place it on the Table of the House.  దయచేసి మీరు వినండి.  Related to that if you have anything else please conclude.

శ్రీ నాగం జనార్థనరెడ్డిః  అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని కొన్ని విషయాలు తెలియజేయమని కోరుతున్నాను.  విజిలెన్స్ కమీషన్ ఏమి చెప్పిందంటే Due to Jalayagnam moving in jet speed, the existing quality control mechanism................

మిస్టర్ స్పీకర్ః జనార్థనరెడ్డిగారూ, మీరు ఏమి చదువుతున్నారు?  Is it the Report of Mr.Samal?

శ్రీ నాగం జనార్థనరెడ్డిః  అధ్యక్షా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారు అన్ని శాఖలకు పంపించిన రిపోర్టును చదువుతున్నాను.  మంత్రిగారు చెప్పినదే చదువుతున్నాను.

(శ్రీ డి.శ్రీనివాస్‌నుంచి అంతరాయం)

MR.SPEAKER:  Is it the Press Report of Mr. Samal?

శ్రీ నాగం జనార్థనరెడ్డిః  అధ్యక్షా, ఇది ప్రభుత్వం దగ్గర ఉన్న రిపోర్టు మాత్రమే.

శ్రీ డి.శ్రీనివాస్ః  అధ్యక్షా, వారు గత ప్రభుత్వంలో ఎంతో కాలం మంత్రిగా పనిచేశారు.  ప్రెస్‌కు రిలీజ్ చేసిన నివేదిక మీద  the Government has taken it seriously.  అందులో వాస్తవం ఎంతో తెలుసుకోడానికి ఛీఫ్ సెక్రటరీగారి ఆధ్వర్యాన కమిటీ వేసి సంబంధిత శాఖాధిపతులందరికీ వెరిఫై చేయండని పంపించడం జరిగింది.  How can that become an Office record?  అది ఏవిధమైన అధికారిక సమాచారం?  డెమిట్ చేయక ముందు ఆయన రెగ్యులర్‌గా రిపోర్టులు పంపించవలసి ఉన్నది.  వారు ఆఫీసు నుంచి వెళ్లే చివరి రోజు అయినా  వారు ఛీఫ్ సెక్రటరీగారికి అధికారికంగా రిపోర్టు సబ్మిట్‌చేసి ప్రెస్‌తో మాట్లాడి ఉంటే  we would not have any objection.  ఆఫీసు వదలివేసిన తరువాత జరిగిన విషయాలగురించి మీరు ఈరకంగా మాట్లాడుతూ, పేపర్లలో వచ్చిన వార్తలను చదువుతూ, అనధికారంగా వచ్చిన రికార్డును సభలో కోట్ చేయడం కరెక్ట్ కాదని నా భావన  అయినప్పటికీ కూడా with a responsibility to know the facts, Government is trying to verify it.  అంతకంటె ఇంకా ఏమి చెబుతాము?

MR.SPEAKER:  Janardhan Reddy garu, this aspect what you are reading….. మీరు చదివిన దానిమీద ఎంక్వైరీకి పంపామని చెప్పారు.  ఆ రిపోర్టు వచ్చిన తరువాత they will place it here.

ఉ.10.10

డా. నాగం జనార్ధన్‌రెడ్డి : సార్, మంత్రిగారి వాదన చాలా విచిత్రంగా ఉంది. ఇదే రిపోర్టును వారు అంగీకరించి డిపార్టుమెంటుకు పంపించి వాళ్ల రిమార్కులు అడిగిన తరువాత ఇది అన్‌అఫిషియల్ ఎట్లా అవుతుంది? దానికి మంత్రి గారు ఏమని సమాధానం చెబుతారు? దాంట్లో ఏమని చెప్పారు? కష్టపడి 56 పేజీలు రాసారు. Every man, woman or Child as a model before him or her happenings in an Irrigation Department is a model for all Engineering Departments in Andhra Pradesh. Indeed others are now more rapidly following the activities of the model Department particularly Roads and Buildings Department under.. ....

MR.SPEAKER : Janardhan reddy garu, will you please listen to me there is no dispute on that. మీరు చదివే దాంట్లో there is no dispute. మీరు చదువుతున్నది వారు ప్రెస్‌లో ఇచ్చిన విషయాన్ని. వారు వివిధ శాఖలకు ఎంక్వైరీ కొరకు రాసాము, అది వచ్చిన తరువాత they will be presented it to the House after the Chief Secretary submits his report అని చెప్పారు. You are only reading out that. మీరు చదివే దాంట్లో డిస్ప్యూట్ లేదు. మీకు ఏది కావాలో అది చెప్పండి. అది అడగండి మీరు. What is that you want?

డా. నాగం జనార్ధన్‌రెడ్డి : సార్, వెరిఫికేషన్ కోసం రిపోర్టు పంపించారు కదా! సెప్టెంబరు అంటే ఇప్పటికి ఆరు నెలలు గడచి పోయింది.

శ్రీ డి.శ్రీనివాస్ : రిపోర్టు కాదు, వారు అన్‌అఫిషియల్‌గా చెబుతున్నారు. There is no document.

డా. నాగం జనార్ధన్‌రెడ్డి : డాక్యుమెంటో, రిపోర్టో, పేపర్లో, ఏవో పంపించారా? లేదా?

MR.SPEAKER : You will not be satisfied with the reply. Let the Minister complete and then you can raise your protest. Now you have to move forward.

(Interruption)

మినిస్టర్ గారూ, ఒక్క నిముషం, జనార్ధన్‌రెడ్డి గారూ, మీరు పూర్తి చేయండి.

డా. నాగం జనార్ధన్‌రెడ్డి : సార్, నేను ఎం.ఎల్.ఏ. గా నాకు ఇది నాలుగో టర్మ్. నేను ఏ ముహూర్తంలో గేటు దాటి లోపలకి వచ్చానో, మీరు ఏ ముహూర్తంలో ఆ సీటులో కూర్చున్నారో గానీ నేను మాట్లాడే ప్రతి మాటకు అడ్డమే సార్. ఒక్క సెంటెన్స్ పూర్తి అయిన సందర్భాలు ఈ అసెంబ్లీలో లేవు.

మిస్టర్ స్పీకర్ : నా బాధ ఏమంటే మీరు అనుభవజ్ఞులైన శాసన సభ్యులు. కానీ ప్రతిపక్షంలో మీకు మొదటి టర్మ్ ఇది. మూడు సార్లు అధికారిక హోదాలో కూర్చున్నారు. ఒకేసారి ఇక్కడ కూర్చున్నారు. అయితే అక్కడ కూర్చున్న విధంగా ఇప్పటికీ మాట్లాడితే జీల్ ఉండదనే మాటను నేను చెబుతున్నాను.

డా. నాగం జనార్ధన్‌రెడ్డి : నేను మూడు టర్మ్‌లు అధికారిక హోదాలో కూర్చున్నా మా స్పీకర్‌లు ఎప్పుడూ మీకు అడ్డం తగల్లేదు సార్.

మిస్టర్ స్పీకర్ : నేను సగం సమయం అటు కూర్చున్నాను, సగం సమయం ఇటు కూర్చున్నాను. ఒక్కటే టర్మ్ అటు.Now please complete.

డా. నాగం జనార్ధన్‌రెడ్డి : సార్, నేను ఎందుకు చెబుతున్నానంటే ఇరిగేషన్ డిపార్టుమెంటు వ్యవహారం చూడండి. ఎల్లంపల్లి వ్యవహారం ఏమిటి? కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌లో మొన్ననే ఉప లోకాయుక్త విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్టు తీసుకొని నేను ఇదే సభలో చేసిన ఆరోపణలన్నీ కరెక్ట్ అని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్టు ఇచ్చింది. ముఖ్యమంత్రి గారు దాని మీద ఎందుకు చర్య తీసుకోవడం లేదో తెలుపమని నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఎల్లంపల్లి లోకాయుక్త రిపోర్టు ఏమైంది? అదెందుకు సభకు రావడం లేదు? దాన్ని కూడా సభ ముందు ఉంచమని కోరుతున్నాను.

MR.SPEAKER : Now it cannot go on like this. If you have nothing to ask you can protest and sit down. జనార్ధన్‌రెడ్డి గారూ, మీరు అడగాల్సింది ఏమీ లేకపోతే మీరు నిరసన తెలిపి కూర్చోండి. నేను అడిగింది స్పెసిఫిక్ క్వశ్చన్. Please complete now.

Dr. NAGAM JANARDHAN REDDY : Each according to opportunity and each according to his greed. But, it has giant under its umbrella, Hyderabad Visakhapatnam, Tirupathi, Vijayawada, Tadiparthri Ballary and urban Local bodies ఇవన్నీ కూడా ఇంత వరకు కమిటీలు లేకుండా విపరీతంగా దోచుకుంటున్నాయని చెప్పారు.

MR.SPEAKER : Janardhan Reddy garu, for the last time please, if there is any particular demand you have, you kindly put forward. ఇది క్వశ్చన్ అవర్, మీకు తెలుసు కదా!

డా. నాగం జనార్ధన్‌రెడ్డి : ఇవాళ నేను ప్రభుత్వాని ఒక్క విషయం అడుగుతున్నాను, ఇదే విజిలెన్స్ కమీషన్........

(కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

ఇదే సమాల్ రిపోర్టులో proposal to constitute Vigilance and Advisory Committee చేస్తామని చెప్పారు. ఆ కమిటీ ఎప్పటి లోపల వేస్తారో చెప్పమని అడుగుతున్నాను. Central Vigilance Commission have introduced a concept of integrity pack. అది గుజరాత్ ప్రభుత్వం చేసింది సార్. ఇరిగేషన్ డిపార్టుమెంటులో ప్రభుత్వం, కాంట్రాక్టర్లు ఇద్దరు కలసి ఒక ఒప్పందం చేసుకొని ఈ అవినీతిని అంతం చే యమని చెప్పి సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ చెప్పింది. దాన్ని ఎప్పటి లోపల ఈ రాష్ట్రంలో అమలు చేస్తారని అడుగుతున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, దీంట్లో సమాల్ గారి మోనోగ్రాఫ్‌లో వారు చేసిన దాంట్లో 77 కేసుల్లో ఆయన సలహాను ప్రభుత్వం డివిఏట్ చేసిందని........

(శ్రీ నాగం జనార్ధన్‌రెడ్డి చే సభకు అంతరాయం)

MR.SPEAKER : No more on that, please sit down.

డా. నాగం జనార్ధన్‌రెడ్డి : సార్, ఒక్క నిముషం.

MR.SPEAKER : I am sorry. Let him reply. Minister garu, you please complete.

శ్రీ డి.శ్రీనివాస్ ః ఈ డీవియేషన్స్ ఏవి ఉన్నాయో వాటిని...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః 40 నిముషాలు అయిపోయింది. సారీ. మినిస్టర్ గారూ, కంప్లీట్ చేయండి.

శ్రీ డి.శ్రీనివాస్ ః ఆ డీవియేషన్స్ ఏమి జరిగినాయో అవి జరగడానికి కారణం ఏమిటనే భావనతో వివిధ డిపార్టుమెంట్ల దగ్గర వారు వెరిఫై చేసి పంపమన్నారు. అంతే గానీ ఈ మోనోగ్రాఫ్‌ను పట్టుకొని వారు గొడవ చేస్తే ఎలా? ఈ విషయం మీద వారికి ఎంత సీరియస్‌నెస్ ఉందో, ప్రభుత్వానికి అంత కన్నా ఎక్కువ సీరియస్‌నెస్ ఉంది. దీనిపైన చీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి దాన్ని వెరిఫై చేస్తున్నామనంటే, I think he should appreciate that అది కాకుండా అనవసరంగా ఆరోపణలు చేస్తే ఎలా? Sir I would like to bring to your kind notice that, there is a privilege motion moved by the Honourable Members, against Mr. Samaal. ఆయన విజిలెన్స్ కమీషనర్‌గా ఉన్నప్పుడు వారు అఫిషియల్ యాక్షన్ కొరకు రాసి ఉంటే, అఫిషియల్‌గా రిపోర్టు పంపించి ఉంటే దానికి ఒక వ్యాల్యూ ఉంటుంది. అయినప్పటికీ కూడా ఏ కారణం వల్ల పంపలేదో తెలియదు. అంతా అయిపోయిన తరువాత ఇక్కడొక చమత్కారమైన వ్యవహారం జరిగింది. అయినా గానీ Government has taken it's serious we are reading into depth, under the Chairmanship of C.S.,
ఫైనల్ గా రిపోర్టులు వచ్చిన తరువాత we have no objections, that can be known to anybody, there is no secret at all.

డా. నాగం జనార్థన్‌రెడ్డి ః ఒక్క నిముషం సార్, ఒక్క డిమాండ్ ఉంది సార్.

(అంతరాయం)

MR.SPEAKER : That's enough. No more on that. The matter is not closed, they are waiting for the report. After report comes it will be given. It is already 10.15 A.M. and I am sorry. The rest of the questions are deemed to have been answered. The short notice questions are deemed to have been answered. (అనుబంధము-1) Now, Tea break for 10 minutes.

(Then, the House adjourned at 10.17 A.M. for Tea break)

టీ విరామానంతరం సభ తిరిగి ఉ. 10.38 నిమిషాలకు ప్రారంభమయ్యింది.
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

Dr. Nagam Janardhana Reddy : Sir, I am to protest.

MR. SPEAKER : See, Janardhana Reddy garu... first let me set the records straight and then you can explain. మీరు అడిగినప్పుడు మీకు గాని, ప్రభుత్వానికి గాని there is no difference of opinion. You see, you want the report to be placed, the Government said that they will place the report. దానికి సంబంధం వున్న సి.ఎస్. గారి నుంచి రిపోర్టు ఏదైతే అడిగారో once the report comes from them, enquiry is done, they will place the report, now, మీ అప్రెహెన్షన్ కూడా అదే కదా.

డా. నాగం జనార్ధనరెడ్డి : కాదు సార్.

MR. SPEAKER: Yes, If you want to register your protest, please register and close it. See, I have already closed the matter, again you want to reopen it.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, మాకు ఆన్సర్ సరిగ్గా రాలేదు.

మిస్టర్ ఛైర్మన్: 2 సార్లు కాదు, 4 సార్లు చెప్పాను మీకు. If you want to register your protest, you please do అని కూడా.

డా. నాగం జనార్ధన రెడ్డి : ఓ.కే. సార్.

MR. SPEAKER : Yes, in 2 minutes you have to close the matter.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, ప్రొటెస్ట్‌లో ముఖ్యమంత్రి గారు, సమాల్ గారు ఇచ్చినటువంటి నివేదికను గౌరవంతో అమోదించి సి.ఎస్. గారితో కమిటీ వేయించి, ఆ రిపోర్టును డిపార్టుమెంట్‌కు పంపించి వివరణతో కూడిన ఆ రిపోర్టు తెప్పించి సభ ముందు వుంచుతామని చెప్పినారు. అదేవిధంగా, ఈ డాక్యుమెంట్‌లో సమాల్ స్పష్టంగా చెప్పారు. అవినీతికి సి.ఎం. కార్యాలయం నిలయంగా మారిందని చెప్పింది.

MR. SPEAKER: You see, again you are quoting the press report. Now, there is no difference of opinion on this.

ఉ. 10.40

మీరు చెప్పారు ప్రెస్ రిపోర్టులో వచ్చినదానిపై ప్రభుత్వం immediately the minister replied in the House. They have taken cognizance of the press reports and will submit the report before enquiry.

డా. ఎన్. జనార్దనరెడ్డి : ఇది ప్రెస్ రిపోర్టు కాదు సార్ డాక్యుమెంట్ సార్.

మిస్టర్ స్పీకర్ : You want to raise your protest. Your protest should be confined to the Government's reply on the House. కానీ మీరు ఎక్కడో బయట జరిగిన దానిపై ప్రొటెస్ట్ అంటే ఎలా? ఈ హౌస్‌లో ఈ ప్రశ్న పై గవర్నమెంటు ఇచ్చిన సమాధానంపై మీరు అసంతృప్తిగా ఉన్నారు కాబట్టి నిరసన తెలుపుతామంటున్నారు. దానికి కారణాలు చెప్పి నిరసన తెల్పి కూర్చోండి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి : సార్, మేము ఆ డాక్కుమెంట్లు, రిపోర్టు సభముందు ఉంచమన్నాము సార్. వాటిని సభముందు ఉంచకపోవడాన్ని నిరసిస్తున్నాము. డాక్యుమెంటులో స్పష్టంగా వుంది, సి.ఎమ్.కార్యాలయం అవినీతి నిలయంగా మారింది. వి.సి. రికమండేషన్స్‌కు విరుద్ధంగా ముఖ్యమంత్రి, మంత్రులు ఈ యొక్కరికమండేషన్స్‌ను కాదని చెప్పి నిర్ణయాలు తీసుకున్నందుకు మరియు జలయజ్ఞం పేరిట, ధన యజ్ఞం జరుగుతున్నందుకు సి.ఎమ్. పేషీలో సరైన వివరణ ఇవ్వని కారణంగా వేల కోట్ల రూపాయల భూములను .......

MR.SPEAKER : You cannot generalize the whole thing. ప్రతి ఒక్కరు జనరలైజ్ చేస్తా ఎట్లా ?

డా. ఎన్.జనార్ధనరెడ్డి : ఈ ప్రభుత్వం లోని అన్ని డిపార్టుమెంట్లు అవినీతి కూపాలుగా మారాయని అదే విధంగా మైనింగ్ డిపార్టుమెంటు అంతా అవినీతి మయమైనదని చెబుతూ దానికి నిరసనగా మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంటుకు పనిలేకుండా తయారయినందుకు నిరసనగా, ఏ.సి.బి. కూడా పునరావాసకేంద్రంగా మారింది, ఈ రిపోర్టు ఇస్తే దానిపై ఇంతవరకు సరైన సమాధానం చెప్పకపోవడానికి నిరసన తెలియజేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఒకవైపు అవినీతిని అంతం చేస్తామని చెబుతున్నారు. నాలుగేళ్లు అవినీతిలో కూరుకొనిపోయి ఈ నాడు ఎన్నికలు దగ్గరకు వస్తుంటే కొత్త విషయాలు గుర్తుకు వస్తున్నాయి.

MR.SPEAKER :Janardhan Reddy garu please conculde otherwise I have to cut down the mike. Please complete.

డా. ఎన్.జనార్ధనరెడ్డి : జాతిపిత అంటే మహాత్మాగాంధీ గుర్తొస్తారు, ఆంధ్రకేసరి అంటే టంగుటూరి ప్రకాశం గుర్తొస్తారు, ఈ రోజు అవినీతి పితామహుడంటే మన వై.యస్. రాజశేఖరరెడ్డి గుర్తొచ్చే విధంగా ఈ యొక్క ప్రభుత్వం నడుస్తోంది

MR.SPEAKER: Now please complete it. This is the last opportunity, please conclude now. what is this?

డా. ఎన్.జనార్ధనరెడ్డి : సార్, ఇవాళ నేనేమన్నానని కోపం వస్తోంది.

మిస్టర్ స్పీకర్ : నివేదికపైన ప్రశ్న ఇది. రడీ కాలేదని చెప్పారు. That will be presented to the House. అది రాకుండానే దానిపైన మీ నిరసన తెలుపుతామంటే ఎలా?

డా. ఎన్.జనార్ధనరెడ్డి : ఇవాళ ముఖ్యమంత్రిగారు ఒక దానికి సమాధానం చెప్పాలి. నివేదికలో ముఖ్యమంత్రి చుట్టూ ఆయన పేషీ అంతా అవినీతితో నిండి ఉంది. దానిని తొలగించకుండా అలాగే ఉంచుతున్నందుకు నిరసనగా, ఈ రోజు దీనిమేద ఒక జ్యుడీషియల్ ఎన్క్వైరీ వేయనిదానికి నిరసనగా, సభా కమిటీ వేయనిదానికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము సార్.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

Sri D. Srinivas : I request the other parties not to express their nirasana. There is no reason for nirsana. . నేనొక్క మాట చెప్పాక మీరు కావాలంటే మీ నిరసన తెలపండి మాకేమీ అభ్యంతరం లేదు. ఇది బేసిక్‌గా నివేదిక కాదు. It is a monograph submitted by Sri R.C.Samal garu to the Press. నార్మల్‌గా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏవైనా వచ్చినప్పుడు ప్రభుత్వం స్పందించి వెరిఫై చేస్తారు. కనుక ఆ మోనోగ్రాఫ్‌కి sanctity ఉండదు. Official document కాదని నేను పదే పదే చెప్పాను. ఆ రికార్డు ప్లేస్ చెయ్యలేదని వాకౌట్ చేస్తున్నామంటే అర్థమేలేదు. వారు కావాలని ప్రభుత్వం పై బురదజల్లాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నారు. సమాల్ గారు ఆఫీస్ demit చేసిన తరువాత ఏ మోనోగ్రాఫ్ రిలీజ్ చేశారో దానిలో కూడా ఆరోపణలు చేశారు గనక like anyother complaints మాదిరి, ఒక నార్మల్ మాన్ ఇచ్చిన కంప్లైంట్ మాదిరి పరిగణిస్తాము. ఆయన విధులలో ఉన్నప్పుడు ఎందుకు ఇవ్వలేదనేది that is a different thing . But still గవర్నమెంట్ రియాక్ట్ అయి కమిటీ వేసి ఎందుకు ఈ ఆరోపణలు చేశారు అని వెరిఫికేషన్ కోసం ఒక హై పవర్ కమిటీ వేస్తే దాని గురించి నివేదిక నివేదిక అంటే ఎలాగండీ? It is an unofficial thing. దానిమీద వాకౌట్ చెయ్యడం న్యాయమా? కనుక వారు ఆరోపణలు చెయ్యడంలో గానీ, నిరసన తెలియచేయడంలో గానీ ఏ మాత్రం పస లేదు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి(వాయల్పాడు) : అధ్యక్షా, విజిలెన్స్ లో పనిచేసిన ఒకాయన రిటైర్ అయిన తరువాత అలిగేషన్స్ చేసి ప్రెస్ కు రిలీజ్ చేశారు. ఆ అలిగేషన్స్ తీసుకొని గౌరవ సభ్యులు రిపోర్టు అంటే ఎలాగ? Records have to be set right. There are allegations made by the Officer who has retired from his service. It was his duty to submit the early report through Government, to the House. రిటైర్ అయిన తరువాత ఆయన అలిగేషన్స్ చేస్తే , దానిమీద కొత్తగా వీళ్లు అలిగేషన్స్ చేస్తే ఎలా? There should be some meaning in walking out or doing something. వాళ్లు ఇచ్చినదానిపైన స్టేలు వెకేట్ చెయ్యమనండి. ఆయన పైనా వాళ్ల లీడర్ పైనా ఏ.సి.బి. ఎన్క్వైరీ చెయ్యమన్నారు let them vacate the stay and go in for enquiry. Why they are staying enquiries from ACB? Let it be vacate it in the Court. ఎన్క్వైరీ చెయ్యనివ్వకుండా ఎందుకు స్టాప్ చేస్తారు?

శ్రీ ఎమ్.అబ్దుల్ గఫూర్ : వారు ఒక నివేదిక అన్నారు, కాదని గౌరవ మంత్రిగారు చెబుతున్నారు. సార్ అవినీతికి సంబంధించి ఒక చిన్న example చెబుతాను. ఒక ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ అయ్యా మా ఐ.ఏ.ఎస్. కాడర్‌లో ఎవరెవరు అవినీతిపరులుగా నిర్ధారించబడ్డారో దయచేసి ఒక నివేదిక ఇవ్వండి అని సమాచార హక్కు చట్టం క్రింద కోరితే ఇంతవరకు సమాధానం లేదు. హైకోర్టులో కేసు నడుస్తోంది సార్. నేనడిగేదేమంటే మనం దాచుకోవాల్సింది ఏముంది? అటువంటి నివేదికకు సంబంధించి మీరు Action Taken Report పెట్టండి. అది ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ సభముందు పెట్టడం నైతికంగా మీ బాధ్యత .

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, లోగుట్టు పెరుమాళ్లకెరుక అనే సామెత ఉంది సార్. గతంలో ప్రభుత్వంలో ఉన్నవాళ్లు, ఇప్పుడు అధికారంలో ఉన్నవాళ్లు అవినీతి భాగవతాల గురించి వాళ్లకేమి తెలుసో, వీళ్లకేమి తెలుసో మాకైతే తెలీదుగానీ దానికి సంబంధించిన నివేదికను మంత్రిగారు నివేదిక కాదంటున్నారు. కానీ లోతుపాతులు చూస్తే ఛీఫ్ సెక్రటరీగారు మాత్రం దానికి సంబంధించినది ఏదైతే ఉందో దానిని విచారణకు పంపించారు. అందుకు సంబంధించిన సమాచారం ఎప్పటిలోగా తెప్పిస్తారు? దానికేమైనా టైమ్‌బౌండ్ ఉందా? ఈ విషయానికి సంబంధించి ఏమైనా పారదర్శకత ఉందా? లేదా? పదే పదే చర్చకు వస్తున్నప్పుడు ఈ విషయం పై ప్రభుత్వానికి క్లారిటీ ఉండాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

శ్రీ జి . కిషన్ రెడ్డి : అధ్యక్షా, ప్రశ్న చాలా క్లియర్‌గా ఉంది, సమాధానం కూడా చాలా క్లియర్‌గా ఇచ్చారు. కానీ ఇందులో ప్రొటెస్ట్ ఏమిటంటే గత 5 నెలలుగా విజిలెన్స్ కమీషనర్ పదవిని ఎందుకు ఖాళీగా పెట్టారు? 41 నివేదికలు నిఘాఅమలు శాఖ నుంచీ , 107 నివేదికలు ఏ.సి.బి. నుండి, మొత్తం 148 నివేదికలు వస్తే వాటిని సెక్రటేరియట్ కు పంపించామంటే వాటికి పరిష్కారం ఏమన్నా ఉంటుందా సార్ ? దానికి దిక్కూ, దివాణం లేకుండా చట్టబద్ధమైనటువంటి విజిలెన్స్ కమీషనర్ యొక్క ఆఫీసును నిర్వీర్యం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో అవినీతి పెరిగిపోతోంది. అవినీతికి సంభంధించిన చట్టబద్ధమైన సంస్థలను ఈ రోజు ఏ రకంగానూ పని లేకుండా ఉంటేట్లు చెయ్యడానికి ఈ ప్రభుత్వం తోడ్పడుతోంది. ప్రభుత్వ వైఖరికి నిరసన తెలియచేస్తున్నాము. అదే విధంగా విజిలెన్స్ కమీషన్‌కు సంబంధించినటువంటి సర్క్యులేషన్ విషయంలో కూడా ప్రభుత్వం పట్టించుకునేటువంటి పరిస్థితి లేదు. నివేదిక కాకపోవచ్చు కానీ ఏదైతే మీరు కాపీ మీరు ఎన్‌క్వైరీకి పంపించారో ఆ కాపీని పెట్టండి. ఈ రోజు ప్రభుత్వం అన్ని విషయాలలో ముఖ్యంగా అవినీతి విషయంలో పూర్తిగా బట్టలు విప్పుకొని తిరిగే విధంగా ప్రవర్తిస్తోంది, ఈ విషయంలో భారతీయ జనతా పార్టీ తరఫున నిరసన వ్యక్తం చేస్తూ నేను వాకౌట్ చేస్తున్నాను

(బిజెపి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

ఉ.10.50

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, విజిలెన్సు కమీషన్ అనే ఆఫీస్ it is an advisory body. వారు కేవలం కంప్లైంటు వచ్చినప్పుడు ప్రభుత్వంలో యాక్షన్ ఏవిధంగా వుండాలనేది సూచిస్తారు. అది యూనిఫార్మటీగా ఉండాలి అన్ని డిపార్టుమెంట్సుకి అడ్వైజరీ బాడీ అది. వారు ఇచ్చిన అడ్వైజ్ డిపార్టుమెంటు వారిగా పరిశీలన చేయడం జరుగుతోంది. జరిగిన తరువాత ఒకవేళ అంతతక్కువ పనిష్‌మెంటు అనుకుంటే వారి ఇచ్చింది మరీ సమంజసంగా లేదు అనుకుంటే the Government has every right- దానిని ఇంకా ఎక్కువ చేయడానికి తగ్గించడానికి . కనుక కేవలం వారు ఒక మోనోగ్రాఫ్ రిలీజ్ చేసిన దానిని మేము సీరియస్‌గా తీసుకొని ఎందుకంటే దాంట్లో పొలిటీషియన్సు, ఆఫీసర్సు అందరి మీద ఎలిగేషన్సు చేసినాడు. దానిని మనం అంత ఈజీగా తీసుకోవద్దు అన్న భావంతోనే దానికి చీఫ్ సెక్రటరీగారి ఆధ్వర్యాన ఒక కమిటి వేశాము. అది ఎవరికి తెలియంది కాదు. పేపర్లో ప్రింటు అయి వచ్చింది. కనుక దానిని మేము రిఫర్ చేశాము. ప్రత్యేకంగా మళ్లీ హౌస్‌లో పెట్టవలసిన అవసరమే లేదు. అయితే రిపోర్టు మొత్తం వచ్చిన తరువాత దానిలో ఎంతవరకు ఫ్యాక్ట్సు ఉన్నాయి, లేవు అనేది చూడడానికి It will take a little more time. కనుక దానిపై ఈ రకంగా రియాక్టు కావలసిన అవసరం ఏ మాత్రం లేదు. The Government is very serious about it. We are also concerned about the allegations made by Mr.Samal. We are trying to verify them. కనుక

దయచేసి ఆది ఏ మాత్రం వాళ్ల నివేదిక కానేకాదు. వారు రిటైర్ అయిపోయిన తరువాత ఒక మోనోగ్రామ్ రిలీజ్ చేశారు. దానిపైన ఈ రభస అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్: ఈ రోజు మార్చి 5, శ్రీ మాణిక్యవర ప్రసాదరావుగారు, మీ పుట్టిన రోజు సభ తరుపున మీకు జన్మదిన శుభాకాంక్షలు, శ్రీ జి.సాయన్నగారు, , శ్రీ సిహెచ్. వెంకటరామరెడ్డిగారు, వారికి కూడా జన్మదిన శుభాకాంక్షలు సభ తరుపున తెలియచేయడం జరుగుతుంది.

Now matters under rule 344. We will now take up the first 344. 344 అనేది ఏ పార్టీ అయితే ఇచ్చారో వారు మాట్లాడుతారు, తరువాత మంత్రిగారు సమాధానం ఇస్తారు. సమాధానం ఇచ్చిన తరువాత I will allow you on any specific clarifications.

## 344 నియమం క్రింద ప్రస్తావించబడిన అంశము
## "రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం" అమలు గురించి

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత ): అధ్యక్షా, సమాజంలో అట్టడుగు స్థాయిలో వున్న ప్రజాసంక్షేమమే ధ్యేయంగా భావించి ప్రపంచంలో, దేశంలో కూడా ఎక్కడ లేని గొప్ప పథకాన్ని ప్రవేశ పెట్టి పేద ప్రజల జీవితాల్లో వెలుగును నింపిన ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఎంతైనా అభినందనీయులు. ప్రతి వ్యక్తి కంటిలో నుంచి వచ్చే నీటి బిందువును తుడిచివేయాలన్న నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా బాపూజీ ఆదర్శాలు సిద్ధింప చేయడమే ధ్యేయంగా పేద, బీద బడుగువర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన గొప్ప పథకం ఈ రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా పథకం డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి అధికారం చేపట్టిన తరువాత త్రాగు నీటి ప్రాజెక్టులు చేపట్టడమే కాక ఇందిర ప్రభ, ఇందిరాక్రాంతి, రాజీవ్ యువశక్తి, ఇందిరమ్మ గ్రామాల్లో ఇలా అన్ని వర్గాల ప్రజలకు గతంలో ఎప్పుడు చేయలేని ప్రయత్నం చేస్తున్నా హెల్త్ ఈజ్ వెల్తు అన్న సూక్తిని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యం లేకపోతే ఎన్ని ఇచ్చినా కూడా దండుగే అన్న ఆలోచనతో ఈ రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా పథకం ప్రవేశ పెట్టి దీనికి 450 కోట్ల రూపాయలు బడ్జెటులో కేటాయించడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: సాయన్నగారు వచ్చారు కాబట్టి, సాయన్నగారు ఈ సభ తరుపున మీకు జన్మదిన శుభాకాంక్షలు. ఇంకో రిజల్యూషన్ మీ అందరి అనుమతితో హౌస్‌లో నేను తీర్మానాన్ని, క్రికెట్ మ్యాచ్, మొన్న జరిగిన యువ క్రికెటర్సు సాధించిన విజయానికి ...I take up the resolution now.

## ప్రభుత్వ తీర్మానము
## 1. కోలాలంపూర్‌లో జరిగిన ప్రపంచ కప్ (అండర్ 19) విజేతలైన ఇంటియా జట్టుకు అభినందనలు తెలియజేయడు గురించి.

SRI K.ROSAIAH: Sir, I beg to move:

"That this House expresses its heartful congratulations to the young Indian Cricket Team under-19 for its excellent performance and for winning the World Cup held at Kuala Lumpur, Malaysia.

## 2. ఒడిఐ-ట్రై సిరీస్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించిన ఇండియా జట్టుకు అభినందనలు తెలియజేయడం గురించి.

The House also congratulates Team India for its record win over Australia in Commonwealth Bank ODI tri-Series, with collective effort and best performance."

MR.SPEAKER: Motion moved. The question is:

"That this House expresses its heartful congratulations to the young Indian Cricket Team under-19 for its excellent performance and for winning the World Cup held at Kuala Lumpur, Malaysia.

The House also congratulates Team India for its record win over Australia in Commonwealth Bank ODI tri-Series, with collective effort and best performance."

(Pause)

The motion was adopted and the resolution was passed.

## 344 నియమం క్రింద ప్రస్తావించబడిన అంశము
## ''రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం'' అమలు గురించి (కొనసాగించబడినది)

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్: అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలోని అసుపత్రులలో అన్ని రకాల వ్యాధులకు చికిత్స చేయడానికి తగినంత సౌకర్యాలు వుండవు. అక్కడ గుండె, క్యాన్సర్, మూత్ర పిండాలు, మెదడు, కాలినగాయాలు లాంటి వ్యాధులకు చికిత్స జరగాలంటే తప్పక అన్ని వసతులు ఉన్న ఆసుపత్రులకు రాకతప్పదు. ఈ కార్పొరేటు ఆసుపత్రులలో అడుగుపెట్టాలన్నా ఈ వ్యాధులకు చికిత్స చేయించుకోవాలన్నా లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. తినడానికే అంతంత మాత్రంగా వున్న పేద వాడు లక్షల రూపాయలు ఎక్కడ ఖర్చు చేయగలడు. అయితే ఆస్థులు అన్నా అమ్ముకోవాలి లేదా అప్పు అయినా చేయాలి. ఆ రెండు చేయలేని పరిస్థితులలో ఉన్న పేద వాడు భగవంతుడా ఏ జన్మలో ఏ పాపం చేశానో నాకు ఈ రోగం వచ్చింది. ఇక నాకు చావే దిక్కు అని కుమిలి కృశించే వ్యక్తుల ఆర్తనాదాలు విని మనసు వున్న మనిషిగా స్పందించి అటువంటి వ్యక్తుల చికిత్స కోసం 1 1/2 నుంచి 2 లక్షల రూపాయలువరకు ప్రభుత్వం భరించి వాళ్లకి ఉచితంగా ఆపరేషన్ చేయించే ఏర్పాటు చేయడం హర్షించతగ్గ విషయం ఇది. ఏరాజకీయ ప్రయోజనం ఆశించకుండా కేవలం మానవతా దృష్టితో చేస్తున్న ప్రయత్నంగా ఈ పథకాన్ని ప్రజలలోకి తీసుకొని వెళ్లి వారికి సరైన అవగాహన కల్పించడానికి ప్రతి సెంటర్లలోను ఆరోగ్యశ్రీ విస్తరణను ఏర్పాటు చేశారు. ఇవాళ వచ్చిన రోగులకు సరైన సూచనలు ఇచ్చి అవసరమైన వైద్య పరిక్షలు జరిపించి ఆరోగ్యశ్రీ పథకానికి ఎవరు అర్హులైతే వారిని ఆయా సంబందిత ఆసుపత్రులకు పంపించే ఏర్పాట్లు చేశారు. కార్పొరేటు అసుపత్రులలో కూడా ఈ ఆరోగ్యశ్రీ మిత్రులకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి పేద వాళ్లకు సేవలు అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పథకంవల్ల ఎన్నో వేల మందికి మేలు జరుగుతోంది. ఈకార్పొరేటు ఆసుపత్రుల సిబ్బంది కూడా సంవత్సరం పొడుగునా ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తూ ఈ వ్యాదులకు సంబంధించిన రోగులను గుర్తించి స్పెషలిస్టుల ద్వారా వైద్య పరిక్షలు జరిపించి వారికి ఉచితంగా ఆపరేషన్ జరిపించి ఎందరికో పునర్జన్మను ప్రసాధిస్తున్నారు. ఈ పథకం క్రింద ప్రభుత్వం శస్త్ర చికిత్సకు కావలసిన బీమా సౌకర్యాన్ని సమకూరుస్తుంది. దీని ప్రీమియం

ప్రభుత్వమే భరిస్తుంది. అంతేకాకుండా ఒక ట్రస్టు కూడా ఏర్పాటు చేయడం జరుగుతోంది. జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్, రాష్ట్ర స్థాయిలో ట్రస్టు ఈ బాధ్యతను నిర్వహిస్తారు. మొదటి విడతగా రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా పథకాన్ని మార్చి ఒకటవ తేదీ, 2007లో మహబూబ్‌నగర్, అనంతపూర్, శ్రీకాకుళం జిల్లాల్లో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం క్రింద సుమారు 8వేల మందికి ఆపరేషన్లు నిమిత్తం ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులకు అనుమతి లభించింది. దీని వల్ల ప్రభుత్వానికి అయ్యే ఖర్చు 40 కోట్ల రూపాయలు. ఈ పథకంవల్ల లబ్దిపొందుతున్న ప్రజల అవసరాలను గుర్తించి 2007 డిసెంబరు 5వ తేదీన మరో అయిదు జిల్లాలు అవి చిత్తూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకానికి తెల్లకార్డు ఉన్న ప్రతి వ్యక్తి కూడా అర్హుడే. ఈ పథకం పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్గించడమే కాకుండా వారు ఎక్కడికి వెళ్లవలసిన అవసరం లేకుండా ఏ ఏ నెట్‌వర్క్ ఆసుపత్రులలో ఈచికిత్స చేయించబడుతుందో ఆ ఆసుపత్రులలోని సిబ్బంది ఆరోగ్య శిబిరాలను సంవత్సరం పొడుగునా నిర్వహించి ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తారు. 2007, మార్చి 1వ తేదీ నుంచి 2008 ఫిబ్రవరి 18వరకు 2130 ఆసుపత్రుల నుంచి డాక్టర్లు వచ్చి ప్రత్యేక క్యాంపులు నిర్వహించారు. దాంట్లో 9,860 మంది మెడికల్ ఆఫీసర్లు పాల్గొనడం జరిగింది. ఆరోగ్యశ్రీ పథకం అమలు అవుతున్న 8 జిల్లాల్లో గత వారానికి 20,302 ధరఖాస్తులు అందగా 19,256 ఆమోదం పొందాయి.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష్యస్థానంలో ఉన్నారు)

ఉ. 11:00

వీటి కోసం రూ. 89.85 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. మరో 311 దరఖాస్తులు పరిశీలనలో వున్నాయి. 738 దరఖాస్తులు తిరస్కరించడం జరిగింది. అధ్యక్షా, ఇప్పటి వరకు 17,524 సర్జరీలు పూర్తి అయితే దానికైన ఖర్చు రూ. 79.95 కోట్లు. 28,997 మంది ఆవుట్ పేషంట్లు, 19,687 మంది ఇన్ పేషంట్లు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య సేవలు పొందారు. 1693 మెడికల్ క్యాంప్‌లు నిర్వహించగా, 3,83, 024 మందిని పరీక్షించి 37,275 మందిని ఆరోగ్య శ్రీ పథకం క్రింద వైద్య సేవలకు ఎంపిక చేయడం జరిగింది. రెండవ విడత ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టిన 3 మాసాలలోనే 7,000 సర్జరీలు ముగించడం జరిగింది. చిత్తూర్‌లో 936 మంది, తూర్పు గోదావరిలో 1620 మంది, నల్గొండలో 1421 మంది, రంగారెడ్డిలో 1108 మందికి ఆపరేషన్లు జరిగాయి. ఆరోగ్య శ్రీ ద్వారా ఎంతో మేలు జరుగుతున్నా, ఇంకా చేయవలసిన సేవలు ఎన్నో వున్నాయన్న నిజాన్ని గ్రహించి సత్యం కంప్యూటర్ సంస్థ వారితో కలిసి 108 అంబులెన్స్‌లు కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. దీని వల్ల ఎవరికైనా ప్రమాద వశాత్తు ఆపద సంభవిస్తే, 108 సర్వీస్‌కి ఫోన్ చేసిన 20 నిమిషాలలో అక్కడికి వచ్చి, దగ్గరలో వున్న పిహెచ్‌సి సెంటర్స్‌కు కాని, హాస్పిటల్స్‌కి కాని ప్రమాదానికి గురైనా వ్యక్తులను తీసుకువెళ్లడం జరుగుతుంది. దీని ఖర్చును అంత 95 శాతం గవర్నమెంట్ భరిస్తే, 5 శాతం మాత్రం సత్యం కంప్యూటర్ సంస్థ భరిస్తుంది. దీని వల్ల ఎంతో మంది ఆపదల నుంచి రక్షించబడుతున్నారు. అంతేగాకుండా 104 మొబైల్ సర్వీసెస్‌ను కూడా కొత్తగా ప్రవేశపెట్టడం జరిగింది. ఎవరైనా 104 నెంబర్‌కు ఫోన్ చేసి మెసేజ్ ఇస్తే చాలు, వెంటనే స్పందించి తక్షణ సహాయం అనగా టెలిఫోన్‌లోనే అవసరమైన వైద్య సూచనలు అందించి నిత్యం అందుబాటులో వుండడం కూడా జరుగుతుంది. నెలలో 28 రోజులు ప్రజలకు అందుబాటులో వుండడం జరుగుతుంది. ఈ సర్వీసెస్ అన్ని కూడా ప్రజలకు ఉచితంగా అందించడం చెప్పుకోదగ్గ విషయం. అధ్యక్షా, ఒక తండ్రి తన పిల్లల పట్ల ఎంతో శ్రద్ధ వహిస్తాడో, అట్లాగే, మన ముఖ్య మంత్రి గారు కూడా, ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంటే విమర్శించడమే పనిగా పెట్టుకొన్న ప్రతి

పక్షాలు నిజంగా అలా చేయడం చాలా బాధకరంగా అనిపిస్తుంది. ప్రజలు తెలివైన వారు. ఎవరో వచ్చి ఏదో చేస్తారని అనుకుంటే మబ్బులను చూసి కడవలో వున్న నీటిని ఒంపుకున్నట్లే అవుతుందని, నిజాన్ని గ్రహించి ముఖ్య మంత్రి గారి పట్ల పూర్తి నమ్మకంతో కాంగ్రెసు పార్టీకి పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తూ, ఈ అవకాశాన్ని ఇచ్చిన మీకు ధన్య వాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ సంబాని చంద్ర శేఖర్ రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు 344 క్రింద ముఖ్యంగా ఆరోగ్య శ్రీ పథకం కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో ఏ విధంగా జరుగుతున్నాయనేది అవి ప్రవేశపెట్టిన విధానం గురించి సవివరంగా తెలియజేయడం జరిగింది. చాలా చక్కటి ప్రజెంట్‌షన్‌తో ఆరోగ్య శ్రీ కార్యక్రమాన్ని చెప్పినందుకు వారిని ప్రశంసిస్తున్నాను. ముఖ్యంగా మనందరికి తెలుసు. ఆరోగ్య శ్రీ కార్యక్రమం ఈ రాష్ట్రంలో ఒక వినూత్నమైనటువంటి కార్యక్రమం . దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి కార్యక్రమాలు జరగడం లేదు. ముఖ్యంగా గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్య మంత్రి గారు డా.వై.ఎస్. రాజ శేఖర రెడ్డి గారు ముఖ్య మంత్రి అయిన తర్వాత ఈ రాష్ట్రంలో వున్నటువంటి పేదలందరికి కూడా బడుగు, బలహీన వర్గాలకు, పేద వారికి, సామాన్యులందరికి కూడా వైద్య సేవలు అందించాలని, ఈ వైద్య సేవలు సర్జరీలకు సంబంధించినటువంటి కొంత వ్యయంతో కూడుకున్నటువంటి ఆపరేషన్ మొదలగునవి చేసుకోవటానికి వాళ్ల పేదరికం అడ్డం వస్తున్న విషయం మనందరికీ తెలుసు. దాన్ని అధిగమించి పేదల అందరికీ కూడా ఒక సంవత్సరం కాలానికి రూ. 2,00000 విలువ అయినటువంటి వైద్యాన్ని ఉచితంగా అందించేటువంటి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి గారు ప్రవేశపెట్టిన తర్వాత మొదటిగా పైలట్ ప్రాజెక్టుగా 3 జిల్లాలలో ఇది ప్రవేశ పెట్టడం జరిగిందనే విషయం మనందరికీ తెలుసు. వెనుకబడినటువంటి జిల్లాలు అయినటువంటి శ్రీకాకుళం, అనంతపూర్, మహబూబ్ నగర్ జిల్లాలలో అది ప్రవేశపెట్టిన తర్వాత దాంట్లో అనేక మంది పేద వారు ఈ చికిత్స చేయించుకొని స్వస్థతలై వారంత కూడా తిరిగి రాజ శేఖర రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజ శేఖర రెడ్డి గారు మా ఆరోగ్యాన్ని కాపాడానికి మాకు ఖరీదైనటువంటి వైద్యాన్ని అందిస్తున్నారని, satisfaction letters కూడా వారు ఇచ్చినటువంటి సందర్భాలు విన్నవించిన విషయాలు చాలా వున్నాయని సవినయంగా తెలియజేస్తున్నాను. అవి కాకుండా తిరిగి మళ్లీ 5 జిల్లాలకు సెకండ్ ఫేస్‌లో ఈ పథకాన్ని విస్తరింపజేయటం జరిగిందని తమతో సవినయంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాలు నల్గొండ, రంగా రెడ్డి, చిత్తూరు జిల్లాలకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మూడవ దశలో మెదక్, కరీంనగర్, కడప, ప్రకాశం, నెల్లూర్ జిల్లాలు అన్ని కవర్ చేయడం జరుగుతుంది. ఏప్రిల్ 5వ తేది నుండి దీన్ని తీసుకుంటున్నారని మీకు మనవి చేస్తున్నాను. దాదాపు 34.86 లక్షల బిపియల్ ఫ్యామీలిస్‌కి 123.20 జనాభాకు వర్తించే విధంగా ఈ కార్యక్రమాన్ని దాదాపు 272 రోగాలకు ప్రొసిజర్స్‌ని దాంట్లో పరిగణలోకి తీసుకుంటున్నారన్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా నాలుగవ దశలో కర్నూలు, ఆదిలాబాద్, నిజామాబాద్, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో కూడా 35.45 లక్షల బిపియల్ ఫ్యామీలిస్ తీసుకోవటం మరి దాంట్లో 108.87 లక్షల జనాభాను కవర్ చేసే విధంగా 272 ప్రొసిజర్ తీసుకుంటున్నారు. అదే విధంగా 5వ దశలో ఖమ్మం, వరంగల్, గుంటూర్, కృష్ణ, హైదరాబాద్‌లో 40.92 లక్షల బిపియల్ ఫ్యామిలీస్ గాను 141.36 లక్షల జనాభాకు వర్తించే విధంగా 272 ప్రొసిజర్‌ను తీసుకోవడం జరుగుతుందని సవినయంగా మనవి చేస్తున్నాను. ఇవి అన్ని కూడా అక్టోబర్, 2వ తేది వరకు ఈ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో వున్నటువంటి ప్రజానీకానికి వైద్య సేవలు అందించడానికి ఈ కార్యక్రమాన్ని విస్తరింప చేస్తున్నారనే విషయాన్ని కూడా తమతో సవినయంగా మనవి చేస్తున్నాను. అదే కాకుండా ఇప్పటి వరకు దాదాపు ఈ స్కీమ్ ప్రారంభం అయి 11 నెలలు కావస్తుంది. దాంట్లో మొత్తం నెట్‌వర్క్ ఆసుపత్రులు దాదాపు 112 participate చేశాయి. 1,207 మెడికల్ క్యాంప్‌లు

నిర్వహిర్తించినప్పుడు సర్జరీలో ఇప్పటి వరకు 17,751 సర్జరీలు అయినాయి. ఇప్పటి వరకు దానికైన ఖర్చు రూ. 80, 99, 03,794 ఖర్చు చేయడం జరిగింది. దాదాపు 16, 207 మంది డిస్‌చార్జ్ అయినారు. క్యాంపులలో శస్త్ర చికిత్స చేయించుకున్న వ్యక్తులు ఇప్పటి వరకు 3,85,030. out పేషంట్స్ 29,230 మంది ఇప్పటి వరకు వైద్యం తీసుకున్నారు. 1984 మంది ఇన్ పేషంట్లుగా వున్నారనే విషయం తమరితో మనవి చేసుకుంటున్నాను.

ఉ.11.10

ఆరోగ్యశ్రీ భీమా పథకం క్రింద క్యాంప్‌లో 2,303 హాస్పిటల్స్ పాల్గొన్నాయి. క్యాంప్‌లో పాల్గొన్న డాక్టర్స్, మెడికల్ సిబ్బంది సంఖ్య 10,577. ఆరోగ్యశ్రీ భీమా కార్యక్రమంలో క్రొత్తగా కొన్ని వ్యాధులను చేర్చడం జరిగింది. అందులో భాగంగా ఊపిరితిత్తులకు, కాలేయానికి, చిన్న పిల్లలకు పుట్టుకతో వచ్చిన మాల్ ఫార్మేషన్స్, కాలిన గాయాలకు సత్వర శస్త్ర చికిత్సల ద్వారా మెరుగుపర్చడం మరియు పాలిట్రోమా శస్త్ర చికిత్సలను కూడా చేర్చడం జరిగింది. మెదడుకు సంబంధించిన వ్యాధులను, గుండెకు సంబంధించిన వ్యాధులను, కాన్సర్‌ను కూడా అదనంగా ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చి ప్రజలందరికీ ఉచితంగా రూ.2,00,000 వరకూ అయ్యే వైద్యాన్ని ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా దేశంలో ఎక్కడా లేనటువంటి పథకాన్ని గౌరవ వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ప్రవేశపెట్టడం జరిగింది. మన రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం విజయవంతంగా కొనసాగుతోందని తెలుసుకున్న వివిధ రాష్ట్రాలకు చెందిన మంత్రులూ, ముఖ్యమంత్రులూ కూడా ఇక్కడికి వచ్చి ఈ పథకాన్ని పరిశీలించి వారి వారి రాష్ట్రాలలో అమలు చేస్తున్న విషయాన్ని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ఇలాంటి మంచి పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా 108 నెంబరు గల ఆరోగ్యశ్రీ వాహనాన్ని కూడా ప్రవేశపెట్టడం జరిగింది. ఈ 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ సర్వీసెస్‌లో, గోల్డెన్ అవర్‌లో రోగుల ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందన్న విషయాన్ని సవినయంగా తెలియచేస్తున్నాను. ఇప్పటివరకు దాదాపు 23,000 నుండి 24,000 ప్రజల ప్రాణాలను ఈ అంబులెన్స్ ద్వారా కాపాడటం జరిగింది. 108 అంబులెన్స్‌కు అయ్యే ఖర్చులో 95 శాతం ప్రభుత్వమే భరిస్తోంది. అంతేగాక 104 అంబులెన్స్‌కు అయ్యే ఖర్చులో 95 శాతం కూడా ప్రభుత్వమే భరిస్తోంది. ప్రయివేట్ మేనేజ్‌మెంట్ కేవలం ఐదు శాతం సర్వీసెస్‌ని మాత్రమే అందచేస్తోంది. ఈ మూడు పథకాలనూ కూడా రాజీవ్ హెల్త్ మిషన్ అనే పథకం క్రింద ప్రవేశపెట్టి ప్రజలందరి ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా ఒక వినూత్న కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా దేశంలో ఎక్కడా లేని విధంగా గౌరవ వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ప్రవేశపెట్టినందుకు సభ్యులు కూడా మీ ద్వారా హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని దేశంలోని ప్రజలందరూ కూడా ప్రశంసిస్తున్నారనే విషయాన్ని కూడా సవినయంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎస్.శైలజానాథ్: అధ్యక్షా, ఒక అపూర్వ పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రియతమ రాజశేఖర రెడ్డి గార్కి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మెడికల్ సిస్టమ్‌లో సాధారణమైన వ్యాధులకు ప్రభుత్వం వైద్యం చేస్తుండేది. పేద ప్రజలకు గుండె జబ్బులు వస్తే, ఆ జబ్బుల గురించి బాధపడుతూ వారికి ఉన్న ఒక ఎకరమో, అర ఎకరమో పొలాన్ని అమ్ముకొని వైద్యం చేయించుకొనేవారు. అది కూడా లేని పేద ప్రజలు ఏమీ చేయలేక మంచంలోనే చనిపోయిన వారు కూడా ఉన్నారు. అటువంటి ప్రజల కష్టాలను చూసి, వాటిని రూపుమాపటానికి, వాటిని అరికట్టటానికి కంకణ ం కట్టుకున్నటువంటిది గౌరవ వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం. అందుకే పాలకులు

తత్వవేత్తలైనా అయి వుండాలి లేక తత్వవేత్తలు పాలకులైనా అయివుండాలని అంటారు. ఈ సూత్రం ఖచ్చితంగా వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారికి అన్వయించబడుతుంది. మనం చాలా ప్రభుత్వాల పాలన చూశాం . చాలా మంది చిన్నపిల్లలు కళ్లెదురుగా గుండె జబ్బులతో చనిపోవడం చూశాం . కన్నీరు కార్చాం. జాలి పడ్డాం . కాలిన గాయాలతో బాధపడి చనిపోయిన బాధితులను కూడా 50 శాతం చూశాం . గతంలో శరీరంలోని ఎక్కువభాగం కాలిపోయిన వారు హాస్పిటల్‌కు వస్తే డెత్ సర్టిఫికెట్ తయారుచేసే పరిస్థితులను కూడా చూశాం . వారి కన్నీరు తుడవడానికి వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు కంకణం కట్టుకున్నారు. ఈ పథకంలోని 272 ప్రొసీజర్లకు లక్షలాది రూపాయలు ఖర్చు అవుతాయని కూడా భయపడకుండా అమలు పరుస్తున్నారు. శాసనసభలోని దళిత సభ్యులు కూడా గుండె జబ్బులు వస్తే, రూ. 2,00,000 ఖర్చు పెట్టి గుండె ఆపరేషన్ చేయించుకోలేని వారున్నారు. పేద ప్రజలు కూడా అంత వ్యయాన్ని భరించలేరు. ఇటువంటి పరిస్థితులలో పేదలు హాస్పిటల్‌కు వెళ్లి కేవలం తెల్లకార్డు చూపించి వైద్య సదుపాయాన్ని పొందవచ్చు. రోగులు హాస్పిటల్‌లో అడ్మిట్ అయిన తదుపరి వారు డిశ్చార్జ్ అయ్యేవరకూ, వారు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా, వారి అవసరాలను తీరుస్తూ, వారికి సలహాలను అందిస్తూ ఈ పథకం కొనసాగుతోంది.

ఈ పథకంలో రెండు, మూడు సందేహాలను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడగాలనుకుంటున్నాను. ఈ సిస్టమ్‌లో అన్ని జిల్లాల నుంచి 73 హాస్పిటల్స్‌ను పొందుపరచారు. ఈ పథకంలో ఉన్న హాస్పిటల్స్‌లో కొన్ని ప్రభుత్వ టీచింగ్ హాస్పిటల్స్ కంటే పెట్టుబడిలో, వైశాల్యంలో, నైపుణ్యంలో ఎక్కువ ఉండవని నేను అనుకుంటున్నాను. ఈ విషయమై ప్రజలలో కూడా చాలా అపోహలు ఉన్నాయి. ఈ అపోహలకు ప్రభుత్వం ప్రతి నిముషం స్పందిస్తూనే ఉంది. అవకతవకలున్న హాస్పిటల్స్‌ను క్రాస్ చేసుకొని బ్లాక్ లిస్ట్‌లో పెడుతున్నారు. అయినప్పటికీ కూడా ప్రభుత్వ రంగంలో ఉన్నటువంటి టీచింగ్ హాస్పిటల్స్ అన్నింటినీ అదనంగా ఖర్చుపెట్టి బలోపేతం చేస్తున్నారు. ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసి ఈ కార్యక్రమం నిర్వహించినట్లయితే ప్రభుత్వానికీ, ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ప్రభుత్వం ఈ మధ్య యూజీసీ స్కేల్స్ ఇచ్చి టీచింగ్ హాస్పిటల్స్‌లో డాక్టర్లతో రోగులకు వైద్యం చేయించుకుంటోంది. ఉస్మానియా, గాంధీ లాంటి హాస్పిటల్స్‌లో స్టిపులేటెడ్ పనిగంటలలో డాక్టర్ల స్కిల్స్‌ను ఉపయోగించుకొని ప్రభుత్వ హాస్పిటల్స్‌ను పటిష్ఠం చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాకుండా ప్రభుత్వరంగంలోనే రాష్ట్రంలోని 5 లేక 6 ముఖ్య ప్రాంతాలలో పెట్టుబడి పెట్టి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్‌ని ప్రారంభిస్తే, భవిష్యత్తులో ప్రయివేట్ రంగం రోగుల అవసరాలను తీర్చలేకపోతే ఈ సూపర్‌స్పెషాలటీ హాస్పిటల్స్ ఉపయోగపడతాయి.

ఉ.11.20

అంతేకాకుండా ప్రభుత్వానికి ఇక్కడ ఒక చిన్న సూచన కూడా చేయదలచుకున్నాను. ఒక మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వ రంగాన్ని కూడా కార్పొరేట్ రంగానికి హెల్ప్‌ఫుల్‌గా పెట్టారు. కాకపోతే స్క్రీనింగు టెస్టులు కాని, confirmity tests గాని ఫ్రీగా చేయించుకుని బయటకు పోతున్న పరిస్థితి ఉంది. తద్వారా ప్రభుత్వ రంగానికి సాధారణ పేషెంట్లకు చేసే వైద్యం పట్ల కొంత వెసులుబాటు తగ్గుతోంది. కాబట్టి తత్సంబంధిత స్క్రీనింగు టెస్టులకు ఆ ఏజెన్సీలు డబ్బులు తిరిగి హాస్పిటల్స్‌కు చెల్లించే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, అంతేకాదు ఇంకొక సలహా. ఈ రాష్ట్రంలో 2 లక్షల 24 వేల కార్డులు ఉన్నాయి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 99 శాతం మందికి కార్డులు పంపిణీ చేయడమయింది. అందులో 1 కోటి 87 లక్షల కార్డులు వైట్ కార్డులుండగా, అందులో కేవలం 37 లక్షల మాత్రమే మిగిలిపోయి ఉన్నాయి. చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే లో ఇన్‌కమ్ గ్రూపులు కూడా ఉన్నాయి. వారు రెండు లక్షల రూ.లు వ్యయం

భరించే స్థితిలో ఉండరు. మంత్రివర్యుల్ని, ప్రభుత్వాన్ని నేను కోరేదేమిటంటే, అప్పటికప్పుడు ఆదాయం సమకూర్చుకునే లో ఇన్‌కమ్ గ్రూపులను కూడా ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చి, సదరు ప్రీమియాన్ని ప్రభుత్వమే కడితే బాగుంటుంది. అంతే కాదు, ఈ ప్రభుత్వంలో భాగస్వామిగా, కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా నాకొక బాధ ఉంటుంది. అదేమిటంటే, 108 అంబులెన్స్ చాలా tremendous work చేస్తున్న మాట వాస్తవం. నిజంగా, చేసిన పని చెప్పుకోకుండా పని చేసే లక్షణం ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉంది. ముఖ్యంగా మా ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారికే ఉంది. 108 పథకంలో 95 శాతం డబ్బును ఈ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తున్న మాట వాస్తవం. కాని 5 శాతం టెక్నికల్ సపోర్టు ఇస్తున్న సంస్థ ఇదంతా తామే చేస్తున్నామని చెప్పుకోవడం నిజంగా నాకు బాధగా ఉంటుంధి అధ్యక్షా. మనం చేసిన పనిని మనం చెప్పుకోవాలి. మనకు సహాయం చేసిన వారికి due share కూడా ఇవ్వవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ 108 సేవల్ని చూసే విభాగం ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం యొక్క పేరును ప్రముఖంగా వచ్చే విధంగా చూడవలసిందిగా కోరుకుంటున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వానికి ఇంకొక విన్నపం. It is a very great job. బహుశా, ఇంత కంటే గొప్ప పని ఎవరూ చేయరు. మేమంతా కూర్చొన్నప్పుడు అనుకుంటూ ఉంటాము. I am very proud of my Government. ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల గురించి చెప్పుకోవాలంటే ఒక రోజంతా పడుతుంది. అందులో ప్రధానమైన పథకం ఆరోగ్యశ్రీ. ఈ పథకాన్ని మరింతగా విస్తృతంగా ప్రజాబాహుళ్యంలోకి తీసుకుని పోవాలి. అనేక క్యాంపులు పెట్టారు. మూడు లక్షల పై లుకు మందిని స్క్రీనింగ్ చేశారు. ఆ లెక్కలన్నీ ఇక్కడ చూస్తున్నాము. I am appreciating their job. At the same time, దీనియొక్క importance ను, దీని యొక్క utility ని మారుమూల ప్రాంతాలకు కూడా తీసుకుని వెళ్లవలసిన అవసరం ఉంది. ఏదేమైనప్పటికీ, ప్రభుత్వ రంగాన్ని ప్యారలల్‌గా శక్తివంతంగా మార్చడం ద్వారా మాత్రమే భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమం చిరస్థాయిగా నిలిచిపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం, రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో అమలుపరుస్తున్న ఈ కార్యక్రమం *రస్థాయిగా ఈ భూమి మీద నిలిచి,* పది మందికి ఆదర్శంగా ఉంటుందని చెపుతూ, ఈ అవకాశం కల్పించినందుకు మీ అందరికీ ధన్యవాదాలు, మీకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి) : అధ్యక్షా, ఈ పథకం చాలా మంచిది. దీన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. ఎప్పటి నుండో దీర్ఘకాల వ్యాధులతో బాధ పడుతూ, డబ్బులు లేక చనిపోయే వారు అనేక మంది గతంలో ఉండేవారు. అయితే ఇప్పుడు ఈ పథకం ప్రవేశపెట్టడం వల్ల డబ్బు లేని వారికి మంచి వైద్యం అందుతుంది. అయితే నేను తమరి ద్వారా మంత్రిగారికి రెండు మూడు ప్రశ్నలు అడగదలచుకున్నాను. సెంట్రల్ గవర్నమెంట్ డబ్బుతో కాని, స్టేట్ గవర్నమెంట్ డబ్బుతో కాని ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఆ విధంగా నిర్వహిస్తున్న సమయయలో ప్రముఖ్య వైద్య నిపుణుల చేత రోగులను పరీక్షింప చేయడం లేదు. స్థానికంగా ఉండే చిన్న చిన్న వైద్యులతోనే *క్యాంపులు నిర్వహిస్తున్నారు. పైగా ఏజెన్సీ ప్రాంతంలో నివసించే గిరిజనులకు సాధారణంగా వచ్చే దీర్ఘకాల వ్యాధుల చికిత్సకు అవసరమయ్యే వైద్య పరికరాలు , ఇతర సదుపాయాలేవీ లేకుండానే మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. అటువంటప్పుడు గిరిజనులకు వచ్చే వ్యాధులను ఏ విధంగా గుర్తించి, చికిత్స చేయగల్గుతారు మెడికల్ క్యాంపుల్లో? అదే విధంగా మీరు ఏజెన్సీ ప్రాంతాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని మెడికల్ క్యాంపుల్ని ఇప్పటి వరకు నిర్వహించారు? సదరు మెడికల్ క్యాంపుల్లో ఎన్ని జబ్బుల్ని గుర్తించి,* ఎంత మందికి వైద్యం చేశారు?

రెండవది, 108 అంబులెన్స్ సర్వీసు ప్రారంభించారు. అది మంచి ప్రోగ్రామ్. ఫోను చేసిన వెంటనే 108 అంబులెన్స్ వచ్చి పేషెంటును తీసుకుని దగ్గరలో ఉన్న హాస్పిటల్‌లో జాయిన్ చేస్తున్నారు. అయితే ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండే హాస్పిటల్లో కొంత మంది వైద్య నిపుణులు ఉండరు. ఈ సమస్య ఇంత వరకు పరిష్కరింపబడలేదు. ప్రధానంగా ఏమిటంటే, ప్రధాన రోడ్డు నుండి లోపలకు 25,30 కి.మీ. దూరంలో కాలిబాటన వెళ్లవలసిన గ్రామాలు ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువగా ఉంటాయి. ఆ గ్రామాల ప్రజలకు ఎవరికైనా జబ్బు చేస్తే, ఆ పేషెంటు కిందకు రాలేడు. కింద ఉన్న డాక్టర్ ఆ కొండ ప్రాంతానికి వెళ్లలేడు. మైదాన ప్రాంతాల్లో అయితే 108 సర్వీసు ఉంది. వాళ్లు వచ్చి పేషెంట్లను హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లి, జాయిన్ చేస్తున్నారు. ఆ విధంగానే ఏజెన్సీలోని మారుమూల కొండ ప్రాంతాల్లో ఉండే పేషెంట్లను వెంటనే హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లి వైద్య సహాయం అందించడానికి ప్రభుత్వం ఏమైన హెలికాప్టర్ ఏర్పాటు వంటి సౌకర్యం కల్పిస్తుందా?

డా.ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వ దృష్టికి, మంత్రిగారి దృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకుని రాదలిచాను. ఆరోగ్యశ్రీ పథకం వల్ల కొంత మంది లబ్ది పొందతున్నారన్న మాట మాత్రం వాస్తవం. అదే విధంగా ఆరోగ్యశ్రీ పథకం అమల్లో కూడా కొన్ని ఇబ్బందికర పరిస్థితులున్నాయి. వాటిని పరిశీలించవలసిందిగా ఈ సందర్భంగా గౌ.ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మొన్ననే నా నియోజకవర్గంకు చెందిన శారద అనే ఒక అమ్మాయి పాపం కింద పడి, spinal injury అయితే నేనే పర్సనల్‌గా నిమ్స్ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి అడ్మిట్ చేసి, RMO ను కలిసి చెప్పాను. అయినా, ఆ అమ్మాయిని వెంటనే అడ్మిట్ చేసుకోకుండా, అక్కడే స్ట్రెచర్ మీద పడుకోబెట్టారు. ఆరోగ్యశ్రీ పథకం కాబట్టి, హాస్పిటల్‌లో అడ్మిట్ చేసుకోవాలంటే, అడ్మిషన్‌కు వాళ్లు ఒప్పుకోవాలి, లెటర్ ఇవ్వాలి. ఈ తతంగతమంతా అయ్యేసరికి నాలుగు రోజులు పట్టింది. అడ్మిట్ చేసుకుని వార్డులోకి తీసుకుని వెళ్లిన తర్వాత, అదే రోజు సాయంత్రం ఆ అమ్మాయి చనిపోయింది. అంటే ఆరోగ్యశ్రీ పథకం కింద సహాయం పొందడానికి ఎవరికి అర్హత ఉందో వాళ్లకు వెంటనే వైద్య సహాయం అందించేందుకు there should not be any delay in accepting the case and giving treatment to the patient. దాన్ని మీరు పరిశీలించవలసిన అవసరం ఉంది. దయచేసి ఏ పేషెంటు అయినా ఆరోగ్యశ్రీ కింద ఒకవేళ డైరక్టుగా ఒక పేదవాడు, పాపం తెలియని వాడు హాస్పిటల్‌కు వెళ్లినపుడు, అక్కడ వారికి గైడ్ చేసి, తక్షణమే వారికి కావలసిన మెడికల్ ట్రీట్‌మెంట్, సర్జికల్ ట్రీట్‌మెంట్ చేయాలి. రెండవది, అధ్యక్షా, మీరు కూడా డాక్టరే. మీకు తెలియంది కాదు. ఇందులో కేవలం సర్జికల్ ప్రొసీజర్స్ మాత్రమే మనం తీసుకోవడం జరిగింది. సాధారణంగా massive heart attack వస్తుంది. వచ్చినపుడు మొట్టమొదట వెంటనే సర్జరీ అయితే చేయాలి. కనీసం పేషెంటును స్టెబిలైజ్ చేయాలి. ఆ విధంగా పేషెంటును స్టెబిలైజ్ చేయాలంటే, ముందు మీరు అడ్మిట్ అవండి, స్టెబిలైజ్ అవడానికి పట్టే నాలుగైదు రోజుల ఖర్చును మీరు భరించండి అని చెపుతున్నారు. అదే కార్పొరేట్ హాస్పిటల్ అయితే ఆ ఖర్చులు మీకు తెలియంది కాదు మేడమ్. దాదాపు 40,50 వేల రూ.ల వరకు అడుగుతున్నారు. అంత డబ్బు ఎక్కడ నుండి తెచ్చి పెడతారు? అందుకోసమని ఎవరయితే సర్జికల్‌కు అనుకూలంగా ఉండి, acute cases గా ఎవరైతే అడ్మిట్ అవుతున్నారో, అటువంటి కేసులన్నింటిని తక్షణమే ఆరోగ్యశ్రీ పథకం కింద చేర్చుకుని ట్రీట్‌మెంట్ ఇవ్వాలి. దాన్ని ట్రీట్‌మెంట్‌లో ఒక భాగంగా చేర్చుకోవాలి. అంతేకాని మెడికల్ ట్రీట్‌మెంట్ ఖర్చులు మాత్రం మేము భరించమనే ఆసుపత్రుల విషయాన్ని పరిశీలించవలసిందిగా నేను మీ ద్వారా మనవి

చేసుకుంటున్నాను. ఎందుకంటే మెడికల్ ట్రీట్మెంట్ను కూడా ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చుకుంటేనే పథకం యొక్క ఉద్దేశ్యం నెరవేరుతుంది.

ఉ.11 .30

ప్రైమరీ హెల్త్ సెంటర్లలో గానీ, ఏరియా హాస్పిటల్స్లో గానీ, టీచింగ్ హాస్పిటల్స్లో గానీ మనకు ముగ్గురు మంత్రులు ఉన్నారు . మనం ఒకటి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది . హాస్పిటల్స్కోసం మనం కొన్ని వందల వేల కోట్లు ఖర్చుచేశాము . నేను మంత్రిగా ఉన్నపుడు రు . 1300 కోట్లు ఖర్చుచేసి ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేశాను . దానిని సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉంది . ఇంకొక విషయం ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవిచేస్తున్నాను . వారు ఏమి చేస్తారో తెలియదు, నాగర్ కర్నూలు ఏరియా హాస్పిటల్లో 16 మంది డాక్టర్ల స్ట్రెంగ్త్ కావలసి ఉంటే ప్రస్తుతం ఇద్దరు ఉన్నారు ఒకరు ఆర్ ఎం, మరొకరు డాక్టరు . ఒకాయన డ్యూటీ చేయాలి, మరొకతను ఒపి చేయాలి . నేను మంత్రిగారికి ఎన్నోసార్లు ఫోన్చేశాను . వెంటనే భర్తీ చేస్తామని చెప్పారు . అక్కడ యాజిటేషన్ అవుతున్నది . జిల్లా హెడ్క్వార్టర్స్ హాస్పిటల్స్లో ఎవరూ స్పెషలిస్టులు లేరు . స్పెషలిస్టులు లేని ఏరియా హాస్పిటల్ ఎట్లా నడుస్తుంది ? దీనిపై ప్రత్యేక శ్రద్ధ సారించడంతో పాటు, నేషనల్ ప్రోగ్రాములు , ప్రైమరీ హెల్త్ గురించి దానికి ఏ విధంగా ఉండాలో, అలాగే వివిధ జాతీయ కార్యక్రమాలు ఏ విధంగా ఇంప్లిమెంట్ చేయాలనేదానిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను . వేకెన్సీలను భర్తీ చేయవలసిన బాధ్యత కూడా మీమీద ఉంది . టీచింగ్ హాస్పిటల్స్లో మొత్తం డాక్టర్లు లేని పరిస్థితి ఉంది . వీటన్నింటికి ఏ ఆపరేషన్లు మన హాస్పిటల్స్లో చేయించవచ్చు అనే విషయం కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను . బైపాస్ సర్జరీకి ఉస్మానియా హాస్పిటల్లో ఎంత ఖర్చవుతుందంటే, డిస్పోజబుల్స్ కు రు . 25 వేలు అవుతుంది . ఈ విధానాన్ని క్రియేట్ చేసి బైపాస్ సర్జరీ కేసులు మన దగ్గర 50, 60 చేయించాము . తక్కువ ఖర్చుతో పేషెంట్ను కాపాడుకోడానికి, ఈ పేద పేషెంట్స్కు సౌకర్యం కలిగించడానికి అవకాశం ఉంది . దీనిని కూడా పరిశీలించాలని మనవిచేస్తున్నాను . క్యాన్సర్ ఉంది . ఇందులో కేవలం సర్జికల్ ఆంకాలజీ కి మాత్రమే పేమెంట్ జరుగుతోంది . మెడికల్ ఆంకాలజీకి ఆరోగ్యశ్రీలో లేదు . పాపం . కొత్తగా యాడ్ చేస్తే ధన్యవాదాలు . రేడియేషన్కు గానీ దీనికి గానీ చేయాల్సిన అవసరం ఉంది . ముఖ్యమంత్రిగారిని కోరేది బయటదేశాలలో హెల్త్ ఇన్స్యూరెన్స్ చూశాము . దానికి దీనికి ఎలాంటి పొంతన లేదు . ఇది కూడా పరిశీలించాల్సి ఉంది . హెల్త్ ఇన్స్యూరెన్స్ మీద – నేను గిరిజన ప్రాంతాలలో పడుకున్నాను . పాడేరులో వారం పది రోజులు ఉన్నాను . ఆదిలాబాద్ అడవులలో గిరిజనులు మలేరియాతో బాధపడుతుంటే పదిహేను రోజులు అక్కడే వున్నాను . వారికోసం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం లేదు . వారికోసం దోమల నివారణ చర్యలు ఎలాంటివి జరగడంలేదు . మంత్రిగారు ఖమ్మంజిల్లా నుండి వస్తారు, అక్కడ కూడా మలేరియాలో బాధపడుతున్న ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి . దయచేసి ఒక షెడ్యూలు ప్రకారం స్ప్రే ఆపరేషన్ దోమల నివారణకు చేయించండి . ప్రజారోగ్యాన్ని కాపాడండి . గాలికి వదిలివేయవద్దు అని కోరుతున్నాను . నేను విజ్ఞప్తి చేస్తున్నాను . ఈ విషయంలో నాకు ఒక డౌట్ ఉంది . ఈ స్టార్ హెల్త్ ఎలయిడ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ వారి హిస్టరీ పెద్దగా లేదు . దీని చరిత్ర సరిగా లేదు . ఇది లాంగ్స్టాండింగ్ సంస్థ కాదు . మీరు ఇచ్చిన నోటీసు చూస్తే మొదటి ఫేజులో మా జిల్లాను కలిపారు . అనంతపూర్, శ్రీకాకుళం జిల్లాలను కూడా కలిపారు . ఇందులో ఇంతవరకు పేమెంట్ జరిగింది మంత్రిగారు రు .46 .55 కోట్లు ప్రీమియం పేచేస్తే రు .74 .08 లక్షలు

, మరి పదిరోజులయితే ఈ పీరియడ్ ఐపోతుంది . దాదాపు రు . 30 కోట్లు అదనంగా పేమెంట్ జరిగింది కానీ ఇంత ధనం కేవలం ఇన్స్యూరెన్స్ కంపెనీలకు లాభం చేకూర్చేవిధంగా ఉంది. కార్పొరేట్ హాస్పిటల్స్‌కు కొన్ని రోగాలకు సరైనవిధంగా పేమెంట్ జరగడంలేదు, కొన్నింటికి అదనంగా పేమెంట్ జరుగుతోంది . దీనికి చట్టబద్ధంగా ఒక కమిటీవేసి ఏ డిసీజ్‌కు ఎంత పే చేయాలి, ఏ సర్జరీకి ఎంత పే చేయాలి అని ఖర్చుచేసేది న్యాయబద్ధంగా చేయండి . ఇది కార్పొరేట్ హాస్పిటల్స్‌కు, ఇన్స్యూరెన్స్ కంపెనీలకు ఉపయోగపడేవిధంగా ఉండవద్దు, రాష్ట్ర ప్రజానికానికి ఉపయోగపడేవిధంగా ఆరోగ్యశ్రీ ఉండాలని సవినయంగా మంత్రిగారితో మనవిచేస్తున్నాను . మంత్రిగారితో మనవి చేసేది డిలే చేయవద్దు . పేషెంట్ ఇమిడియట్‌గా వచ్చినపుడు, నా పేషింట్ నేను చెప్పి వచ్చిన తరువాత నాలుగు రోజులు కూడా ట్రీట్‌మెంట్ జరగలేదంటే, డిలే ప్రాణాలు తీస్తుంది . ఇటువంటి డిలే జరగకుండా చూడాల్సిన అవసరం ఉంది . దీనిని సులభతరం చేయాల్సిన అవసరం ఉందని మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎం . ఏ గఫూర్ ః మేడమ్ స్పీకర్, బడ్జెట్‌మీద మాట్లాడుతున్న సందర్భంలో ప్రభుత్వదృష్టికి తెచ్చాను . గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనలకు అనుగుణంగా ఈ ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారు . పేదవారు ఎటువంటి ప్రధానమైన జబ్బులు నయం చేసుకోలేరో అటువంటి వాటికి రిఫర్ చేయడానికి ఆరోగ్యశ్రీ ఇన్స్యూరెన్స్ పథకం ద్వారా ప్రారంభించామని చెప్పారు . బేసిక్‌గా మాకు అభ్యంతరం లేదు . ఈ ఆలోచనకు అభ్యంతరం లేదు . చేస్తున్న పనికి అభ్యంతరం ఉంది . ఎందుకంటే దేశంలో ఉండే జబ్బులలో అత్యధిక జబ్బులు నూటికి 90 శాతం ప్రజానీకానికి వచ్చే జబ్బులు ప్రైమరీ హెల్త్ సెంటర్ల లెవెల్లో పరిష్కారం అవుతాయి . వాటిని బలోపేతం చేయడానికి ఏ దేశంలో గానీ , ఏ ప్రభుత్వం గానీ ప్రజలకు సంబంధించిన ప్రాధమిక జబ్బులను అక్కడ నయం చేస్తారు . అక్కడ నయం చేయలేని జబ్బులు స్క్రీన్‌చేసి టీచింగ్ హాస్పిటల్స్ రిఫర్ చేయడం, మరొకచోటకు రిఫర్ చేస్తారు . సిస్టమ్యాటిక్‌గా ప్రైమరీ లెవెల్లో ఆరోగ్యం ధ్వంసం చేస్తున్నారు . పిహెచ్‌సిలు బలోపేతం చేయకుండా వాళ్లకు ఇచ్చే ఎలోకేషన్ తగ్గించి, ఈ బడ్జెట్‌లో రూరల్ హెల్త్‌కు రు . 100 కోట్లు కోత పెట్టి ఆరోగ్యశ్రీకి రు . 600 కోట్లు పెడతామని అంటున్నారు . ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ప్రాధమికంగా ప్రజానీకానికి అందుబాటులో ఉంటారు . జబ్బులు నయం చేయడం కోసం అది తక్షణ ప్రాధాన్యంగా పెట్టుకోండి . అత్యధిక ప్రజానీకం అక్కడ ఉన్నారు . డాక్టర్లను నియమించండి . గౌరవ రోశయ్యగారు , ఆర్థిక శాఖ మంత్రిగారు మేము మూడు వేలమందిని రిక్రూట్ చేశామని గతంలో చెప్పారు . చాలాచోట్ల డాక్టర్లు లేరు, ఖాళీలు వున్నా యి, పారా మెడికల్ స్టాఫ్ పోస్టులు ఖాళీగా వున్నాయి . గ్రామీణ ప్రాంతాలలో మందులకు పెడుతున్న డబ్బు చాలా తక్కువ . మందులు దొరకని పరిస్థితి ఉంది . ముందు దీనిని బలోపేతం చేయాల్సిన నైతిక బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . దాని నుండి మీరు తప్పుకుంటున్నారు . ముందు ఆ బాధ్యత నిర్వర్తించండి . ఇప్పుడు ఇన్స్యూరెన్స్ కంపెనీ వెనుక చరిత్ర నాకు తెలియదు స్టార్ హెల్త్ అండ్ ఎలయిడ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ వీరు ప్రజలకు ఎంత ఖర్చుచేశారు అనేది తరువాత సంగతి కానీ, ముందు వాళ్లకు రు . 66 కోట్లు ప్లస్ రు . 8 కోట్లు సర్వీస్ ట్యాక్స్ చెల్లించామని ప్రభుత్వం చెబుతున్నది . రెండవ దఫా క్రింద రు . 105 ప్లస్ రు . 13 కోట్లు చెల్లిస్తామని అంటుంది . అంటే వందల కోట్లు ఇన్స్యూరెన్స్ కంపెనీలకు ఇప్పటికే చెల్లిస్తున్నారు . మనకు టీచింగ్ హాస్పిటల్స్ ఉన్నాయి మనం సిస్టం స్ట్రెంగ్తెన్ చేసుకుంటే ఈ హాస్పిటల్స్‌లో ఇప్పుడు

చెబుతున్న జబ్బులలో  అత్యధి జబ్బులు నయం చేసుకోవచ్చు .  టీచింగ్ హాస్పిటల్స్ చేయలేని పనిలేదు .  మీరు కార్పొరేట్ హాస్పిటల్స్‌కు రిఫర్ చేస్తే అభ్యంతరం లేదు .  గవర్నమెంట్ సెక్టారును వీకెన్ చేస్తున్నారు, కార్పొరేట్ సెక్టారును బలోపేతం  చేస్తూ,, ప్రజా వ్యతిరేకమైన  పద్ధతి అవలంబిస్తున్నారు కాబట్టి రూరల్  హెల్త్ సర్వీసెస్‌ను మీరు  బలోపేతం  చేయించి ఎలోకేషన్ పెంచండి .  టీచింగ్ హాస్పిటల్స్‌ను  బలోపేతం చేయండి .  ఆ తరువాత మిగతా జబ్బులకు కార్పొరేట్ వైద్యం  అందించండి . అట్లా కాకుండా  పేదలకు అనారోగ్యం, కార్పొరేట్  హాస్పిటల్స్‌కు ఆరోగ్యం ఉండే పద్ధతులలో ఆరోగ్యశ్రీ కార్పోరేట్‌శ్రీగా  మార్చేదానికి  వ్యతిరేకిస్తున్నాము .  దయచేసి మంత్రిగారు క్లారిఫై చేయాలని కోరుతున్నాను .

ఉ.11.40

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు) :  అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో భాగంగా 108 వాహన సదుపాయాన్ని ఏర్పాటు చేయడమనేది చాలా మంచిది.  అత్యవసరమైన సందర్భాలలో, అంటే చనిపోయే పరిస్థితులలో వున్న పేషంట్ల ప్రాణాలను కాపాడడానికి 108 అంబులెన్స్ చాలా ఉపయోగపడుతుంది. కాని కొన్ని మారుమూల ప్రాంతాలు వున్నాయి.  ఆ ప్రాంతాలలో వాహనం వెళ్లాలంటే రహదారి సదుపాయాలు అవసరం .  అటువంటి ప్రాంతాలలో, అత్యవసరమైన పరిస్థితులలో కాని, మామూలు పరిస్థితులలో కాని, వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు కాబట్టి రహదారి సదుపాయాలు కావాలి.  గిరిజన ప్రాంతాలలో రహదారి సదుపాయాన్ని కల్పించేందుకు నిధులు మంజూరయ్యాయి కాని, వాటికి కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు వచ్చి టెండర్లలో పాల్గొనడం లేదు.  వీటికి గల కారణాలను అన్వేషించడానికి గాను ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ మినిస్టర్లు సంయుక్తంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, నిధులు మంజూరైనా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు ఎందుకు రావడంలేదనే విషయం మీద హెల్త్ మినిస్టర్ గారు చొరవ చూపుతారా లేదా అనే విషయాన్ని స్పష్టం చేయాలని కోరుతున్నాను.

మారుమూల ప్రాంతాలలో కాని, లేక గిరిజన ప్రాంతాలలో కాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు వున్నాయి.  రెండు సెంటర్లలోనూ ఎంబిబిఎస్ డాక్టర్ల్ వుంటున్నారు.  వీరూ జూనియర్లే, వారూ జూనియర్లే.  వీటిలో నిపుణులు ఎవరూ పని చేయడం లేదు.  పిహెచ్‌సి నుంచి రిఫర్ చేయబడిన పేషంట్లను సిహెచ్‌సికు తీసుకువస్తున్నారు.  అక్కడ వైద్యం చేసిన తరువాత అవసరమైతే కెజిహెచ్‌కు రిఫర్ చేస్తున్నారు. అక్కడ గ్రామాలలో వున్న పేషంట్లను 108 వాహనాలు పిహెచ్‌సిలకు, పిహెచ్‌సి ల నుంచి సిహెచ్‌సిలకు చేరవేస్తున్నాయి.  కాని  సిహెచ్‌సిల నుంచి కెజిహెచ్‌కు తరలించడంలో 108 సర్వీసులు అందుబాటులో లేవు. అందువల్ల గ్రామాల నుంచి పిహెచ్‌సిలకు కాని, పిహెచ్‌సిల నుంచి సిహెచ్‌సిల నుంచి కెజిహెచ్‌కు కాని పేషంట్లను తరలించే విధంగా 108 సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తారా లేదా అనేది చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అట్లాగే పిహెచ్‌సి, సిహెచ్‌సి లలో పనిచేసే డాక్టర్లను పై చదువుల నిమిత్తం ప్రభుత్వం పంపిస్తోంది. అటువంటి వారిని డెప్యుటేషన్ మీద పంపించడం వల్ల అక్కడ పోస్టులు ఖాళీగా వుంటున్నాయి.  కాని రిక్రూట్‌మెంట్ చేసేటపుడు ఆ పోస్టులు ఖాళీగా లేకపోవడం వల్ల అవి భర్తీ కావడం లేదు.  ఆ కారణంగా కూడా ఆ పోస్టులను భర్తీ చేసే అవకాశం లేకుండా పోతోంది.  అందుచేత డెప్యుటేషన్ మీద కాకుండా వారిని రిలీవ్ చేసే విధంగా హెల్త్ మినిస్టర్ గారు ఆలోచించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

తరువాత ప్రభుత్వం కొన్ని పిహెచ్‌సిలను మంజూరు చేసింది. వాటిలో ఒక డాక్టరు, ఒక అటెండరు వుంటున్నారు తప్ప స్టాఫ్ నర్స్ పోస్టులు భర్తీ చేయడం లేదు. అవి ఖాళీగా వుంటున్నాయి. కొన్ని పిహెచ్‌సిలలో డాక్టరు పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ విధంగా డాక్టర్లు లేకుండా ఆరోగ్యశ్రీ పథకం కావచ్చు, మరొక పథకం కావచ్చు, గ్రామాల నుంచి పేషంట్లను తీసుకెళ్లి ఆసుపత్రులలో పడేస్తారు కాని వైద్యం చేయడానికి డాక్టర్లు కావాలి కదా. అనుభవం వున్న డాక్టర్లు కూడా వుండాలి కదా.

దీనికి సంబంధించి ఏజన్సీ ప్రాంతాలలో వుండే సిహెచ్‌సిలను 100 పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేసినట్లయితే స్పెషలిస్ట్ డాక్టర్లు రావడానికి అవకాశం వుంటుంది. అందుకు అవసరమైన చర్యలను హెల్త్ మినిస్టర్ గారు తీసుకుంటారా లేదా అనేది చెప్పాలని కోరుతున్నాను.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి, డాక్టర్లు పై చదువులకు వెళ్లేటపుడు డెప్యుటేషన్ మీద వెళ్లే విధంగా కాకుండా రిలీవ్ చేసినట్లయితే పోస్టులు ఖాళీగా వుంటాయి, ఆ తరువాత రిక్రూట్‌మెంట్ చేసుకోవడానికి అవకాశం వుంటుంది. స్టాఫ్ క్వార్టర్స్‌ను నిర్మించాలి. మారుమూల ప్రాంతాలలో ఆసుపత్రులు కట్టారు కాని అక్కడ సిబ్బంది వుండడానికి క్వార్టర్లు లేవు. అందుచేత పట్టణ ప్రాంతాలలో సిబ్బంది నివాసం వుండి, అక్కడ నుంచి ఆ పల్లె ప్రాంతానికి అప్ అండ్ డౌన్ చేస్తున్నారు కాబట్టి ఈ లోగా అత్యవసరమైనపుడు పేషంట్లకు వైద్య సదుపాయం అందడం లేదు. ఈ అంశాల మీద మంత్రి గారు చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎస్.చంద్రశేఖర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు శైలజానాధ్‌గారు మాట్లాడుతూ గవర్నమెంట్ ఆసుపత్రులను స్ట్రెంగ్దెన్ చేయాలని, ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో కూడా పెట్టి ఆపరేషన్లను చేయాలని చాలా చక్కటి సలహాలను ఇవ్వడం జరిగింది. గవర్నమెంట్‌కు ఏమీ అభ్యంతరం లేదు. ఈ ఇన్‌సూరెన్స్ పథకంలో ప్రైవేటు, గవర్నమెంట్ ఆసుపత్రులు కూడా పార్టిసిపేట్ చేస్తున్నాయి. ప్రశ్న ఎక్కడ ఉత్పన్నమవుతున్నదంటే, స్పెషలిస్ట్‌లకు కొంత కొరత వున్న విషయం మనకందరికీ తెలుసు. కొరత వున్న చోట్ల గవర్నమెంట్ హాస్పిటల్స్ ఇన్‌సూరెన్స్ కార్యక్రమాలలో పార్టిసిపేట్ చేస్తున్నాయి.

అదే కాకుండా, ఇటీవల ముఖ్యమంత్రి గారు టీచింగ్ హాస్పిటల్స్‌ను స్ట్రెంగ్దెన్ చేయడానికి యుజిసి స్కేల్స్‌ను ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. అదే కాకుండా రిటైర్డ్ ప్రొఫెసర్లకు రు.40000 కన్‌సాలిడేటెడ్ పే మీద రిక్రూట్‌మెంట్ ఇవ్వడం, కొన్ని హాస్పిటల్స్‌కు సెమీ అటానమస్ హోదా ఇవ్వడం ద్వారా అఖిల భారత స్థాయిలో ప్రొఫెసర్లు, అసోసియేటెడ్ ప్రొఫెసర్లు, మంచి ఫాకల్టీలను తెప్పించి మంచి వైద్యం చేయడానికి శాయశక్తులా కృషి చేస్తున్నాము. అదే కాకుండా లబ్దిదారులు అందరూ చాలా పేదవారు, 84 శాతం మంది కవర్ అవుతున్న విషయం కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆపరేషన్లు చేయించుకునే వారిలో 75 శాతం మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసిల వారున్నారు. అదే కాకుండా దేముడు గారు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాలలో 108 గురించి చెప్పారు. చాలా మంచిగా పనిచేస్తున్న విషయాన్ని చెబుతూనే కొన్ని ప్రాంతాలకు వాహనం వెళ్లడం లేదని అన్నారు.

25 కిలోమీటర్ల దూరంలో ఎక్కడైనా ప్రమాదం జరిగి వుంటే, ఇమ్మీడియట్‌గా చికిత్సను చేసేందుకు ఈ ఆరోగ్యశ్రీ 108 వాహనం వుంది. వారి ప్రాణాలను ముందు రక్షించిన తరువాత ఫర్దర్‌గా ఎక్కడికైనా తీసుకెళ్లే అవకాశం వుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత ఈ 108 వాహనాన్ని ప్రవేశపెట్టడం వల్ల చాలా మంది ప్రాణాలను రక్షించడం జరిగింది. ప్రస్తుతం 500 వాహనాలు తిరుగుతున్నాయి, ఇంకొక 500 వాహనాలను రానున్న కాలంలో ప్రవేశపెట్టి మొత్తం 1000 వాహనాలను చేయబోతున్నాము. అందువల్ల ఇంకా ఎక్కువ మంది ప్రాణాలను రక్షించడానికి అవకాశం వుంటుంది. హెలికాప్టర్‌ను అరేంజ్ చేయాలని సూచించారు. అటువంటిది ఏమీ వుండదు. ట్రైబల్ వెల్ఫేర్ వారు రిమోట్ ఏరియా డవలప్‌మెంట్ చేస్తున్నారు, కమ్యూనికేషన్స్, ఇవన్నీ కూడా అందులో వస్తాయి.
ఉ.11.50

అదేకాకుండా 104 ద్వారా ఫిక్స్‌డ్ డే సర్వీస్ కూడా రానున్న కాలానికి అన్ని గ్రామాలకు ఎక్కడయితే పి.హెచ్.సి లేదో, మూడున్నర కి.మీ పిహెచ్‌సికి దూరం ఉన్న ప్రతీ గ్రామానికి 104 ఇక్కడ రాజశేఖరరెడ్డిగారు ప్రవేశపెడుతున్నారు. దీనితో ప్రతీ ఒక్క గ్రామానికి ఒక ఫిక్స్‌డ్ డే ఇచ్చి అన్ని రకాల జబ్బులకు ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది. 104 ద్వారా హెల్త్‌కి సంబంధించిన సమాచారం ఏదయినా కూడా టెలి మెడిసిన్ అడ్వైజ్ ఉచితంగా ఇచ్చే సౌకర్యం ఉంది. అంతేకాకుండా గౌరవసభ్యులు జనార్ధరెడ్డిగారు ఒక విషయం చెప్పారు. మొట్టమొదటిసారిగా వారు, ఈ ఆరోగ్యశ్రీ కార్యక్రమం చాలా మంచిదని అన్నారు. చాలా సంతోషం. కాకపోతే, వారు స్పైనల్ ఇంజ్యూరీతో ఉన్న శారదను తమ నియోజకవర్గం నుండి తీసుకువచ్చినప్పుడు ట్రీట్‌మెంట్ జరగలేదన్నారు. అది వాస్తవం కాదు. ఈ ఇన్సూరెన్స్ కంపెనీ పంపించిన ప్రీ ఆథరైజేషన్ ప్రతిపాదనలు ట్రస్ట్ డాక్టర్ పరిశీలించి నెట్‌వర్క్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయడానికి ఆమోదం తె లుపుతారు. నెట్ వర్క్ హాస్పటల్ నుండి రిక్విజిషన్ అందిన 12 గంటలలోపే ప్రీ అథరైజేషన్ పరిస్థితి అంతా పూర్తవుతాయి . అదే కాకుండా, ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే ఫోన్ ద్వారా అది చేసే ఆస్కారం ఉందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

మేడం డెప్యూటీ స్పీకర్ః సెకండ్ 304ని వాయిదా వేస్తున్నాను. సబ్సిడీ రేటుపై పామోలిన్ ఆయిల్ మరియు కందిపప్పు పంపిణీ విధానంపై ముఖ్యమంత్రిగారు ప్రకటన చేస్తారు.

( అంతరాయం )

అసలు సిగ్నిటరీస్‌కే ఇవ్వాలి. అయినా కూడా మీకు అవకాశం ఇచ్చాను. మరీ అన్నింటికీ లేచి నిలబడే పద్ధతి పెట్టుకున్నారు. డిమాండ్స్‌లో మాట్లాడండి. ఇప్పుడే పేర్లు ఇవ్వండి.

## వివరణలు

## 1. సబ్సిడీ ధరకు పామోలిన్ ఆయిల్ మరియు కందిపప్పు పంపిణీ విధానం గురించి

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః నిత్యావసర వస్తువులైన పామోలిన్ ఆయిల్ మరియు కందిపప్పు ధరలు ఎక్కువగా పెరిగి సాధారణ ప్రజలకు ఇబ్బంది కలుగుచున్నది ప్రస్తుత మార్కెట్‌లో పామోలిన్ ఆయిల్ ధర లీటరు 1కి రు.68 మరియు కందిపప్పు రు.40 వరకూ ఉన్నవి.

తెల్లకార్డు దారుల సౌకర్యం కొరకు మరియు వారి ఆర్థిక భారమును కొంత వరకూ తగ్గించుట రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతగా భావించి, పేద కుటుంబాలకు కొంత ఊరట కల్పించాలనే సత్‌సంకల్పంతో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 1 లీటరు పామోలిన్ ఆయిల్‌ను రు.60 చొప్పున మరియు 1 కిలో కందిపప్పు రు.35 చొప్పున పంపిణీ చేయుటకు నిర్ణయించడమైనది. దీని వల్ల పేదవారికి పామోలిన్ ఆయిల్‌పై లీటరు 1కి రు.8 మరియు కందిపప్పుపై కిలో 1కి రు.5 చొప్పున లాభం కలుగుతుంది.

ప్రస్తుత రేటు ప్రకారం పామొలిన్ ఆయిల్‌పై నెలకు రు.14.82 కోట రూపాయలు (సం.నికి రు.177.84 కోట్లు) మరియు కందిపప్పుపై నెలకు రు.9.26 కోట్లు (సంనికి రు.111.12 కోట్లు) సబ్సిడీ అవుతుందని అంచనా వేయడమైనది మరియు సబ్సిడీ ఇంకనూ పెరగవచ్చును. ప్రస్తుత అంచనాల ప్రకారంపై రెండు నిత్యావసర వస్తువుల సరఫరాకు సుమారు రు.289 కోట్లు ప్రభుత్వం భరిస్తుంది.

పామొలిన్ ఆయిల్ మరియు కందిపప్పు 2008 మే నెల నుండి చౌక దుకాణాల ద్వారా 1.80 కోట్ల తెల్ల కార్డుదారుల కుటుంబాలకు పైన తెల్పిన సబ్సిడీ ధరపై సరఫరా చేయబడును.

( తెలుగు దేశంపార్టీ నుండి క్లారిఫికేష న్స్‌కి అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతూ అంతరాయం )

మేడం డెప్యూటీ స్పీకర్‌: క్లారిఫికేషన్ స్టేట్‌మెంట్ మీద ఉండదు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: కొత్త పుస్తకంలో 338వ పేజీలో ఉంది. “A Statement, may be made by a Minister on a matter of public importance with the consent of the Speaker, but no question shall be asked at the time the statement is made.”ప్రజలకు మేలు చేస్తున్నాము. నిత్యావసర రేట్లు తగ్గించాము. దీని మీద క్లారిఫికేషన్ అవసరం లేదు. తరువాతది తెలుగుదేశం పార్టీ వారు స్టేట్‌మెంట్ మూడు రోజుల నుండి అడుగుతున్నారు. వారికి సంబంధించిందే. వారి ఎం.ఎల్‌ఏగారికి సంబంధించినదే. హోమ్ మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇస్తారు.

( అంతరాయం )

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, నర్సీపట్టణం ......

( అంతరాయం )

శ్రీ డి. నరేంద్రకుమార్: మా అభిప్రాయం చెబుతాము. ఈ సభలో గతంలో కూడా ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడు దాని మీద క్లారిఫికేషన్ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా ట్రెడీషన్స్. కాబట్టి ఈ రోజు ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. దాని మీద ఏమీ మాట్లాడవద్దు, వినండి అనడం కరెక్ట్ కాదు. ధరల పెరుగులతో సామాన్య ప్రజలు అల్లాడుతున్నారు. అటువంటప్పుడు దీని మీద సక్రమంగా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తాము. ఇంకా ఏ విధంగా పేదవారికి సహాయం చేసే అవకాశం ఉందో చెబుతాము. గతంలో అటువంటి సాంప్రదాయాలు ఉన్నాయి. దీని మీద మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. ముఖ్యమంత్రిగారి ప్రకటన మీద మాట్లాడతాము.

( అంతరాయం )

మేడం డెప్యూటీ స్పీకర్‌: సివిల్ సప్లైస్ డిమాండ్ వచ్చినప్పుడు మాట్లాడండి.

( అంతరాయం )

రూల్ ఒక్కసారి చూడండి. డిమాండ్స్ వచ్చినప్పుడు మాట్లాడండి. వారు రూల్ చదివారు కదా. 119వ పేజీ చదివారు. రూల్ చూసి మాట్లాడండి. ఇప్పుడు హోమ్ మినిస్టర్ స్టేట్‌మెంట్ అయిన తరువాత అవకాశం ఇస్తాను. మధ్యలో మంత్రిగారిని కూర్చోమంటారా. మీకు అవకాశం లేదు. రూల్ ప్రకారంగా లేదు. మరీ అడుగుతున్నారు కాబట్టి స్టేట్‌మెంట్ తరువాత ఇస్తాను. కూర్చోండి. రూల్ చూడండి.

## 2. నర్సీపట్నం ఎం.ఎల్.ఎ., శ్రీ సిహెచ్ అయ్యన్న పాత్రుడు (టిడిపి) ఆయన సహచరులు మంత్రి బొత్సా సత్యనారాయణగారి కాన్వాయిని అడ్డుకొనగా వారిని ప్రక్కకు తొలగించుట గురించి

శ్రీ కె. జానారెడ్డి: నర్సీపట్టణం తహశీల్దార్ కార్యాలయం వద్ద 24.2.2008 తేదీన 10.00 గంటల ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాణిజ్య పన్నుల శాఖ మంత్రి శ్రీ కొణతాల రామకృష్ణ, నర్సీపట్నం శాసనసభ నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఏ శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు, విశాఖపట్నం డిసిసి ప్రెసిడెంట్, పరవాడ శాసనసభ నెయాజకవర్గం నుండి ఎంఎల్ఏ శ్రీ గండి బాబ్జి , విశాఖపట్నం జడ్‌పి ఛైయిర్‌పర్సన్ శ్రీ గొర్లి రామమూర్తి నాయుడు, విశాఖపట్నంజిల్లా జాయింట్ కలెక్టర్ 3వ దశ ఇందిరమ్మ గృహ నిర్మాణ కమిటి అవగాహన కార్యమ్రానికి హాజరైనారు. లబ్ధిదారులు ఇందిరమ్మ గృహనిర్మాణ కమిటి సభ్యులు ( షుమారు 100 మంది) ఇతర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరైనారు. సమావేశ సందర్భంగా నర్సిపట్నం శాసనసభ నియోజకవర్గం ఎంఎల్ఏ శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు, అర్హులైన ప్రయోజనదారులకు పెండింగ్‌లో ఉన్న పించన్ల గురించి, మాకవారిపాలెం మండలంలో ప్రతిపాదిత బాక్సైట్ రిఫైనరీ వల్ల భూమిని కోల్పోతున్న వారికి ఈప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ గురించి ప్రశ్నించారు. నర్సీపట్నం ఎంఎల్ఏ గౌరవ మంత్రి గారి అనుచరుల మధ్య వేదికపైన వాదోపవాదాలు జరిగాయి. గౌరవ మంత్రిగారు జోక్యం చేసుకొని నర్సీపట్నం ఎంఎల్ఏ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఐతే, నర్సీపట్నం ఎంఎల్ఏ సమాధానంతో సంతృప్తి చెందక, వేదిక నుండి బయటకు వెళ్లి తమ అనుచరులతో నినాదాలు ఇచ్చారు. తహసీల్దారు కార్యాలయంలో చర్చలు జరపడానికి గౌరవ మంత్రిగారు ప్రతిపాదించినప్పటికీ, ఎంఎల్ఏ నిరాకరించారు. ఆయన తన అనుచరులతో మంత్రిగారి కాన్వాయిను అడ్డుకున్నారు. మంత్రిగారి కాన్వాయికి దారి ఇవ్వవలసిందిగా ఎంఎల్ఏను పోలీసులు పదే పదే కోరిన పిదప, మంత్రిగారి కాన్వాయి వెళ్లడానికి, దారి ఇవ్వడానికి వీలుగా ఎంఎల్ఏ ఆయన అనుచరులను పక్కకు తొలగించవలసి వచ్చింది. అటు పిమ్మట,నర్సీపట్నం నియోజకవర్గం ఎంఎల్ఏ తన అనుచరులతో కొంతమంది పోలీసు అధికారులు హద్దుమీరి ప్రవర్తించారని ఆరోపిస్తూ, అందుకు నిరసనగా సమావేశ ప్రదేశంలో తన అనుచరులతో బైటాయించారు. శ్రీ కె.ఆర్. టాటా, ఐపిఎస్., ఎ.ఎస్.పి, నర్సీపట్నం బందోబస్తుకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. పోలీసులు దురుసుగా ప్రవర్తించలేదు. అటు పిమ్మట ఎంఎల్ఏ ఆయన అనుచరులు అక్కడి నుండి వెళ్లిపోయి సాయంత్రం ఈ సంఘటనకు నిరసనగా 25.2..2008 తేదీన నర్సీపట్నం బంద్‌కు పిలుపునిచ్చారు.

**మ. 12.00**

శ్రీ కె.కళా వెంకట రావు: మేడమ్, హోమ్ మినిస్టర్ గారి స్టేట్‌మెంట్‌పైన మాట్లాడమంటే ఏం మాట్లాడతాం? అక్కడ జరిగిన వాస్తవ విషయాల గురించి అందులో ఏమాత్రం చెప్పలేదు. ఇదేదో ఆవు కథలాగా వుంది. ఈ ప్రభుత్వం ఇందిరమ్మ సంబరాలు మూడవ విడత సందర్భంగా నర్సీపట్నం డివిజన్‌లో సభ పెట్టారు. ఇందిరమ్మ సంబరాలు దేనికి అధ్యక్షా? గ్రామాల్లో వున్న అర్హులైన వారికి పింఛన్లు, ఇళ్లు ఇవ్వడానికి. అలాంటి సంబరాలు జరుపుకున్నప్పుడు అనర్హులకిచ్చారు. అర్హులైన వారు దాదాపు మూడువేల మంది వున్నా వాళ్లకు అవి అందలేదు. వాళ్లు అర్హులైన వారు అవునా కాదా అన్న విషయాన్ని ఎంక్వయిరీ చేసి ఏమైనా చేయాలి తప్ప వీళ్లు చేసిన కార్యాక్రమమేమిటి? రాజ్యాంగం యొక్క 74, 76 అమెండ్‌మెంట్ల యొక్క స్పిరిట్‌కు వ్యతిరేకంగా ఈ మూడవ విడత ఇందిరమ్మ సంబరాల్లో అందరూ ఆ పార్టీ(తెలుగుదేశం )కి సంబంధించిన సర్పంచులే కాబట్టి సక్రమంగా గ్రామసభ జరుపుకొని ఆమోదించి పంపించిన అర్హులైన వారి పేర్లను ఇన్‌ఛార్జ్ మంత్రి మార్చాల్సిన అవసరమేమొచ్చింది? అలాంటప్పుడు ఆ స్పిరిట్‌కు అర్థమేముంది? మేం అధికారంలోకి రాగానే ఇమ్మీడియట్‌గా పెట్టే మొదటి సంతకం స్థానిక సంస్థలకు అధికారాలివ్వడానికి సంబంధించినదే అని చెప్పి మీరు అధికారంలోకి వచ్చారు. గ్రామ సభ ఆమోదం పొంది గ్రామ సభ కమిటీ ఇచ్చిన అర్హుల జాబితాను కూడా మీరు ఆమోదించరు. పోనీ మీరు మీటింగులు పెట్టుకొని సంబరాలు జరిపేటప్పుడు ప్రజాప్రతినిధి అయ్యన్న పాత్రుడు గారు మూడు వేలమంది అర్హులైన వారి పేర్లిచ్చినప్పుడు వాటిని ఎంక్వయిరీ చేసి అయినా వారు అర్హులవునో కాదో తేల్చాల్సింది. ఇక్కడివారయితే ఆయనను కొట్టరని పక్కనున్న యలమంచిలి నుంచి పోలీసులను తీసుకొచ్చి man handle చేయిస్తే ఎవరితో చెప్పుకోవాలి? ఎమ్మెల్యేకే ఈవిధంగా జరిగినప్పుడు ప్రజలు ఎవరిదగ్గరకెళ్లాలి? ఎవరితో చెప్పుకోవాలి? ఇదేమైనా నియంతృత్వ ప్రభుత్వమా? ఏమి జరుగుతోందక్కడ ? ఎ‌ఎస్‌పి ఆధ్వర్యంలో బందోబస్తు జరుగుతోందని చెప్పారు. ఆ ఎ ఎస్‌పి గారు గొడవంతా అయిపోయిన తరువాతనే కనిపించారు. పోనీ మంత్రిగారైనా న్యాయం చేస్తారా అనుకుంటే ఆయన గొడవ జరుగుతున్నంత సేపూకార్లోనే దిగకుండాకూర్చొని ఎమ్మెల్యేను కాలర్‌పట్టుకొని కొడుతున్నా ఏ మాత్రం పట్టించుకోకుండా వున్నారు. పోనీ ఆ తరువాతైనాఎమ్మెల్యేను పట్టించుకున్న పరిస్థితి లేదు. ఎమ్మెల్యే పరిస్థితే ఈవిధంగా వుంటే సామాన్య ప్రజల్ని ఎవరు పట్టించుకుంటారు? వాళ్లేవిధంగా జీవిస్తారు? వీటన్నిటికీ జవాబులుండాలి. కాని ప్రశ్నకు ఎదురు ప్రశ్నలు వేయడం కాదు. ఒక ఎమ్మెల్యేకే ఆవిధంగా జరిగితే ఇక ప్రజలు ఎవరితో చెప్పుకోవాలి? అక్కడ పార్వతీపురంలో ఇంకో మంత్రిగారేమో చచ్చేవరకు తరుముతామంటారు. అక్కడ ఆదిలాబాదులో అయితే జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ రమేశ్ గారు గిరిజనులకు న్యాయం జరగడం లేదని చెపితే ఆయనపై కూడా man handle చేసిన పరిస్థితి వుంది. మనం ఏమైనా పార్లమెంటరీ డెమోక్రటిక్ సిస్టంలో వున్నామా లేక ఇదేమైనా డిక్టేటర్‌షిప్ రాజ్యమా? ఒక ఎమ్మెల్యేను ఒక సిఐ కాలర్ పట్టుకొని కొడితే ఇక మేం ఎట్లా ఇక్కడుంటాం మేడమ్? ఏవిధంగా మేం ప్రజలకు జవాబుదారీ అవుతాం? మూడవ విడతలో ఈవిధంగా అన్యాయం చేస్తున్నారని శ్రీకాకుళం జిల్లాలోని సర్పంచులు కోర్టుకెళ్లి 67 స్టే ఆర్డర్లు తెచ్చుకున్నారు. చట్టానికి వ్యతిరేకంగా వున్నాయని హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను ఒక్కటైనా ఈ ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేసిందా? అలాంటి ప్రభుత్వంలో ప్రజలు వచ్చి నేరుగా మంత్రి గారిని కలవడానికి పోతే ఎమ్మెల్యే చొక్కా కాలరు పట్టుకొని ఒక సిఐ కొట్టారంటే ఇదేమైనా నరరూప రాక్షసుల పాలనా? లేక నియంతృత్వ ప్రభుత్వమా? ఇది ప్రజాస్వామ్య రాజ్యమా? లేకపోలీసు రాజ్యమా? స్థానిక నర్సీపట్నం ఎస్‌ఐతో కాకుండా యలమంచిలి నుంచి సిఐని తీసుకొచ్చియాక్షన్ చేసినందుకు మీరు ఎవరి మీద చర్య తీసుకుంటారు? నర్సీపట్నం ఎస్‌ఐ మీదనా లేక యలమంచిలి సిఐ మీదనా? ఈ విషయంలో ప్రభుత్వానికి ఒక నిబద్ధత లేక ఒక నిఘంటువు లేక ఒక పద్ధతి ఏమైనా వుందా? ప్రజాస్వామ్యంలో ఒక ఎమ్మెల్యే యొక్క హక్కులను కాలరాయడం, అదీ నాలుగైదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి, ఒకసారి మంత్రిగా పని చేసిన వ్యక్తి పట్ల

ఈవిధంగా జరిగితే ఆయన తన హక్కులకు జరిగిన భంగాన్ని దృష్టిలో పెట్టుకొని రాజీనామా చేసి నాలుగైదు రోజుల నుండి ఈ హౌస్‌కే రావటం లేదు. సంఘటన జరిగిన నాలుగైదు రోజుల తరువాత ప్రభుత్వం ఇవ్వాళ హౌస్‌లో స్టేట్‌మెంట్ ఇస్తున్నదంటే ప్రభుత్వానికి ఈ విషయంలో వున్న నిబద్ధత ఏమిటో తెలుస్తున్నది. ఆయన విషయంలో ఎమ్మెల్యేలు సపోర్ట్ చేసిన వారందరిపై కూడా ఈ హోం మినిస్టర్ గారు చర్యలు తీసుకుంటారా లేక ఆ జిల్లా ఎమ్మెల్యేలందరిపైనా పోలీసు యాక్షన్ చేయిస్తారా లేక ఈ అంశాన్ని లేవనెత్తినందుకు మొత్తం ప్రధాన ప్రతిపక్షం పార్టీ వారందరిపైన కూడా చర్యలు తీసుకుంటారా? ఏమిటో ఈ ప్రభుత్వం యొక్క ధోరణి మాకు ఏమీ అర్థం కావటం లేదు. ఏమైనా ఇక్కడుండే మన తోటి శాసనసభ్యునికి జరిగిన అవమానకర పరిస్థితుల దృష్ట్యా ఆయన రాజీనామా చేసి నాలుగైదు రోజులుగా సభకే రాకుండా వున్న పరిస్థితుల్లో తిరిగి ఆయన ఈ సభకు వచ్చేందుకు వీలుగా ఈ ప్రభుత్వం పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని, ఆయన తిరిగి ఈ శాసనసభకు హాజరయ్యేలా చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్: అధ్యక్షా, ఇందిరమ్మ పథకం క్రింద అర్హులైన వారందిరికీ పెన్షన్లు, ఇళ్లు ఇస్తున్నామంటున్నారు. అది కూడా శాచురేషన్ కాన్‌సెప్ట్ మాది అంటున్నారు. అంటే ఆ పథకం క్రింద ఎవరూ మిగలకుండా చేస్తున్నామంటున్నారు. అయ్యన్నపాత్రుడు గారికి ఈ ఇందిరమ్మ కార్యక్రమం క్రింద అర్హులైన వారికి పింఛన్లు, ఇళ్లు రాలేదని చెబుతూ గ్రామ సభ ద్వారా ఆమోదం పొందిన లిస్టు పట్టుకొని పోయి వాళ్లు అర్హులైనవారో కాదో ఎంక్వయిరీ చేసిన తరువాత అర్హులని తేలితే వాళ్లకు కూడా ఇవ్వాలని కోరటానికి అక్కడికెళ్లారు. ఆయనపై పోలీసులు చేయిచేసుకోవడం జరిగింది. అయ్యన్నపాత్రుడు గారు ఒక బజారు వ్యక్తి కాదు. బాధ్యతాయుతమైన ఒక ప్రజాప్రతినిధి.నాలుగైదు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా, ఒకసారి ఎమ్‌పీగా పని చేసిన వ్యక్తి.

**ము.**12.10

(అధికార పార్టీ సభ్యులు టివి గురించి ప్రస్తావించారు.) నేను టి.వి. చూడలేదు. కిరణ్‌కుమార్‌రెడ్డి గారు టివి చూసి వుంటారు. అయ్యన్నపాత్రుడుగారు కొంతమందిని తీసుకుని పోయి, అయ్యా వీళ్లు genuine , వీళ్లకు పెన్షన్లు ఇవ్వండని అడిగిన సందర్భంగా, గౌరవ మంత్రిగారు ఎవరైనా కావచ్చు, అప్పుడు కూర్చుని ఆ ఇష్యూను సెటిల్ చేయడం అంత కష్టమైన పనా మేడమ్? ఆవిధంగా మాట్లాడి, వాళ్లు అర్హులా కాదా, ఒక వారం రోజుల టైము ఇవ్వండి, వారం రోజుల్లో వెరిఫై చేసి ఫైనలైజ్ చేస్తామని చెప్పి, వాళ్లను satisfy చేయవచ్చు నిజంగా మీకు ఇచ్చే ఉద్దేశ్యం వుంటే. మీరు ఆవిధంగా చేయకపోవడంతో అయ్యన్నపాత్రడుగారు నిరసన తెలుపుతూ మంత్రిగారి కాన్వాయ్‌కు అడ్డంగా కూర్చున్నారు. మీరు అరెస్టు చేయవచ్చు ఎందుకంటే ఆయన కాన్వాయ్‌కు అడ్డంగా కూర్చున్నారని, లేకపోతే కొట్టారని చెప్పి క్రిమినల్ కేసు పెట్టి జైలులో పెట్టండి. ఆయన పోలీసులను కొట్టాడు, అయినా మేము దయతలచి ఆయన్ను వదలి పెడుతున్నామనే పద్ధతిలో మీరు మాట్లాడుతున్నారు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

ఆయన పోలీసులను manhandle చేసినట్లుగా మీ స్టేటుమెంటులో లేదండీ. నిజంగా అలా జరిగివుంటే మీ ప్రభుత్వం ఎందుకు చెప్పలేకపోతోంది? మీ గవర్నమెంటు చెప్పని విషయాలను మీరు సృష్టిస్తే ఎలా నమ్మాలి? మీరు ఇచ్చిన స్టేటుమెంటులో కాన్వాయ్‌కు అడ్డంగా కూర్చున్నారని మాత్రమే చెప్పారు.

(ఈ దశలో మంత్రి శ్రీ బొత్సా సత్యనారాయణ మాట్లాడుతూ – స్టేటుమెంటు మాదే, ఈ – టి.వి. మాది కాదు అని అన్నారు.)

ఈ–టి.వి. ఎవరిదైతే నాకెందుకు సార్ . గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో లేరు. సార్, మీ రాజ్యం ఎలా నడుస్తోందంటే, నేను మొన్న స్పీకర్‌గారి పోడియం వద్దకు వెళ్లి కూర్చోవలసి వచ్చింది, ఒక శాసనసభ్యునిగా నా హక్కుల రక్షణ కోసం నేను పోడయం వద్ద కూర్చున్నాను. కర్నూలులో ఒక కార్పోరేటరు ఒక ఫంక్షన్‌లో అధికారులు వెంటనే రాలేదని రిజైన్ చేస్తానని బెదిరిస్తే, గవర్నమెంటు బెదిరిపోయి, నిజాయితీపరుడైన, hard working అయిన దళిత ఆఫీసర్‌ను ఆగమేఘాల మీద ట్రాన్స్‌ఫర్ చేశారే, ఒక ఎమ్మెల్యే రిజైన్ చేస్తే కనీసం ఆయనను పిలిచి మాట్లాడడానికి మీకు చేత కావడం లేదంటే ఇదేమి గవర్నమెంట్ అధ్యక్షా? ఒక నిజాయితీ పరుడైన ఆఫీసరుతో కనీసం ఏమి జరిగిందో తెలుసుకోవడానికి ఎంక్వైరీ చేయించే ఓపిక కూడా మీకు లేదు. మీ కార్పోరేటరుకు ఒక న్యాయం, ఇక్కడ సభ్యునిగా వున్న ఎమ్మెల్యేకు ఒక న్యాయమా? ఎంత చేతగాని విధంగా, ఎంత నిస్సిగ్గుగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందో చూడండి . మీరు ఉదయం నుంచి రాత్రి వరకు మాట్లాడతారు, మీ ప్రోగ్రాముల గురించి చెప్పుకోవడానికి మీకు సమయం సరిపోవడం లేదని అంటారు. ఎందుకండీ అంత భయపడతారు? నిజంగా మీరు అన్ని ప్రోగ్రాములు చేసి వుంటే, after all ఒక పెన్షన్ అడిగితే దాని మీద ఇంత ఘర్షణ చేయాలా? ఒక శాసనసభ్యుని అవమానపరచి, లాక్కునిపోయి ఈవిధంగా చేయడం దురదృష్టకరం . ఆరోజు మీరు ఏమన్నారు, రాజమండ్రిలో అక్కడ వున్న వాళ్లు ఒక దళిత అధికారిని పని చేయకుండా చేస్తున్నారని అన్నారు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

అయ్యా, మీరు ఏమి మాట్లాడినా సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాం . మీ జాతకాలు ప్రజలు చూస్తున్నారు. రాజమండ్రిలో ఆరోజు అక్కడ వున్న కమిషనర్‌ను సమర్థిస్తూ, ఒక దళిత ఆఫీసరును పని చేయకుండా చేశారన్నారు. ఈరోజు కర్నూలులో ఒక కమిషనర్, నిజాయితీపరుడైన ఒక దళిత ఆఫీసర్‌ను పనిచేయనీయకుండా చేస్తున్నారు. మీరు మీ రాజకీయ స్వప్రయోజనాల కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ప్రతిపక్ష శాసనసభ్యులను అవమానపరుస్తున్నారు, మేము దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం . ఒకవేళ మినిష్టర్‌గారు చెప్పేది కరెక్టయితే, ఈరోజు శాసనసభకు ఆ మెంబర్‌ను పిలిచి మాట్లాడవలసివుండె. ఈ గవర్నమెంటు మీద మాకు నమ్మకం లేదు మేడమ్ . ఈ గవర్నమెంటు ప్రతిపక్షాన్ని అణచివేయడమే కార్యక్రమంగా పెట్టుకుంది. అయ్యన్నపాత్రుడిగారి విషయంలో మీరు ఒక సీనియర్ ఆఫీసరును పంపించి, అసలు ఏమి జరిగిందో ఎంక్వైరీ చేయించి, ఎవరైతే పోలీసు ఆఫీసర్స్ శాసనసభ్యుని పట్ల దౌర్జన్యంగా వ్యవహరించారో, వాళ్లను సస్పెండ్ చేయించే పద్ధతిలో హౌస్‌లో స్పీకర్‌గారు హామీ ఇవ్వాలి. ఆవిధంగా సభ్యుల హక్కులు కాపాడాలని, అయ్యన్నపాత్రుడిగారిని పిలిపించి మాట్లాడి ఏమి జరిగిందో తెలుసుకుని , బాధ్యులైన వారి మీద తగు చర్యలు తీసుకోవాలని స్పీకర్‌గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, మూడో విడత ఇందిరమ్మ కార్యక్రమానికి నేను కూడా ఆరోజు వెళ్లవలసివుండె. ఎందుకంటె ఆరోజు జరుగుతున్న కార్యక్రమం నా నియోజకవర్గంలో కొంత, అయ్యన్నపాత్రుడిగారి నియోజకవర్గంలో కొంత జరిగింది. అనివార్య కారణాల వల్ల నేను కార్యక్రమానికి వెళ్లలేకపోయాను. మా యంపిపి గారు వెళ్లారు. ఆరోజు జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం మేడమ్ స్పీకర్‌గారూ . మా జిల్లా మంత్రిగారు చాలా సౌమ్యులు, అతనికి జిల్లాలో చాలా మంచి పేరుంది. పెన్షన్స్‌కు సంబంధించి, బాక్సైట్ గనుల

గురించి అడిగితే సరైన సమాధానం రాకపోవడంతో అందరూ అక్కడ బైఠాయించడం, తర్వాత లోకల్ పోలీసులు గాకుండా బయట నుంచి వచ్చిన పోలీసులు దౌర్జన్యం చేశారని, చాలా ఇబ్బందులు పెట్టారని మా యంపిపి గారు నాకు చెప్పారు. ఆవిధంగా గొడవ, తోపులాట జరిగిందన్నారు. అయ్యన్నపాత్రుడుగారు చాలా సార్లు శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. ఆయన మంత్రిగా కూడా పని చేశారు. అంతటి వ్యక్తికి అక్కడ అవమానం జరిగితే ఆ డివిజనులో మొత్తం బంద్ కూడా చేశారు . మంత్రిగారు, అయ్యన్నపాత్రుడుగారు చాలా అన్యోన్యంగా వుంటారు, ఎప్పుడూ కలిసే వుంటారు, ఇంతవరకు వారిద్దరు గొడవ పడినట్లు నేను చూడ లేదు. అటువంటి సీనియర్ మెంబర్ నే ఆవిధమైన ఇబ్బందికి గురి చేశారని అక్కడ వున్న జనం కూడా చెప్పడం జరిగింది. ఆవిధంగా ఇబ్బంది పెట్టిన వాళ్ల మీద ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు. అందుకే ఆయన రాజీనామా చేశారు. అంత సీనియర్ మెంబర్‌కే అటువంటి సంఘనటన జరిగితే ఇక మాలాంటి జూనియర్స్‌కు ఏవిధమైన రక్షణ ఉంటుందో తమరే ఆలోచించాలి మేడమ్ స్పీకర్‌గారు. ఏదేమైనా సరే, గౌరవసభ్యున్ని మీ ఛేంబర్‌కు పిలిపించి, ఆయనతో మరొకసారి మాట్లాడి, హౌస్‌కు వచ్చేలా చేస్తారని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మేడమ్, నేను శాసనసభ్యునిగా ఈ శాసనసభకు వచ్చిన తర్వాత ఒక నాలుగు సంవత్సరాలుగా సాధ్యమైనంతవరకు అభివృద్ధి విషయంలో అన్ని పార్టీలతో కలిసి పని చేయడం కోసం నా నియోజకవర్గంలో ప్రయత్నం చేశాను. నారాయణగూడ దగ్గర డిస్టిలరీస్‌కు చెందిన ఆరు ఎకరాల భూమిని అమ్మాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తే, నేను శాసనసభ్యుడిని అయిన పదిహేడు రోజులకే హైకోర్టుకెళ్లి స్టే తెచ్చాను. ఆ తర్వాత ఇదే శాసనసభలో ఆ స్థలం గురించి శాసనసభ్యులందరూ మాట్లాడారు, స్వర్గీయ పి.జనార్థన్‌రెడ్డిగారు కూడా మాట్లాడారు. తర్వాత అందరి డిమాండ్ మేరకు దాన్ని పార్కుగా చేయడానికి ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. ఆ స్థలానికి సంబంధించి కోర్టుకు వెళ్లడం, అసెంబ్లీలో మాట్లాడం, చివరకు జీ.ఓ. తెచ్చేంత వరకు దగ్గర వుండి నేను పని చేసిన తర్వాత, ముఖ్యమంత్రిగారు పార్కు ప్రారంభోత్సవానికి వచ్చారు. ఆరోజు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభోత్సవం ఉంటే నాకు ఉదయం 11 గంటలకు దాని గురించి చెప్పారు. ప్రారంభోత్సవ సమయంలో కనీసం నన్ను లోపలకు రానీయలేదు, పోలీసులను పెట్టి అడ్డుకున్నారు మేడమ్. నన్ను బయటే పెట్టారు. ఆరోజు ముఖ్యమంత్రిగారు బలవంతంగా, నియంతృత్వ విధానాలతో మా నియోజకవర్గంలో జరిగే పార్కు ప్రారంభోత్సవానికి నన్ను రానీయకుండా అడ్డుకోవడమన్నది ఈ ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందని మనవి చేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నిన్న నేను ఒక విషయం మీద సభలో మాట్లాడితే, ముఖ్యమంత్రిగారు – బుద్ధి ఉందా అని నన్ను అనడం జరిగింది. వాళ్లతో బుద్ధి చెప్పించుకోవలసిన ఖర్మ నాకేమి పట్టలేదు. మరి ఈరోజు మంత్రులే నేను మాట్లాడుతుంటే అడ్డుతగులుతున్నారు, వాళ్లు ఆవిధంగా అడ్డుతగులుతుంటే ఏమనాలి?

శ్రీ యన్ . కిరణ్‌కుమార్ రెడ్డి : మంత్రిగారు ఒక స్పెసిఫిక్ ఇన్‌స్టాన్స్ మీద స్టేటుమెంటు ఇచ్చారు. దానిపై క్లారిఫికేషన్స్ కావాలంటే మాట్లాడండి, మాకు అభ్యంతరం లేదు. గఫూర్‌గారికి బాధ వున్నా, కిషన్ రెడ్డిగారికి బాధ వున్నా ఆ పర్టిక్యులర్ ఇన్‌స్టాన్సెస్ మీద కావాలంటే ఒక స్టేటుమెంటు సంబంధిత మంత్రిగారి నుంచి ఇప్పిస్తాం . అయ్యన్నపాత్రుడిగారి విషయానికి సంబంధించి ఏవైనా క్లారిఫికేషన్స్ వుంటే అడగండి,

లేదంటే let us get into another business. ఒక్కొక్కరు ఒక్కొక్క చరిత్ర చెబితే ఎలా? Let us go according to the Agenda.
మ. 12.20

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, కిరణ్‌కుమార్ రెడ్డి గారు చీఫ్ విప్. ఒక శాసనసభ్యుడి పై పోలుసీలు వ్యవహించిన తీరుకు బాధపడి ఆయన రాజీనామా చేస్తే ఈ ప్రభుత్వం ఇప్పటివరకూ ఆయనను పిలిచి మాట్లాడలేదు. నిన్న టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన 16 మంది శాసనసభ్యులు రాజీనామాలు చేస్తే ఆ విషయం గురించి ఆలోచించడం లేదు. గౌరవశాసనసభ్యుడు ఆయన హక్కులకు ఉల్లంఘన జరిగిదని రాజీనామా చేశాడు. శాసనసభ్యుల హక్కులను, గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత ఈ శాసనసభ మీద, స్పీకర్ గారి మీద ఉంది. మా బాధలు ఇక్కడ చెప్పుకోకపోతే ఎక్కడ చెప్పుకుంటాము? బయట రోడ్ల మీద చెప్పుకుంటామా? చీఫ్ విప్ గారు మీకు బాధ కలిగితే అప్పుడు తెలుస్తుంది.

అధ్యక్షా, అయ్యన్నపాత్రుడు గారిని స్పీకర్ గారు పిలిచి మాట్లాడాలని, ఎవరైతే ఆయన మీద దాడి చేశారో ఆ అధికారుల పై ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ ఏది అనుకుంటే అది చేస్తుంది, మిగతా శాసనసభ్యులకు ఏ అధికారం ఉండడం లేదని బయట అనుకుంటున్నారు. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానికసంస్థలకు అధికారాలిస్తామని అన్నారు. ఈరోజు జరుగుతున్నది ఏమిటి? మేము ప్రజలు గెలిపిస్తే ఇక్కడికి వచ్చాము. ఎవరి దయాదాక్షిణ్యాల మీద ఇక్కడికి రాలేదు. ఇందిరమ్మ కమిటీలు వేశారు, ఎవరిని నామినేట్ చేశారు? మేము ఈ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములము కాకూడదా? మేము ఈ ప్రభుత్వానికి సహకరించడం లేదా? స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులను పక్కన పెట్టి పరిపాలనను కొనసాగించడం అంటే ఎంతవరకూ న్యాయమని అడుగుతున్నాను. ఇంత పచ్చిగా ఏ ప్రభుత్వం వ్యవహరించలేదు. ఈ విషయమై ఆలోచించాలి. అనేక జిల్లాలలో గెలిచిన సర్పంచులను పక్కన పెట్టి ఓడిపోయిన సర్పంచులను ఛైర్మన్లను చేస్తున్నారు. స్థానిక సంస్థల గురించి రాజీవ్ గాంధి గారు ఇదే చెప్పారా? పథకాలకు ఇందిరమ్మ పేరు పెట్టారు, అన్నింటికీ రాజీవ్ గాంధి స్ఫూర్తి అంటారు. రాజీవ్‌గాంధి గారి స్ఫూర్తికి విరుద్ధంగా ఈ పథకాలు అమలుచేస్తున్నారు. ఒక శాసనసభ్యుడు ఆయన నియోజకవర్గంలో జరిగిన అక్రమాల గురించి గొంతు ఎత్తితే ఆయనను పోలీసులతో కొట్టిస్తున్నారు, ఆయనను పక్కకు నెట్టించడం, ఆయన బట్టలు చింపించడం ఇవా మీరు చేసేది? రాజీవ్ గాంధి, సోనియా గాంధి నాకు స్ఫూర్తి, అని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. చాలా సంతోషం మేము కాదనడం లేదు. కాని, రాజీవ్ గాంధి గారి ఆలోచన విధానాలకు విరుద్ధంగా ఇందిరమ్మ కమిటీల పేరుమీద శాసనసభ్యులను అవమానపరుస్తుంటే మేము ఏమీ మాట్లాడకూడదా? మేము కూర్చోవాలా? మా హక్కుల గురించి, రాజ్యాంగం గురించి, చట్టాల గురించి, నియమాల గురించి మాట్లాడవద్దా? మీరు స్థానిక పోలీసులు ఏమి చెయ్యలేరని పక్క ప్రాంతాల నుండి పోలీసులను తీసుకొచ్చి కొట్టిస్తున్నారు. వారు శాసనసభ్యులను నెడితే ఈ ప్రభుత్వం ఏమి పట్టించుకోదు. ఆ పోలీసు అధికారుల మీద ఖచ్చితంగా చర్య తీసుకోవాలి. మీరు శాసనసభ్యుడిని పిలిచి, మాట్లాడి ఈ చర్చకు సంబంధించి ఒక నిర్ణయం తీసుకొని, ఆయనకు తెలియజేసి, ఆ శాసనసభ్యుడిని ఒప్పించి ఈ సభకు పిలిపించవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. జోగులు(పాలకొండ): అధ్యక్షా, నేను ఈ విషయం మాట్లాడబోయే ముందు గౌరవ మంత్రి గారికి ఒక సంఘటనను గుర్తు చేస్తున్నాను. మంత్రి గారు టీవీ చూడనని చెబుతున్నారు. ఈ సంఘటన జరిగి పది నెలలు అవుతుంది. బొత్సా సత్యనారాయణ గారు శ్రీకాకుళంలో రెవ్యూ చేస్తున్నప్పుడు ఐ.ఏ.ఎస్

ఆఫీసర్స్, ప్రెస్ అందరూ ఉంటూండగానే నా పై ఎం.ఎల్.ఏ పై కొండ్రు మురళి గారు దాడి చేశారు. ఆ సంఘటనను ఆయన చూసారు. అన్నీ టీవిలలో, పేపర్లలో వచ్చింది. దానిపై ఈ ప్రభుత్వం ఏమి చేసింది? మంత్రి గారికి ఆ సంఘటన గురించి బాగా తెలుసు. దీనికి సంబంధించిన క్లిప్పింగ్స్ స్పీకర్ గారికి కూడా ఇచ్చాను. ఆ క్లిప్పింగ్స్, ఇప్పటి క్లిప్పింగ్స్ చూడమని కోరుతున్నాను. ఆ క్లిప్పింగ్స్ చూసి తగిన చర్య తీసుకోమని కోరుతున్నాను. ఒక ఎం.ఎల్.ఏ పై జరిగిన దాడి విషయం ఇక్కడికి వచ్చింది. నేను ఇచ్చిన క్లిప్పింగ్స్ స్పీకర్ గారు చూడలేదు. ఏది ఏమైనా ఎం.ఎల్.ఏలకు భద్రత కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ చెంగల వెంకట్రావు(పాయకరావుపేట): అధ్యక్షా, మా జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులైన శ్రీ అయ్యన్నపాత్రుడు గారు అయిదుసార్లు ఎం.ఎల్.ఏగా ఎన్నికైయ్యారు, ఆయన నాలుగు సార్లు మినిస్టర్‌గా పనిచేశారు. పెన్షన్స్, ఇళ్ల మంజూరు విషయంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికీ ఇస్తామని ప్రభుత్వం చెబుతుంది. నర్సీపట్నంలో వెయ్యి మందికి ఎలిజిబిలిటీ ఉన్నా వారికి ఇవ్వడం లేదని డి.డి.ఆర్.సి సమావేశంలో, జిల్లా కలెక్టర్‌కి అనేకసార్లు మొరపెట్టుకున్నారు. ఆయన ఆ అప్లికేషన్స్ స్వయంగా ముఖ్యమంత్రి గారి దగ్గరకు తీసుకెళ్లి ఇచ్చారు. వెయ్యి మందిలో 960 మంది అర్హులని నిర్థారించారు. అయినప్పటికీ ఇవ్వాల్టి వరకూ పెన్షన్స్ ఇవ్వలేదు. మంత్రి గారు ఎంక్వయిరీ లేకుండా వేములపూడిలో డైరెక్ట్‌గా 140 మందికి పెన్షన్స్ ఇచ్చారా లేదా అని అడుగుతున్నాను. ఎలిజిబుల్ క్యాండిడేట్స్‌కి న్యాయం చెయ్యమని అయ్యన్నపాత్రుడు గారు ఆరోజు మంత్రి గారిని అడిగారు. బాక్సైట్ గురించి ఎన్నో రోజుల నుండి అక్కడున్న వారు ఉద్యమాలు చేస్తున్నారు. రైతులు ఏ విధంగా ఆందోళన చెందుతున్నారో మంత్రి గారు చెప్పాలి. ఎకరానికి మినిస్టర్ గారు ఒక రేటు చెబుతున్నారు, కలెక్టర్ గారు మరొక రేటు, కార్యకర్తలు ఇంకొక రేటు చెబుతున్నారు. నర్సీపట్నంలో బాక్సైట్ త్రవ్వకాల గురించి మీటింగ్ పెట్టినప్పుడు శాసనసభ్యులందరూ హాజరవ్వాలి. ఆ విధంగా కాకుండా ఎక్కడో అనకాపల్లిలో రాత్రి మీటింగ్ పెట్టుకుంటే ఎట్లా? ప్రెస్‌లో కుడా వచ్చింది. ఈ విధంగా ఉంటే శాసనసభ్యులని ఏ విధంగా గౌరవించినట్లు? ఈ రెండు విషయాల మీద జవాబు చెప్పాలని మంత్రి గారిని అడుగుతున్నాను. మేము అధికారంలో ఉన్నాము, మేము ఏమి చేసినా చెల్లుతుంది అనుకుంటే తప్పు. ప్రజాసమస్యల కోసం ప్రజాప్రతినిధిగా విధిలేని పరిస్థితులలో ఆయన కారు ముందు బైఠాయించారు. మంత్రి గారు ఆయనతో మాట్లాడి సమస్యను పరిష్కారం చెయ్యాలి. పోలీసుల ఆయన కాలర్ పట్టుకొని నెట్టివేయడం చాలా దురదృష్టకరం.

మ.12.30

ఆ సంఘటనే కాదు. ఈ సభలో సభ్యులైన శ్రీ జోగులును శ్రీకాకుళం జిల్లా సమీక్షా సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు దాడిచేసి కొడితే, ఆ శాసనసభ్యునికి ఈ ప్రభుత్వం బహుమానంగా 12 ఎకరాలు ఇచ్చింది. నేను ఆ విషయాలలోకి లోతుగా వెళ్లదలచుకోలేదు. దళిత శాసనసభ్యురాలైన శ్రీమతి లలితకుమారిని నెట్టివేస్తే ఆమె సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కాళ్లు పట్టుకొని బతిమాలుడుతున్న సంఘటనలు టీవీల్లో ప్రసారమవుతుంటే ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలంతా కళ్ల నీళ్లు పెట్టుకున్నారు.

మేడం డిప్యూటీ స్పీకర్ః మీరు స్టేట్‌మెంట్‌మీద మాట్లాడుతున్నారా, డిమాండ్ మీద మాట్లాడుతున్నారా?

శ్రీ చెంగల వెంకటరావు: అధ్యక్షా, శాసనసభ్యులమీద ఈ విధమైన దాడులు జరుగుతుంటే, అరాచకాలు చేస్తుంటే ఈ సభ ఎక్కడికి పోతుందో నాకు అర్థం కావడంలేదు. దళితుడనైన నామీద కేసులు పెట్టారు. నా అనుచరులు 50 మంది మీద మర్డర్ కేసులతో పాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం క్రింద కేసులు పెట్టారు. అదే మేం ఫిర్యాదు చేస్తే ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంకింద కేసులు పెట్టడంలేదే? మేం ప్రతిపక్ష శాసనసభ్యులుగా సభలో గట్టిగా ప్రశ్నిస్తున్నామని, మమ్మల్ని భయపెట్టి నిరోధించడానికి ఈ విధంగా చేయడం చాలా బాధాకరం. ప్రజాస్వామ్యంలో ఇటువంటివాటిని ప్రోత్సహిస్తుంటే, దౌర్జన్యాలను, అరాచకాలను ప్రోత్సహిస్తుంటే ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? ఏదేమైనా నేను స్పష్టంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. శాసనసభ్యులమీద ఇటువంటి సంఘటనలకు కారకులైన పోలీసులమీద తప్పకుండా చర్యలు తీసుకోవాలి.

ఇక రెండో విషయం. ఈ సంఘటనకు కారకులైన మంత్రిగారు జరిగిన సంఘటనకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కోరుతున్నాను. క్షమాపణలు చెబితే వారికే గౌరవంగా, హుందాతనంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మాకు బలం ఉంది కాబట్టి మేం చేసింది చెల్లుతుందని అనుకుంటున్నారు. రాష్ట్రం మొత్తంమీద ఇప్పటికి తెలుగుదేశం పార్టీకి చెందిన 125 మంది కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారు. పదిహేను వేల మంది కార్యకర్తలమీద కేసులు పెట్టారు. మామీద, మా కార్యకర్తలమీద కేసులు పెడుతున్నారు. ఈ సందర్భంగా ఒక విషయాన్ని స్పష్టం చేయదలచుకున్నాను. అల్లూరి సీతారామరాజు చనిపోతూ ఒక మాట చెప్పారు. ఒక అల్లూరి సీతారామరాజు చనిపోతే వంద మంది సీతారామరాజులు పుడతారని చెప్పారు. అలాగే ఒక తెలుగుదేశం కార్యకర్త మీద కేసు పెడితే వంద మంది తెలుగుదేశం కార్యకర్తలు పుడతారు. భారతదేశంలాంటి ప్రజాస్వామ్య దేశంలో ఇందిరాగాంధీగారు ఎమర్జెన్సీ విధించి పుట్టగతులు లేకుండా పోయారు. ఇవాళ ఈ ఫాసిస్టు ముఖ్యమంత్రి ఉన్న ఈ ప్రభుత్వానికి కూడా రోజులు దగ్గరపడ్డాయి. ప్రజలు కూడా ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాను.

శ్రీ పి.విశ్వరూప్(ముమ్మిడివరం): అధ్యక్షా, రాష్ట్రంలో జరుగుతున్న ఇందిరమ్మ అవగాహనా సదస్సులను తెలుగుదేశం పార్టీవారు రాజకీయం చేయడం చాలా శోచనీయం. ఇవాళ శాసనసభలో ఏ సమస్య మీద చర్చ జరుగుతున్నది? కేవలం నర్సీపట్నం శాసనసభ్యుల మీద జరిగిన సంఘటన మీద ఇప్పుడు చర్చిస్తున్నాం. శ్రీ జోగులు గారు, వెంకటరావుగారు అందరూ శాసనసభ్యులమీద దాడి జరిగినట్లు మాట్లాడుతుంటే నాకు తెలియక అడుగుతున్నాను. పాయకరావుపేట శాసనసభ్యులు గతంలో హుస్సేన్ సాగర్‌లో దూకడానికి ఎవరు కారణం? ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొనవచ్చు.

శాసనసభ్యుడు తన నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలుంటే సంబంధిత గౌరవ మంత్రి పరిష్కరించకపోతే ఆ సమస్యను గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లవచ్చు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పారు. ఏమైనా పనులు కావాల్సి వస్తే అనగా నియోజకవర్గంలో ఇళ్లు కావాలన్నా నా దృష్టికి తీసుకరండని ముఖ్య మంత్రిగారు ఈ సభలో స్పష్టంగా చెప్పిన తరువాత కూడా కేవలం సభలను భగ్నం చేయాలనే ఉద్దేశంతో, కావాలనే గొడవలు సృష్టించడంకోసం శాసనసభ్యులు ప్రవర్తిస్తే ఏమి ప్రయోజనం? ఎక్కడ పడితే అక్కడ అభివృద్ధి కావాలని, పెన్షన్లు కావాలని, ఇండ్లు కావాలని వస్తే, అడిగే విధంగా అడగకుండా, రాజకీయ దృష్టితో సభను తప్పుదోవ పట్టించడానికి ప్రతిపక్ష శాసనసభ్యులు ప్రయత్నాలు చేస్తుండడాన్ని నేను

ఖండిస్తున్నాను. మా జిల్లాలో కూడా జరుగుతున్న సభల్లో ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు అదే విధంగా సభను ఏదో ఒక విధంగా అడ్డుకోవాలని చూడడం తప్ప వారికి వేరే ఉద్దేశం లేదు.

(శ్రీ బొత్స సత్యనారాయణ నుంచి అంతరాయం)

ఆరోజు కేవలం కాంగ్రెస్ పార్టీ చేస్తు న్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరో ఉద్దేశం వారికి లేదని మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎ.శ్రీదేవి (అసిఫాబాద్): అధ్యక్షా, జీవో నంబరు 67 ప్రకారం ఆదిలాబాద్‌లో ఇందిరమ్మ శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ రమేష్ రాథోడ్‌గారు, మేం అనర్హులైనవారి పేర్లు ఎంపికచేశారని అడిగితే, అప్పుడు కాంగ్రెస్ నాయకులు అసభ్యకరంగా మాట్లాడడం జరిగింది. ఆ సమయంలో వేదికపైన ఉన్న పెద్దలందరూ అనగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్‌తో బాటు జిల్లా మంత్రి శ్రీ వినోద్ గారు కూడా ఆ సభలో ఉన్నారు. వారి సమక్షంలోనే అర్హులకు ఎందుకు అన్యాయం చేశారని అడిగితే గిరిజన తెగకు చెందిన ఆదిలాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ అయిన శ్రీ రమేష్ రాథోడ్‌గారి పైన దాడిచేసి వారి చొక్కాచింపి దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. అర్హులకు న్యాయం చేయాలని అడిగితే, దళితులపైన, గిరిజనులపైన దాడి చేయడం అన్యాయం, అసభ్యకరమని తెలియజేస్తున్నాను.

అదే సభలో ఉన్న జిల్లా శాసనసభ్యులు శ్రీ కోనేరు కోనప్ప గారు మహిళలపట్ల అసభ్యకరంగా మాట్లాడడం జరిగింది. ఈ సంఘటనలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. దాడులకు, దౌర్జన్యాలకు కారకులైన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఎస్సై, సీఐ, డీఎస్పీలను కూడా కలవడం జరిగింది. ఆ సమావేశంలో ఉన్న పోలీసు అధికారుల సమక్షంలో కూడా ఈ సంఘటన జరిగింది. దళిత, గిరిజన ప్రజాప్రతినిధులపైన ఈ విధంగా దాడులు చేయడం తగునా అని నేను ప్రభుత్వాన్ని మీద్వారా అడుగుతున్నాను. ఈ దాడులను నిరసిస్తూ మేం రకరకాలుగా ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించినా కూడా ఇంతవరకు ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. దళితులను ఈ విధంగా వేధించడం తగునా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మేం ఎన్నిసార్లు విన్నవించినా కూడా ఇంతవరకు మాకు న్యాయం జరగలేదు. మాకు ఎప్పటికి న్యాయం జరుగుతుందో తెలియజేయాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

జిల్లా పరిషత్ ఛైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తిమీద దాడిచేసి, చొక్కాలు చింపి, అసభ్యకరంగా ప్రవర్తించడం అన్ని టీవీలలో వచ్చింది. టీవీల్లో వచ్చినా కూడా ఈటీవీ మాది కాదని, టీవీ9 మాది కాదని చెప్పడం చాలా బాధాకరం. వారి కార్యక్రమాలు వస్తే అవి వారి టీవీలు, వారి కార్యక్రమాలు రాకుండే అవి వారివి కావా? ఇలా మాట్లాడడం వారికి ఎంతవరకు సమంజసం? అందరికీ న్యాయం జరిగే విధంగా దాడులకు కారకులైనవారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. దాడుల పైన రాష్ట్రమంతటా నిరసన వ్యక్తం చేయడం జరిగింది కావున తగిన చర్య తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కావున హోంమంత్రిగారు ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి. ఈ విధంగా ఎమ్మెల్యేలపైన దాడులు జరగడం అత్యంత అమానుషం. ప్రభుత్వం ఈ విధంగా దాడులను ప్రోత్సహించడం సమంజసం కాదు. కావున ఈ విషయాలపైన మాకు న్యాయం జరిగేవరకు దళితులందరం కూడా పోరాడతాం. శాసనసభ్యులమీద జరిగిన దాడిగురించి మేం సభలో కూడా పోరాడతామని మీద్వారా తెలియజేస్తున్నాను.

మ.12.40

శ్రీమతి ఎల్.లలిత కుమారి (పలమనేరు): మేడమ్, ఇంతవరకూ జరిగిన చర్చ 5 సార్లు ఏకధాటిగా MLA గా ఎన్నికైన ఒక శాసన సభ్యుడు, అదే విధంగా మంత్రిగా కూడా పని చేసిన ఒక సీనియర్ శాసన సభ్యునిపై విశాఖపట్టణం జిల్లాలో ఇందిరమ్మ శిక్షణ అవగాహన ప్రోగ్రామ్‌లో జరిగిన సంఘటన ఒక సారి గుర్తుకు తెచ్చుకుంటే, పలమనేరు నియోజక వర్గంలో ఇందిరమ్మ సంబరాలు అనే కార్యక్రమంలో జరిగిన సంఘటన నాకు గుర్తుకు వస్తున్నది. ఎందుకంటే ఈనాడు ఈ కాంగ్రెస్ పాలనలో దళిత శాసనసభ్యులకు భద్రత కరువైందనడానికి నిదర్శనమే నా పలమనేరు నియోజక వర్గంలో జరిగిన సంఘటన. గుండెలు తరుక్కుపోయే సంఘటన. కనీసం ప్రభుత్వం స్పందించలేదు.

ఆనాడు అక్కడ వేదిక మీద జరిగిన కార్యక్రమంలో నా నియోజక వర్గం హెడ్‌క్వార్టర్‌లో మునిసిపాలిటీ అయిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు అక్కడకు వచ్చారు. మునిసిపాలిటీ ఎలక్షన్స్ సందర్భంగా ఎన్నో కార్యక్రమాలు అక్కడ ఎనౌన్స్ చేయడం జరిగింది. అక్కడ ఎనౌన్స్ చేసిన కార్యక్రమాలు ఎందుకు జరగడం లేదని, నేను ఎన్నోసార్లు ఈ విషయం గురించి ప్రభుత్వానికి ఈ కార్యక్రమం గురించి విన్నవించినా, ఈ సమస్య గురించి మునిసిపల్ శాఖామాత్యులను కలిశాను, గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిశాను అని నేను అక్కడ సభలో వివరంగా వివరించి చెబుతుంటే దానికి వాళ్లు తట్టుకోలేక పోయారు.

ఈ రాష్ట్రంలో ఏ అధికారిక కార్యక్రమాలు జరిగినా గానీ అక్కడ అధికార యుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, హక్కు గలిగినటువంటి సభ్యులు అక్కడ ఉండక పోవడం శోచనీయం, ఉండక పోగా అక్కడ ఎవరో సంబంధం లేని వ్యక్తులు రావడం డయాస్ మీద కూర్చోవడం వాళ్లు అధికారం చలాయించడం, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల పైన దాడికి పాల్పడుతుంటే ఈ ప్రభుత్వం కళ్లు మూసుకుంది. కనీసం ఆ సంఘటన చూసి, బేషరతుగా వాళ్లు పేపరులో కూడా స్పందించలేదు. కనీసం వారి వివరణ కూడా ఇచ్చుకోలేదు. వివరణ ఇవ్వక పోగా వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు చూస్తే గుండె తరుక్కుపోతుంది. అక్కడ ఇంత సంఘటన జరిగినా గానీ ఒక్కప్రజా ప్రతినిధి గానీ ఒక్క అధికారి గానీ స్పందించ లేదు. స్వయంగా ఎస్సీ కమీషన్ ఛైర్మన్ వచ్చి ఎందుకు ఈ సంఘటన జరిగింది? ఎందుకు ఈ సమస్య పునరావృ తమవుతున్నది? ఆ అధికారి మీద ఎందుకు చర్య తీసుకోలేదు? అని అడిగారు. నేను అధికారయుతంగా ప్రజల చేత ఎన్నిక కాబడి, వారు నన్ను గెలిపిస్తే, వారి సమస్యల గురించి అక్కడ వివరించి చెబుతూ ఉంటే ఒక అనామకుడు వచ్చి అక్కడ అడ్డుకున్నందుకే నన్ను డయాస్ మీద నుంచి క్రిందకు దింపారు. ప్రజా సమస్యలపైన మాట్లాడుతున్న నన్ను ఒక అనానుకుడు వచ్చి డయాస్ మీద నుంచి దింపి వేసి నన్ను నానా విధాలుగా, షేమ్‌గా మాట్లాడటం ఎంతో సిగ్గుచేటు.

తరువాత నేను లోపలకు ఆ అనామకుణ్ణి అడ్డుకోవడానికి వెళితే పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలై తిరిగబడి నన్ను తోయడానికి వస్తే నేను ఆ విధమైన చర్యకు పాల్పడ్డాను. ఈ ప్రభుత్వం ఈ చర్యల వల్ల సిగ్గుపడాలి. ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక దళితునికి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాబడి, హక్కు కలిగిన ప్రజా ప్రతినిధులకు ఉండే గౌరవం? కాబట్టి వెంటనే నేను హోమ్ మినిస్టర్ గారికి, ప్రభుత్వానికి విన్నవించుకునేది ఏమిటంటే ఈ సంఘటన పేపరులో చూశారు, కనీసం స్పందించలేదు, ఒక్క స్టేట్‌మెంట్ కూడా ఇవ్వలేదు, ఒక ప్రజా ప్రతినిధికి, శాసన సభ సభ్యురాలికి భద్రత కరువైతే ఒక సామాన్యుడికి భద్రత ఏమి ఉంటుంది? కాబట్టి

ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి అధికారులను కఠినంగా శిక్షించాలి, కఠినమైన చర్యలు తీసుకోవాలి, వెంటనే స్పందించాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

ఒక మహిళ మీద ఇంత అన్యాయం, అరాచకానికి పాల్పడుతుంటే, వారి డిపార్టుమెంటు వ్యక్తులు చేసిన సంఘటనపై మంత్రి గారు ఇంత వరకు చర్య తీసుకోలేదు. కాబట్టి తమరి ద్వారా నేను మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను, ఖచ్చితంగా అక్కడ జరిగిన సంఘటనను మీరు మీ అధికారుల ద్వారా తెలుసుకోండి. అక్కడ అందరికీ విదితమే, ప్రజలకూ విదితమే, ప్రజలు అందరూ నన్ను రిక్వెస్ట్ చేశారు, అమ్మగారూ మీరు లోపలకు రండి, ఎందుకు మీరు వెళుతున్నారని. కానీ అక్కడ జరుగుతున్న సంఘటన ప్రతి ఒక్కరినీ కలచి వేసింది. ఈ విధంగా కలచి వేసిన సంఘటనపై చాలా రోజులైందని వదలి వేయకుండా, ఇది ఎస్సీ కమీషన్ దృష్టిలో కూడా ఉంది, కాబట్టి మంత్రిగారు వెంటనే స్పందించి సంబంధిత అధికారిపై తగు చర్యలు తీసుకోవలసిందిగా నేను తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు జోగులు గారు మాట్లాడారు, సంతోషం. ఆయన మాట్లాడుతూ, నేను శ్రీకాకుళం జిల్లాలో రివ్యూ చేసేటప్పుడు జరిగిన విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. అలాగే కళా వెంకట్రావు గారు మాట్లాడినప్పుడు, మిగతా సభ్యులు మాట్లాడినప్పుడు ఇందిరమ్మకు సంబంధించి రెండు విషయాలు చెప్పారు. నేను తమ ద్వారా క్లారిఫికేషన్ చెబుతాను.

జోగులు గారు చెప్పిన దాంట్లో ఆనాడు మన అసెంబ్లీలో కూడా చర్చ జరిగింది. దాని మీద నేను వివరణ కూడా ఇవ్వడం జరిగింది. నాతోబాటు గౌరవ సభ్యులు అచ్చన్నాయుడు గారు, కళా వెంకట్రావు గారు ఉన్నారు. వాస్తవంగా ఏమి జరిగింది అనేది వారికి తెలుసు. వాస్తవంగా అక్కడ మాట, మాట పెరిగి తోపులాట జరిగింది తప్ప ఒకరిని ఒకరు కొట్టుకోవడం జరుగలేదు, అది వాస్తవం. క్లిప్పింగ్ చూసినా ఈ విషయం తెలుస్తుంది. అంతేగానీ కొట్టుకోవడం జరిగింది అంటే నేను దాని మీద ఏ శిక్షకైనా తయారుగా ఉన్నాను. ఎందుకంటే అక్కడ అందరూ ఉన్నారు. గౌరవ సభ్యులము అందరం కలసి వేరు చేయడానికి ప్రయత్నించాము. అచ్చన్నాయుడు గారు కూడా లేచి జరిగిందేదో జరిగింది, తప్పయిందని ఒకరినొకరు క్షమాపణలు చెప్పుకోండి అని చెప్పడం జరిగింది. అయితే రెండు నిముషాల్లో ముగుస్తున్న దాన్ని ఇంకొక గౌరవ సభ్యులు లేచి ఇంకొక మాట అనడం వల్ల దాని మీద ఒకరికొకరు ప్రొవోక్ అయ్యి, ఒకరి మీద ఒకరు పోలీసు కేసులు పెట్టుకోవడం, ఆ తరువాత పోలీసులు ఆ కేసు మీద దర్యాప్తు చేయడం జరిగిందే తప్ప ఎట్టి పరిస్థితుల్లో ఒకరినొకరు మ్యాన్ హేండ్లింగ్ చేయలేదు. వారు వీరిని కొట్టలేదు, వీరు వారిని కొట్టలేదు. నేను, కళా వెంకట్రావు గారు, అచ్చన్నాయుడు గారు దానికి సాక్షులము. ఒకసారి క్లిప్పింగ్ చూస్తే ఈ విషయం తెలుస్తుంది.

ఇక రెండవ విషయం, గత నెల 23, 24 తారీఖులలో రాష్ట్రం అంతటా గ్రామ కమిటీల తాలూకు అవగాహనా సదస్సులు జరిగాయి. అక్కడ ఏమీ డిస్ట్రిబ్యూషన్‌గానీ, పంపిణీలు గానీ ఏ విధమైన కార్యక్రమం అక్కడ జరుగలేదు. అక్కడ జరిగింది ఇందిరమ్మ గ్రామ కమిటీలు ఏవైతే కాన్‌స్టిట్యూట్ చేశామో, ఆ కాన్‌స్టిట్యూట్ చేసిన ప్రకారం ఏ రకంగా లబ్ధిదారులను ఐడెంటిఫై చేయాలి, ఏ రకంగా మనం గుర్తించాలి అనే దాని మీద అవగాహన సదస్సులు జరిపాము. అయితే పార్టీ పరంగా ఉన్నారు. ఏ పార్టీకి సంబంధించిన వ్యక్తి అయినా సరే గ్రామ కమిటీ ఛైర్మన్ గా ఆ సర్పంచిని నియమించడం జరిగింది. అక్కడ ఉన్న MPTCలను సభ్యులుగా ఉంచడం జరిగింది. ఇదే కాకుండా అక్కడ ఉన్న వాలంటరీ ఆర్గనైజర్స్ ఎవరున్నారో, గ్రామాలకు

సంబంధించి ఎవరున్నారో వాళ్ల ముగ్గురిని అందులో కమిటీ సభ్యులుగా వేయడం జరిగింది. ఇంకొక విషయం కూడా ఆరోజు గ్రామ కమిటీ సదస్సులో క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఈ కమిటీల ద్వారా వచ్చిన పేరుల్లో ఒక వేళ ఏదైనా స్వార్థం కోసమో, రాజకీయ లబ్ధి కోసమో లేకపోతే ఏదైనా ఇతర కార్యక్రమం కోసం ఒక వేళ ఈ గ్రామ కమిటీ సభ్యులు గానీ అక్కడ ఉన్న లబ్ధిదారుల పేర్లు గానీ అందుల్లో తప్పి పోతే ఆ పేర్లను మళ్లీ అధికారులు మీ దగ్గరకు థర్డ్ పార్టీ వెరిఫికేషన్‌కి వచ్చినప్పుడు వాళ్లకు ఈ పేర్లు ఇవ్వండి. వారికి ఇస్తే ఆ పేర్లు కూడా గ్రామ కమిటీ సభ్యుల ముందు పెట్టి వీటిని కూడా వెరిఫై చేయిస్తాము. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారి తాలూకు ఆలోచన, ఈ ప్రభుత్వం తాలూకు ఆలోచన, శాచ్యురేషన్ సంతృప్తికరమైన విధానంలో నిర్ణయించారు. కాబట్టి అర్హులైన వారు ఎవరు ఉన్నా కూడా వారి పేర్లు తప్పి పోకూడదు. అందరూ ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించాము.

ఇప్పటికైనా సరే, ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకు, ఈ రాష్ట్రంలో ఉన్న అందరు లబ్ధిదారులకు మీ ద్వారా తెలియ చేసేదేమంటే, ఎవరైనా సరే గ్రామ కమిటీ సభ్యులు ఇచ్చిన జాబితాలో స్వార్థం వల్ల గానీ, పొరపాటు వల్ల గానీ పేర్లు తప్పి పోయినా, పేర్లలో పొరపాటు జరిగినా ఆపేర్లను మీరు సంబంధిత అధికార్లకు ఇవ్వండి, వాటిని కూడా వెరిఫై చేయడం జరుగుతుంది తప్ప ఏ ఒక్కరినీ విస్మరించే పరిస్థితి లేదని ఈ సందర్భంగా మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఇక మూడవ విషయం, గౌరవ సభ్యులు మాట్లాడినప్పుడు చెబుతున్నారు. ఒక అల్లూరి సీతారామరాజు చనిపోతే వెయ్యి మంది పుడతారు. ఒకరు హుస్సేన్ సాగర్‌లో దూకితే వంద మంది హుస్సేన్ సాగర్‌లో నుంచి బయటకు వస్తారు. ఆ విషయం అందరికీ తెలుసు. మనమేదో నిశ్చలులం, మనమేదో పవిత్రులం అని చెప్పి అందరి మీద అభాండాలు వేయడం ధర్మం కాదు. వాస్తవాలు ఏమిటనేది కనుక్కోవాలి. వాస్తవాలు మనం మాట్లాడుకోవాలి. ఇప్పటికైనా సరే ఎవరి పేర్లైనా మొదటి విడత లో గానీ, రెండవ విడత లోగానీ లబ్ధిదార్ల పేర్లు తప్పి పోయి ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిశీలించి, ఇవ్వడం జరుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

ఉ. 12.50

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : రామకృష్ణ గారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులచే సభకు అంతరాయం )

శ్రీ కొణతాల రామకృష్ణ : మేడమ్, డిప్యూటీ స్పీకర్, గౌరవ సీనియర్ శాసనసభ్యులు కళా వెంకట్రావు గారు ఈ స్టేట్‌మెంట్ మీద మాట్లాడుతూ 24 వ తారీకున ఉదయం 10 గంటలకు జరిగినటువంటి సంఘటన విషయాలు చెబుతూ, కొద్దిగా వాస్తవ దూరమైన విషయాలు కూడా చెప్పారు. ఎందుకంటే, ఆ సంఘటన జరిగిన సమయంలో వారు అక్కడ లేరు కాబట్టి, వారికి వెనుక నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ప్రకారం చెప్పారు. ఈ ఇందిరమ్మ అవగాహనా సదస్సులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవిన్యూ డివిజన్లలో జరిగిన సంగతి మీకందరికీ తెలుసు. అందులో భాగంగానే 24 వ తేదీ ఉదయం 10 గంటలకు ఆ నర్సీపట్నం రెవిన్యూ డివిజన్‌కు సంబంధించి సుమారు 16, 17 మండలాలు వుంటాయనుకుంటాను అధ్యక్షా, ఆ మండలాలకు సంబంధించి ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులందరితో అవగాహనా సదస్సు అధికారుల ద్వారా పెట్టడం, 10 గంటలకు సమావేశం మొదలయ్యింది. వాస్తవానికి అది రెవిన్యూ డివిజన్ అయినప్పటికీ కూడా, అక్కడ స్థానికంగా ఆ నర్సీపట్నం శాసన సభ నియోజకవర్గంలో పెట్టాము కాబట్టి వారినే సభాధ్యక్షత వహించమని నేనే కోరడం జరిగింది. వారు సభాధ్యక్షులుగా వుండి మాట్లాడుతూ మొదటి విడత, రెండవ విడత ఇందిరమ్మకు సంబంధించి చాలా విషయాలు చెప్పారు. ఎందుకంటే ఎంతో ప్రతిష్టాత్మకంగా మన ముఖ్యమంత్రి గారు

ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలను, ఇళ్లు ఇవ్వడం గాని, పెన్షన్లు ఇవ్వడం గాని ప్రతి ఒక్కరికి అంటే ఏ ఒక్క నిరుపేద కూడా ప్రభుత్వ ఫలాలు అందకుండా వుండటానికి వీలు లేదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన మేరకు, ఈ అవగాహనా సదస్సులో కూడా గతంలో జరిగిన పొరపాట్లు ఏమైనా వుంటే ఆ పొరపాట్లు జరగకుండా పరియైన అవగాహన కల్పించి, వారి ద్వారా లిస్టులు తీసుకోవాలన్న ఉద్దేశంతో ఇవి పెట్టినపుడు వారు ఈ సమావేశంలో మాట్లాడారు. ప్రారంభోపన్యాసం చేస్తూ, ప్రభుత్వం మీద చాలా ఆరోపణలు చేయడం జరిగింది. అందులో భాగంగా ఇందిరమ్మ మొదటి విడత, రెండవ విడతకు సంబంధించి ఎవరైతే లబ్దిదారులు పెన్షన్లు పొందలేకపోయారో, వాటి గురించి అడుగుతున్నా కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, అవి చేయకుండా మూడవ విడత గురించి ఈ సమావేశం పెట్టడం అనవసరం, ఈ సమావేశం పెట్టాల్సినటువంటి అవసరం లేదు, ముందు వాటి గురించి నిర్థిష్టమైనటువంటి హామీ ఇచ్చిన తరువాతే ఈ సమావేశం పెడితే అర్థముంటుంది, పైగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇచ్చిన సిఫార్సుల పేర్లను కూడా అందులో కొన్ని తొలగించారు, కనీసం ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కూడా గౌరవం ఇవ్వకుండా వారి పేర్లు తొలగించే కార్యక్రమం జరిగింది, ఆ ఇందిరమ్మ కమిటీ సభ్యులను వేసినందుకైనా సరే, వారికైనా గౌరవం ఇచ్చి వాళ్లు ఇచ్చిన సిఫార్సులు ఆమోదింపజేసే విధంగా అధికారులకు మీరు సూచనలు ఇవ్వండని చెప్పడం జరిగింది. అందులో భాగంగానే మొదటి విడత, రెండవ విడతలో మిగిలిపోయిన వారి లిస్టు జిల్లాలో ఇచ్చాం. ముఖ్యమంత్రి గారికి కూడా ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా దర్యాప్తు చేయమని అదేశాలు ఇచ్చారు. దర్యాప్తు చేసి అందులో ఎంతమంది అర్హులున్నారో, వారందరికీ కూడా ఇవ్వవలసిన అవసరముంది కానీ ఇంతవరకు అది ఇచ్చే కార్యక్రమం చేపట్టలేదనేసి వారు ఇది ఆరోపిస్తూ, అక్కడ ఆ నియోజక వర్గంలో వున్నటువంటి మహిళా ఎం.పి.డి.ఓ..లు కొద్దిగా ఎక్కువ మంది, ఎక్కువ మండలాల్లో వున్నారు, వారి మీద కొద్దిగా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తూ వారి మాటల్లో వీళ్లు అడవాళ్లు, పరిపాలన వీరికి చేత కాదు, వీళ్లు పనికిరారు...

(అంతరాయం)

లేదు, లేదు, చెప్పేది వినండి, రికార్డు వుంది. వారు ఒక్క అక్షరం కూడా ఇంగ్లీషులో వ్రాయలేరు, చదవలేరు, ఏమైనా ఇంగ్లీషు వ్రాయమంటే వాళ్లు మాకు స్పెల్లింగ్ రాదని తిరిగి అడిగే పరిస్థితి వుందని వారు మీటింగ్‌లో అది కూడా చెబుతూ, దానితోబాటు బాక్సైట్‌కు సంబంధించినటువంటి భూములకు ఏ రకమైనటువంటి ప్యాకేజ్ ఇచ్చారో అది కూడా ఈ సమావేశంలో చెప్పాలని వారు అడిగిన తరువాత అధ్యక్షోపన్యాసం అయిపోయింది. దాని తరువాత జిల్లా పరిషత్తు ఛైర్మన్ గారు మాట్లాడారు. తరువాత నేను మాట్లాడుతూ వారు ఏ ప్రశ్నలైతే అడిగారో వాటన్నింటికి కూడా వివరణయిస్తూ మొదట విడత, రెండవ విడత ఇందిరమ్మలో వుండిపోయినటువంటి పెన్షన్లు ఏవైతే వున్నాయో, అందులో అర్హులైన వారందరినీ కూడా దర్యాప్తు చేసి మూడవ విడత ఎప్పుడైతే వారికి మంజూరు చేస్తామో, ఆ మూడవ విడతతోబాటు మొదటి, రెండు విడతలలో మిగిలిపోయినటువంటి, అసలైనటువంటి అర్హత వున్న లబ్దిదారులకు ఇవ్వడం జరుగుతుందని స్పష్టంగా చెప్పడం కూడా జరిగింది. ఇదొకటే కాదు, దీనికి ముందు నాలుగవ విడత భూ పంపిణీ కార్యక్రమంలో అప్పుడు కళా వెంకట్రావు గారు చెప్పినట్లు, లబ్దిదారులను ఆ సమావేశానికి తీసుకువచ్చారు తప్పితే, ఈ సమావేశంలో ఎవరూ లబ్దిదారులు లేరు. అప్పుడేమంటే, బహుశా డిసెంబరు నెలలోనో, ఎప్పుడు జరిగిందో కరెక్టుగా ఆ నెల నాకు జ్ఞాపకం లేదు గాని, నాలుగవ విడత జరిగినప్పుడు ఈ విధంగానే వారు కొంతమందిని తీసుకురావడం జరిగింది. వాళ్లందరి దగ్గరకు నేనే వెళ్లి వారితో కూర్చుని, ఇవన్నీ కూడా దర్యాప్తు చేస్తాం, మూడవ విడతోతోబాటు మీకు కూడా ఇచ్చే ఏర్పాటు చేస్తాం అని చెప్పి, నాలుగవ విడత భూ పంపిణీ కార్యక్రమంలోనే స్పష్టంగా చెప్పినప్పటికీ, మళ్లీ మొన్న ఇందిరమ్మ అవగాహనా సదస్సులో 24 వ తేదీన ఆ ఇష్యూ

రైజ్ చేసినప్పుడు, గతంలోనూ కూడా మీకు చెప్పున్నాం, తప్పనిసరిగా ఇవ్వడం జరుగుతుంది. ఇక్కడే కాదు రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఇటువంటి ఆదేశాలు అన్ని జిల్లాలకు కూడా ఈ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. నా నియోజకవర్గంలో కూడా మొదటి విడత, రెండవ విడతల్లో కొంతమంది అర్హత వున్న వాళ్లు కూడా వుండిపోయారు, వారికి కూడా ఇవ్వాలి, వారి వయస్సు తప్పు పడి వుంటుంది, ఓటర్ల లిస్టులో తప్పు పడి వుంటుంది, వారి ఐడెంటిటి కార్డులో, రేషన్ కార్డులో తప్పు పడి వుంది. వాటిని వాస్తవంగా సీనియర్ ఆఫీసర్ల చేత వెరిఫై చేయించి, ఎవరైతే నిజమైనటువంటి వయస్సు వుందని నిర్ధారణ అయితే వారందరికీ కూడా ఇచ్చే కార్యక్రమం చేద్దాం. దీనితోబాటు మొదటి విడతలో వికలాంగులు ఎవరైతే వున్నారో, వారికి గతంలో వున్నటువంటి 18 సంవత్సరాలు వయోపరిమితిని తీసివేసి వయస్సుతో సంబంధం లేకుండా అందరికీ కూడా ఇవ్వాలి అనే ప్రభుత్వ నిర్ణయం మేరకు ఇచ్చారు. ఆ విధంగా మొదటి విడతలో వున్నటువంటి వికలాంగులు ఆ విధంగా వుండిపోయినారు, వాళ్లకు కూడా ఇవ్వవలసిన అవసరం వుంది, ఇవన్నీ కూడా మెడికల్ క్యాంప్ పెట్టి వారందరికీ కూడా ఇచ్చే ఏర్పాటు చేద్దాం. దానితోబాటు నా నియోజకవర్గంలో కూడా వున్నాయి. మీ నియోజకవర్గంలో మీరేఇవ్వడం కాదు, అక్కడ ఇందిరమ్మ కమిటీ వాళ్లు ఇచ్చార్లు, మీ సర్పంచ్‌లు ఇచ్చారు, మీ ఎంపిటిసిలు ఇచ్చారు, ఇవన్నీ కూడా దర్యాప్తు చేసి ఎవ్వరేమిచ్చినప్పటికీ, ఇంకా ఏమన్నావుంటే మీరు ఇప్పుడైనా ఇవ్వండి, మళ్లీ దర్యాప్తు చేసి నా నియోజకవర్గంలో వున్నవి కూడా మళ్లీ మూడవ విడత సమయంలో చేయడం జరుగుతుందని, వారికి స్పష్టంగా తెలియపరుస్తూ, వేములపూడి అనే గ్రామంలో వున్నటువంటి ఇందిరమ్మ కమిటీల వారు సిఫార్సు చేసినవి పక్కకు పెట్టి, కొంతమందికి మాత్రమే ఇచ్చి మిగతా వారికి ఇవ్వకపోతే అవన్నీ కూడా దర్యాప్తు చేయమని ఆర్.డి.ఓ. గారికి ఇవ్వడం జరిగింది. ఈ రకమైనటువంటి దానితోబాటు ఈ బాక్సైట్ మైనింగ్ కాంపెన్సేషన్‌కు సంబంధించి అది ఇక్కడ సందర్భం కాకపోయినా ఆఖరులో నేను తప్పకుండా చెబుతాను అనేసి దాని గురించి అక్కడ సుమారు 4,5 సమావేశాలు పెట్టడం జరిగింది. అక్కడున్నటువంటి రైతులను, గౌరవ శాసనసభ్యులను కూడా పిలవడం జరిగింది. కానీ అనివార్య కారణాల వల్ల వారు రాలేదు గాని, రైతులతో ఒక అవగాహనకు వచ్చి ఆ ప్యాకేజి కూడా అక్కడ అనౌన్స్ చేసి, ఈ రకమైన ప్యాకేజి తీసుకోవడం జరిగిందని, ఆ వేదిక మీదే చెప్పడం జరిగింది. అప్పటికే ఆయన క్రిందకు దిగిపోయివున్నారు. అప్పుడే అక్కడున్నటువంటి ఎంపిడిఓలు అందరూ కూడా మా మీద అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసారు కాబట్టి, శాసన సభ్యులు మాకు క్షమాపణ చెప్పాలని, ఎంపిడిఓలు అంతా కూడా దిగువన డయాస్ క్రింద వుండి, క్షమాపణ చెప్పమని డిమాండ్ చేసే కార్యక్రమం జరిగింది. అటువంటి సమయంలో మళ్లీ వారు వేదిక మీదకు వచ్చి నా చేతిలో వున్న మైకు తీసుకున్నారు. మీరు మాట్లాడినప్పుడు నేనూ నిదానంగా విన్నాను, మీకు సంతృప్తి కాకపోతే మళ్లీ ఏమన్నా వుంటే అడగండి, నేను సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను, మీరు నిదానంగా కూర్చోండి, నేను మాట్లాడాక కావాలంటే మీరు మాట్లాడండి మళ్లీ అని చెప్పినప్పటికీ కూడా, వారు నేను వెళ్లిపోతాను, నేను వుండను, మీరు నిర్దుష్టంగా డేట్ చెప్పలేదు, టైం చెప్పలేదు అన్నప్పుడు, మళ్లా నేను చెప్పాను మూడవ విడతలో స్పష్టంగా ఇచ్చితీరతాం, ఇందులో ఇవ్వకుండా ఆగిపోయేటువంటి సమస్య లేదు, మీరే చాలా సంతృప్తికరంగా, చక్కగా జరుగుతున్నాయి, మీ 20 సంవత్సరాలలో కూడా అంత ఇళ్లు లివ్వలేకపోయారు, పెన్షన్లు ఇవ్వలేకపోయారు, అటువంటిది ఇప్పుడు ఇటువంటి మంచి కార్యక్రమం జరుగుతున్నప్పుడు మీరు సహకరించండి, దయచేసి మీరు కోపం తగ్గించుకుని కూర్చోండి, మీరు అనుభవం వున్నటువంటి శాసనసభ్యులు పైగా మీరు మంత్రిగా కూడా చేసారు, మీటింగ్ సజావుగా జరగడం మంచిదని చెప్పినప్పటికీ కూడా ఆయన వినిపించుకోకుండా నేను వెళ్లిపోతాను అని చెబితే, నేను అప్పుడు కూడా వారిని కోరాను, దయచేసి మీరు వెళ్లిపోవద్దు , మీరు వేదిక మీద కూర్చోండి అని అంటే, లేదు నేను వెళ్లిపోతాను, మీరు నన్ను వెళ్లిపోమంటారా? ఉండమంటారా అని అడిగితే, దానికి నేను ఎట్లా చెబుతాను, నేనైతే వుండమనే

కోరతాను, తరువాత మీ నిర్ణయం మీ మీద వుంటుంది, మీరు ఏరకంగా చేస్తే ఆ రకంగా అని అన్నాను. దాని తరువాత మీటింగ్ ఒక అరగంట పాటు సాగింది. మీటింగ్ నుంచి బయటకు వస్తువ్వప్పుడు వారు పోలీసు అధికారులను తోసుకుని వచ్చి, ఆ కాన్వాయ్ ముందుగా వచ్చి కూర్చున్నారు. అప్పుడైతే నేను స్పష్టంగా చెప్పాను, అక్కడున్నటువంటి వారి పార్టీకి సంబంధించిన నాయకులతో చెప్పాం, మా పార్టీ నాయకులతో చెప్పాం, పోలీసులతో చెప్పి మీరు దయచేసి శాసనసభ్యులుగారికి ఆ విషయం చెప్పండి, పక్కనే తహశీల్దారు గారి రూముంది, వారి రూములో కూర్చుంటే నేను వచ్చి మాట్లాడటానికి సిద్దంగా వున్నాను, మాట్లాడతాను అని ఒక అరగంట పాటు నేను అక్కడే వుండి, వారిని రమ్మని పిలిచినా కూడా వారు రూములోకి రాలేదు. ఈ సందర్భంలో అక్కడ తప్పనిసరి పరిస్థితులలో కాన్వాయ్‌కు ముందు కూర్చున్నటువంటి ఆ గౌరవ శాసనసభ్యులను ఇక్కడ శాసనసభలో బహిష్కారమైనటువంటి వాళ్లను ఏవిధంగా తీసుకువెళతారో అదేవిధంగా గౌరవంగానే తీసుకువెళ్లారు తప్పితే, ఎక్కడా కూడా మ్యాన్‌హ్యాండ్లింగ్ అన్నది జరుగలేదు. అక్కడ జరిగింది చూస్తే మరి ఒకరకంగా శాసనసభ్యులే అక్కడ వున్నటువంటి పోలీసు అధికారుల మీద చేయిచేసుకున్న పరిస్థితి వుంది. మరి మేము చేసిన తప్పు ఏదైనా వుంటే ఇప్పుడు చెపుతున్నాను అధ్యక్షా, క్షమాపణలు చెప్పాలని, మీరు చేసిన తప్పేదైనా వుంటే, మేం క్షమాపణలు చెప్పాల్సిందేమైనా వుంటే అసలు పోలీసు కేసు పెట్టకపోయినందుకు మీరే క్షమాపణలు చెప్పాలి తప్పితే, ఆయన సాటి శాసనసభ్యుడు కాబట్టి, ఇటువంటి ప్రజాస్వామ్యంలో ఇలాంటివి జరుగుతూ వుంటాయి, పైగా మా జిల్లా ఎప్పుడూ కూడా ప్రశాంతంగా వుంటుంది. ఎప్పుడూ కూడా ఇటువంటి గొడవలు జరగవు. అప్పుడప్పుడు వెంకట్రావు గారు, మేము కూడా కూర్చుంటాం, ప్రతి సమావేశంలో అన్నీ మాట్లాడుకుంటాం కానీ ఇటువంటి గొడవులు ఎప్పుడూ కూడా జరగవు అధ్యక్షా.

మ. 1.00

గతంలో భూపంపిణీ కార్యక్రమంలో కూడా ఇలానే చేశారు. గతం లో రెండో విడత ఇందిరమ్మ కార్య క్రమంలో కూడా బాయ్ కాట్ చేసి వెళ్లిపోవడం జరిగింది. ఏదేమైనప్పటికీ అక్కడ అవాంఛనీయ సంఘటన అయితే జరగలేదు. అయితే రూరల్ ఎస్.ఐ, ఎలమంచిలి రామారావు చొక్కా పట్టుకున్నారు. కానీ చొక్కా విడిపించి వేరేగా తీసుకువెళ్లడం జరిగింది. మేము గౌరవప్రదమైన ఉద్యోగాలు చేస్తుంటే ఈ విధంగా అభ్యంతరకమైన వ్యాఖ్యలు చెయ్యడం, డయాస్ మీద ఈ రకంగా చెప్పడం మంచిది కాదు అని శాసనసభ్యులు తమకు క్షమాపణ చెప్పాలని మహిళా ఎమ్.పి.డి.వోలు కలెక్టరు, జాయింట్ కలెక్టరుకు వెంటనే కంప్లైంట్ ఇవ్వడ జరిగింది తప్ప అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగలేదు. వాస్తవానికి పోలీసులే తిరిగి కేసు పెట్టాల్సిన అవసరం ఉంది. కానీ అలా చెయ్యలేదు. బహుశ ఆయన పోలీసులు తనపైన కేసు పెడతారేమోనని ముందుగా రాజీనామా ఇచ్చారేమో. ఆయనకివ్వవలసిన సముచిత గౌరవం ఎప్పుడూ ఇస్తున్నాం తప్పితే అయనను అగౌరవ పరచాలనే ఆలోచన లేనే లేదు. ఆ మాటకొస్తే ఆయనే కాదు ఏ శాసనసభ్యులను కూడా అగౌరవ పరచాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. అధ్యక్షా, గతంలో విద్యుత్ ఉద్యమం జరిగినప్పుడు సుమారు 90 మంది శాసనసభ్యులు ఎమ్.ఎల్.ఏ క్వార్టర్స్ లో కూర్చొని నిరాహార దీక్ష చేస్తుంటే ఆ రోజు మంత్రివర్గంలో ఉన్న ఏ ఒక్కరైనా వెళ్లి వారు మాట్లాడే ప్రయత్నం చేశారా? క్వార్టర్స్‌కి వెళ్లి లాఠీచార్జీ చేసే దౌర్భాగ్య పరిస్థితి ఆనాడు అక్కడ జరిగింది. అప్పుడు శ్రీ గఫూర్‌గారు కూడా అక్కడే ఉన్నారు. ఈ విషయాన్ని ఇంతకంటే ఎక్కువగా తీసుకెళ్లడం మంచిది కాదు. దయచేసి ఈ విషయాన్ని ఇంతటితో క్లోజ్ చేసి గౌరవంగా శాసనసభ్యులు వచ్చి మనతోపాటు కూర్చుంటే మంచిది. నిన్న టి.ఆర్.ఎస్. సభ్యులు రాజీనామా చేసి వెళ్లిన తరువాత వారిని గౌరవప్రదంగా "మీరు మరొకసారి పునరాలోచించండి " అని ప్రభుత్వం అడగలేదు అన్నారు.

కానీ ముఖ్యమంత్రిగారే స్వయంగా మాట్లాడినప్పుడు మరొకసారి ఆలోచించుకోమని, వారి రాజీనామాను ఉపసంహరించుకోమని ఈ సభా వేదిక ద్వారా రిక్వెస్టు చేస్తున్నాను అని చెప్పడమే కాదు, స్పీకరుగారితో ఒకసారి వారిని పిలిపించి రాజీనామా ఉపసంహరించుకోమని చెప్పవలసిందిగా ప్రభుత్వం తరఫున అప్పీలు చేశారు. దయచేసి వాస్తవాలని వక్రీకరించే ప్రయత్నం చెయ్యడం ఎవరికీ మంచిది కాదు. అల్టిమేట్‌గా ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులుగా మనలో ఏ ఒక్కరికి అగౌరవం జరిగినా అందనరికీ జరిగినట్లే భావించాల్సిన అవసరం ఉంది. గతంలో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము కూడా ఆందోళనలు చేశాం, మా మీద కూడా లాఠీఛార్జీలు జరిగాయి. మమ్మల్ని కూడా జైల్లో పెట్టారు. మొన్నటికి మొన్న ఢిల్లీలో ఇ.ఎన్.పి.ఏ ర్యాలీ జరిగినప్పుడు, అక్కడ కూడా చట్టాన్ని అతిక్రమించి వెళ్లారని చంద్రబాబునాయుడు మొదలగు వారిని రిమాండులోనికి తీసుకున్నారు. మరి వారు రాజీనామా ఇవ్వలేదే? ఈ రకంగా చట్టాన్ని వ్యతిరేకించినప్పుడూ, ఉల్లంఘించినప్పుడు తప్పనిసరిగా పోలీసు చర్య తీసుకుంటారు. ఇక్కడ మేము ఆ చర్య కూడా తీసుకోలేదు. కనుక ఈ విషయాన్ని ఇక్కడితో ముగించి గౌరవసభ్యులు సభకు వచ్చి పార్టిసిపేట్ చెయ్యవలసిందిగా కోరుతున్నాను. దీనికి సంబంధించినంతవరకూ వీడియో క్లిప్పింగ్ పోలీసు వర్గాల దగ్గర ఉంది. కావాలంటే దేవేందరగౌడ్ గారికి కూడా పంపిస్తాము. చూడమనండి. చూసిన తరువాత అందులో వాస్తవమేమిటనేది నిర్ణయించండి.

శ్రీ చెంగల వెంకట్రావు : అమ్మా, మొదటిసారి సినిమా తీశాను.సినిమా లావాదేవీలవల్ల నేను పర్సనల్‌గా ఏదో చేసుకున్నాను. అది నా ఎమ్.ఎల్.ఏకి పదవికి ఏవిధమైన సంభంధం లేదు. మంత్రిగారు 14 కోట్ల రూపాయలు తిన్నారు.......

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : కూర్చోండి కూర్చోండి. మాట్లాడడానికి అవకాశమిచ్చాను. మళ్లా కావాలంటే అవకాశమిచ్చాను. ఉపన్యాసం చెబితే ఎలా? కూర్చోండి. హోంమినిష్టరుగారు మీరు మాట్లాడండి.

(శ్రీ చెంగల వెంకట్రావు తదితర తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి కూర్చున్నారు.)

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మాట్లాడితే ఇక్కడకు వచ్చి కూర్చుంటే ఎలా? మీ సీట్ల కంటే ఇక్కడ బాగుంటుందంటారా? సరే ఒక నిముషం మాట్లాడి కూర్చోండి.

శ్రీ చెంగల వెంకట్రావు : అలాగేనమ్మా, ఒక్క నిముషం చాలు. నా విషయం గతంలో టి.విలో వచ్చింది అందరికీ తెలుసు. అయితే నేను సమస్యలపైన మాట్లాడాను తప్ప, మంత్రిగారిని పర్సనల్‌గా ఏమీ అనలేదు. వోక్స్‌వ్యాగన్ లో 14 కోట్ల రూపాయల కుంభకోణం జరిగింది. దానికి సాక్ష్యాలున్నాయి. వాళ్ల తమ్ముళ్లు, అన్నలు ఇసుక అమ్ముకుంటున్నారు. దానికి కూడా సాక్ష్యాలున్నాయి. అక్కడ లాండ్ మాఫియా జరుగుతోంది. దౌర్జన్యం చేస్తున్నారు.

(అంతరాయం )

మ.1.10

శ్రీ బొత్సా సత్యనారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా ఆత్రుతతో చెప్పారు. చాలా సందర్భాలలో చెప్పాము. వాళ్లు వచ్చి సిబిఐ ఎంక్వైరీ అడిగారు. సిబిఐ ఎంక్వైరీ వేయడం జరిగింది. దానితోబాటు లోకాయుక్తలో కూడా వేయడం జరిగింది. లోకాయుక్తలో కూడా మేము వెళ్లి కేసు మీద స్టే తెచ్చుకోకుండా

ప్రయత్నం చేయకుండా ఇది త్వరితంగా చేయాలని లోకాయుక్తకు మేము పర్సనల్‌గా అపియర్ అయి చెప్పాము. నిజంగా మీ దగ్గర ఆధారాలు ఆ కేసులో వుంటే చెప్పినా నాకు అభ్యంతరం లేదు. కాని ఒక విషయం చెబుతున్నాను వాళ్ల ప్రక్కన ఉన్న నాయుకుడి లాగా మద్యం ముడుపులు కేసులో స్టే తెచ్చుకొని బయటపడలేదు. మేము ఏదైనా తప్పు చేస్తే భయపడాలి కాని ఆ మాకు అవసరం లేదు. ఈ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం జరిగితే మంచి జరుగుతుందో దాని కోసం ప్రయత్నం చేశాము.

'(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఎందుక మ్మా వాళ్లకి ఉలుకు, వినమనమ్మా చెప్పారు కదా వాళ్లు , వినమని చెప్పమ్మా.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

మేడం డిప్యూటి స్పీకర్: మీరు ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకొని ఇక్కడకు వచ్చేది ఎందుకని? మీరు మాట్లాడారు బాగానే వున్నది. ఇక్కడకు దేనికి వచ్చారు? కౌంటర్ ఇవ్వాలంటే అక్కడే వుండి కోరండి, ఇక్కడికి ఎందుకు వచ్చారు? మీకు అవకాశం ఇవ్వమని మీ సీట్ల దగ్గర నిలబడి కోరాలి. మీరు ఇక్కడకు పరిగెత్తుకొని రావలసిన పనిలేదు. మీరు అక్కడే వుండి అవకాశం కోరండి.

(తెలుగుదేశం పార్టీసభ్యులు పోడియం వదలి తమ, తమ స్థానాలలలో ఆశీనులు అయ్యారు)

శ్రీ బొత్సా సత్యనారాయణ: అధ్యక్షా, వాళ్లు ఏమి అన్నారు? నా మీద ఒక అభియోగం తెచ్చామన్నారు, సంతోషం . ఎంక్వైరీ అంటే వేశాము. వాళ్ల దగ్గర రుజువులు వుంటే చెప్పుకోవాలి లేదా లోకాయుక్త వుంది అక్కడ చెప్పుకోవాలి. అది కాకుండా వాళ్ల లాగా మద్యం ముడుపుల కేసులో చంద్రబాబునాయుడు మీద కోర్టులో వచ్చినప్పుడు కూడా వాళ్లు స్టే తెచ్చుకున్నారు? ఎందుకు తెచ్చుకున్నారు అమ్మా, లక్ష్మీపార్వతిగారు, వారి ఆస్థులు పెరిగాయని కోర్టులో కేసు వేస్తే, దానికి ఎందుకు స్టే తెచ్చుకున్నారు. ఎవర్ని అయితే అల్లుడు అని చెప్పి చంద్రబాబునాయుడుగారు స్టేటుమెంటు ఇచ్చారో, ఆ అల్లుడుతోనే మేము చేశాము, మీరు మోసపోయారు, మా వాడు మిమ్ములను మోసం చేశాడు, అల్లుడు తాలుకా కంపెనీ చెప్పింది, రికార్డెడ్ ఆ విషయాలు కూడా తెలుసు. పాపం వారు చెప్పారు. నేను అయితే వారి పేరు చెప్పలేదు. కాని ఆయన చెప్పారు. ఆయన ఏమి చెప్పారు? ఆయన తాలుకు వ్యక్తిగత సమస్యలు తీసుకుంటే, ఆయన చరిత్రను తీసుకొంటే గత సంవత్సర కాలంలో పోలీసుల రికార్డులో ఎన్నో కేసులు ఉన్నాయి. ఇవాళ ఇన్ని రాజకీయాలు చేస్తున్నాము. మీరు ప్రభుత్వంలో వున్నప్పుడు మేము ఆపోజిషన్‌లో ఉన్నాము, పార్లమెంటు సభ్యుడిగా చేశాను. ఎప్పుడు మా మీద ఏ ఒక్క కేసు కూడా చరిత్రలో తీయండి అని చెప్పి అడుగుతున్నాను. వారి మీద 302 కేసు వున్నది. ఇవి అన్ని కూడా అంటే మన మనస్తత్వం, ఒక దురుద్దేశ్యంతో, ఒక సింగిల్ యాటిట్యూడ్, ఆవేశపూరితమైన ఆలోచనతో ఉండడంవల్ల ఇవాళ రికార్డులోకి వెళ్లాము. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఇవి అన్నీ అసత్యాలు అని చెబుతున్నాను. ఇవాళ జరిగిన సమస్య ఏమిటి? జరిగిన సమస్య మీద గౌరవ హోం మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చారు. ఆ స్టేటుమెంటు మీద మాట్లాడితే దానికి అభ్యంతరం లేదు. అంతే కాని మేమే పవిత్రులం, మేము గంగాజలంతో స్నానం చేసి ఇక్కడకు వచ్చాము, అంతా కూడా పురుషపుంగవులం, సాధువులమని మాట్లాడితే, ప్రపంచం ఊరుకోదు, ప్రతి ఒక్కరి చరిత్ర కూడా తెలుసు. మీ భాగవాతాలు అన్నీ కూడా అక్కడ తెలుసు, నేను చెప్పనక్కరలేదు. ఇందిరమ్మ గ్రామ కమిటీలు అన్నారు. గ్రామ కమిటీలు ఈ ఒక్కసారే వేసినవి కావు, మొదటి విడత గ్రామ కమిటిలు ఉన్నాయి, రెండవ విడత గ్రామ కమిటిలు ఉన్నాయి, మూడవ విడత కూడా గ్రామ కమిటిలు ఉన్నాయి. ఆ గ్రామ కమిటిలు అవగాహన కోసం

తప్పు దురుద్దేశం పెట్టుకోవద్దు దానిని సద్వినియోగం చేసుకొని, ప్రజలకు మంచి పేరు తీసుకురండి, మీ నియోజకవర్గాలలో తప్పు జరిగితే చెప్పండి. దానిని సఫలీ కృతం చేద్దామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు, మీ విశేష అధికారానికి విశాల హృదయంతో అవసరమైనంత సమయం గౌరవ సభ్యులకు ఇచ్చి ప్రకటనకే పరిమితం కాకుండా వారి, వారి అనుభవాలను నియోజకవర్గాలలో ఇతర సంఘటనలకు సంబంధించి ఈ సందర్భంగానే తెలియచేయడానికి అవకాశం కల్గించినందుకు ధన్యవాదాలు. ఆ తరువాత ఇంత సేపు గౌరవ సభ్యులు తెలియచేసిన విషయాలన్నీ నేను పూర్తిగా గమనంలోకి తీసుకొని 3,4 మాటల్లో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాను. ఈ సంఘటనకు సంబంధించి మాత్రమే పరిమితంగా నేను జవాబు చెప్పవలసి వున్నప్పటికి గౌరవ సభ్యులు ఈ సందర్భాన్ని అవకాశంగా తీసుకుని ఇందుకు సంబంధించని అనేక విషయాలను తెలియచేశారు. అంటే దీని మీనింగ్ కాస్త ఎక్సెస్ జరుగుతున్నది కాని అక్కడక్కడ ఘర్షణలు జరుగుతున్నాయి. సభల్లో లేక సమావేశాల్లో ఆవేశకావేశాలు వచ్చి జరిగిన సంఘర్షణలలో అవమానాలకు గురిఅవడం, ఆందోళనకు గురిఅవడం ఆ సందర్భంగా శాంతి భద్రతలు కాపాడడానికి ప్రయత్నంచేసే అటువంటి పరంపరలో పోలీసులు ఏదో ఎక్సెస్ చేసినారు అనే అపోహనో లేదా శాంతిభద్రతలు కాపాడే విషయంలో చట్టం పూర్తిగా తీసుకున్నటువంటి చర్యల్లో వారికి కల్గిన ఇతరత్రా అనుమానాలనూ వ్యక్తపరుస్తూ తెలియచేశారు. ఏమైనా సంఘటనలు కాని పోలీసులయొక్క విద్యుక్తధర్మాన్ని నిర్వహించకున్నా లేక పోలీసులు ఎక్సెస్‌గా ప్రవర్తించినా ఆ సంఘటనలకు సంబంధించి నాకు సమాచారం అందించడానికి లేక వారు ఒక నివేదిక పంపించడం జరిగితే అది విచారించి తగినటువంటి చర్య తీసుకోడానికి ఏర్పాటు చేస్తామని చెప్పి గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.
మ.1;20

ఇంకా ఇందుకు సంబంధించినటువంటి విషయం మీరు అనేక వివరాలు, విషయాలు ఆ సందర్భంగా వున్నటువంటి వ్యక్తులతోటి లేక, నాకు కూడా అన్ని విషయాలు తెలిసినప్పటికీ గృహాలు, ఇందిరమ్మ కమిటీలు, పెన్షన్ పరిస్థితి, సందర్భం తెలిసినప్పటకి నేను ఇంక సమాధానం చెప్పవలసిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. అయినప్పటికి ఒకటి, రెండు విషయాలు మన కళా వెంకట రావు, మిత్రునికి తెలియజేస్తున్నాను. ఒకరూ, ఇద్దరు వేరే చోట నుంచి పోలీసులు వచ్చారనే విషయం. మీరు పోలీసు మంత్రిగా కొద్ది రోజులు వున్నట్లు నాకు గుర్తు. కాని, ఎప్పుడైనా, ఎక్కడనైనా ఒక సభనో, ఒక సమావేశమునో లేక ఏదైనా మారుమూల ప్రదేశంలో సభ జరుగుతున్నప్పుడు ఆ ప్రాంత పరిస్థితులను బట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుంది. అక్కడ పరిస్థితి యొక్క తీవ్రతను లేక అంతకు ముందు వున్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, ఇతర చోట్ల వున్న పోలీసులను అవసరమైనంత మేరకు అక్కడ చేర్చి, బందోబస్తును నిర్వహించడం అనే విషయం ఒకటి వుంది. అందుకని ఆ సందర్భంగా ఇతర పోలీస్ స్టేషన్ల నుంచి పోలీసులు రావడం అనేది తప్పు కాదు. ఇప్పుడు మన శాసన సభ సమావేశానికి బందోబస్తు గురించి నల్గొండ నుంచి వచ్చిన ఒక ఎస్ఐ ఇక్కడ వున్నాడు. అందుచేత అవసరమైనటువంటి పోలీసు బలగాలను ఒక చోట నుంచి, ఒక చోటికి తరలించడం ఇది సహజం. ఈ విషయం మీకు తెలియజేస్తున్నాను. తర్వాత అక్కడ ఒకటే ఒకటి విషయం అనుచితమైనటువంటి ఎటువంటి పరిస్థితి జరుగలేదు. కాని, కాన్వాయి నుంచి ప్రక్కకు తప్పించడంలో వారిని బలవంతగా ప్రక్కకు లేపే విషయంలో ఘర్షణ పడినటువంటి విషయం. ఆ ఘర్షణ పడేటటువంటి విషయం కుడా ఎవరిది ఒప్పు, ఎవరిది తప్పు అనేటటువంటి విషయం. ఎటువంటి కేసు పెట్టలేదు. అయినా ఈ విషయం తెలిసినటువంటి, ఈ ప్రకటన వచ్చినటువంటి సందర్భాన్ని పురస్కరించుకొని, మీ ప్రకటన కొరకు

నాలుగు రోజులు ఆలస్యం చేయలేదు. 5 రోజుల నుంచి నేను ఈ ప్రకటన ఇవ్వడానికి, ప్రకటన రాసుకొనే ప్రయత్నం చేస్తున్నాను. కాని, అధ్యక్షా, స్పీకర్ నాకు తగిన సమయం ఇవ్వకా, నా ప్రకటనకు అలస్యం అయింది. తప్పు, ప్రకటన మీకు ఇవ్వకుండా వుండడానికి కాదు. ఆ తర్వాత ఈ సంఘటనకు సంబంధించి నేను, డిఐజి ఇతర అధికారులను ప్రత్యేకంగా విచారణ చేసి, పూర్తిగా అక్కడ జరిగిన సంఘటనలో ఎవరిది తప్పు, ఒప్పులు ఏమి చేయాలి? అవసరం అయితే అక్కడ జరిగినటువంటి సంఘర్షణలు ఎవరెవరూ **excess** చేస్తే, ఇంకా ఏ విధమైన కేసులు కూడా పెట్టాల్సిన అవసరం వుందా, లేదా? ఫర్‌దర్‌గా ఆ విచారణలో ఎవరి మీదనైన చర్యలు తీసుకోవలసిన అంశాన్ని నేను **terms** ఇచ్చి, వెంటనే విచారణ చేసి నివేదిక పంపాలని అన్నాను. ఆ నివేదిక ఆధారంగా, దానికి ముందు ఒక సీడి కూడా ఆ సందర్భంగా తీసినటువంటి సీడి కూడా ఒకటి వున్నది. అది ప్రభుత్వం తీసినటువంటి సీడి కాదు. ప్రయివేట్ ఛానల్ తీసినటువంటి సీడిని, ఆ నివేదికను ఈ రెండు వచ్చిన తర్వాత స్పీకర్ గారి ముందర ఈ రెండు వుంచి, ఫ్లోర్ లీడర్స్‌నందరిని పిలిపించి, అక్కడ జరిగినటువంటి చర్య, ఆ విషయంపైన ఎవరి**excess** వున్న తప్పు వున్న చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనేటువంటి విషయాన్ని సభకు గుర్తుజేస్తూ, ఆ లోపల ఎవరు ఆవేశకావేశాలకు గాని, అపోహలకు తావు ఇవ్వకుండా వుండాలని, ఇదే సందర్భంగా నేను ప్రభుత్వ మాటగా తెలియజేయకుండా, మిత్రుడు అయన్నపాత్రుడు నాకు ఒకప్పుడు కొల్లిగ్, సహవాసి ఆ తర్వాత మిత్రుడుగా వున్నటువంటి వీరు ఒకవేళ సందర్భోచితంగా మనస్తాపం చెందినా జరిగినటువంటి పరిస్థితిని వారికి వారు అర్థము చేసుకోవాలి. ప్రభుత్వం కూడా ఏదైనా ఎక్సెక్స్ చేసిన విషయం వుంటే, మేము అర్థం చేసుకొని తగిన విధంగా వ్యవహరించగలము. ఏర్పాటు చేసుకొని వెంటనే వారు అన్నింటిని మరిచిపోయి సభకు వచ్చి వివరాలు విషయాలు తెలియజేసి స్పీకర్ ముందర నేను ప్రభుత్వ పక్షంగా, పోలీసు పక్షంగా వివరాలు తెలియపరిచి దాని వ్యవహారాన్ని పూర్తి చేయడానికి ఏర్పాటు చేస్తానని నేను తెలియజేస్తున్నాను, అఖరిగా నేను మీ అందరికి ఒక నా విన్నపం అసెంబ్లీలో వున్నటువంటి నియమ నిబంధనలు పాటించి, వ్యవహరిస్తే ఈ అలవాటు మనకు ఒంటబడితే బయట కూడా ప్రజాస్వామ్యంలో ఎవరి హద్దులను, ఎవరి కర్తవ్యాన్ని వారు నిర్వహించే దానిలో ఎవరు ఎంతవరకు అనే దాంట్లో విషయం తెలుస్తే చాలా వరకు ఘర్షణలు, సంఘర్షణలు తప్పిపోతాయి. కాని, ఎవరికి వారు ఆవేశానికి ఆవేశంతో ఎవరి మాట వారివి సాగాలని, ప్రభుత్వంలో వున్న వారిని ప్రభుత్వానిది సాగాలని, లేక ప్రతి పక్షంలో వున్న వారికి ప్రతి పక్షంలో సాగాలని, లేక శాసన సభ్యుడిగా నేను చెప్పిందే వినాలని, మంత్రిగా నేను చెప్పిందే వేదమని, ఈ పద్దతులు ఎవైతే వున్నవో, ఎవరికి వాళ్లవి పరిమితంగా వున్నవి. ప్రజాస్వామ్యంలో వారికి కొన్ని నిబంధనలు వున్నవని మరిచిపోయి ఈ ఆవేశ పడటంలోనే కొన్ని ఇబ్బందులు, బాధలు వచ్చి అఖరికి ప్రజాస్వామ్య విలువలు తరిగిపోయే ప్రమాదం వున్నది. అఖరికి ప్రభుత్వాలు నడిపే విధానంలో ఇబ్బంది వస్తున్నది. తర్వాత గౌరవ సభ్యులు వివరించే తీరులో ఇబ్బందులు వస్తున్నాయి. వీటన్నింటికి నేను పాఠాలు చెప్పేంత సాహసం చేయడం సబబు కాదేమో అని చెప్పి అయినప్పటికి నా ఆవేదనను మీకు ఒకసారి తెలియజేస్తున్నాను. అనవసరమైన ఆవేశావేశాలకు లోను కాకుండా ప్రశాంతమైనటువంటి ఈ యొక్క వాతావరణంలో, ఈ పద్దతులను నియమ నిబంధనలను అనుసరించి నడుచుకోవడానికి ప్రయత్నం చేసి, ఎవరైనా కూడా ఒకరిని ఒకరు అగౌరవపరిచినా లేక ప్రభుత్వం ఏమైనా ఎక్సెక్ చేసిన తప్పనిసరిగా న్యాయం చేయాల్సినటువంటి కర్తవ్యం ప్రభుత్వానికి వుందని గౌవర సభ్యులకు మనవి చేస్తున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: డిమాండ్స్ మీద చర్చ దేవేందర్ గౌడ్ గారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్): మేడమ్ స్పీకర్ గారు, దేవుడు చల్లగా అందరిని చూచును గాక, మీరు అంత ప్రజలంత సుఃఖంగా వుండును గాక అని మా వాళ్లు అంత సంతోషంగా వున్నారు. పాపాలని కడిగేయును గాక, మేడమ్ స్పీకర్ గారు, తమరికి ధన్యవాదాలు స్పీకర్ గారు, మీరు ఈ రోజు చైర్‌లో వున్నారు. చాలా మంది మా సభ్యులు కూడా వారి వారి బాధలు చెప్పుకున్నారు. ఎందుకంటే అనేక సమస్యలు మన మీదకు వస్తుంటాయి. స్పీకర్ సార్, తమరికి తెలియనివి కావు. మనం ఏదో రకంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి దానిని పరిష్కరించే ప్రయత్నం చేస్తూ వుంటాము. ఆ క్రమంలో చాలా రోజులుగా, చాలా మంది శాసన సభ్యులు పడుతున్న బాధలు కూడా సభ దృష్టికి తీసుకొని వచ్చారు. హోం మినిష్టర్ గారు ఇక్కడ అన్ని చెప్పలేకున్నా వారి ఛాంబర్‌లోనైనా సరే, వారి యొక్క ఆఫీసర్‌లను గట్టిగా మందలించి ఎప్పుడైనా ఇలాంటివి జరిగినప్పుడు స్వతహాగా వారే మాట్లాడి చేయడం అవసరమని, నేను భావిస్తున్నాను. ఇట్లా చాలాసారులు మేం చేశాము. వారు చేయడం లేదని నేను అనను. చేస్తున్నారో, చేయడం లేదో గాని ఏదేమైనా ఒక శాసన సభ్యుడు, ముఖ్యంగా నేను లలితా కుమారి గారి విషయంలో జరిగిన సంఘటన మమ్ములను చాలా బాధ కలిగించింది. ఒక దళిత శాసన సభ్యురాలు ఆ విధంగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ని బ్రతిమిలాడే ఖర్మ పట్టిందంటే, ఆ విషయాన్ని వారు స్వతహాగా మాట్లాడి అతని మీద వెంటనే యాక్షన్ తీసుకోవలసిన కేసు అలాంటిది. ఆ విధంగా వారు తీసుకోవలసిన అవసరం వున్నదని చెప్పి, ఇక్కడి అయ్యన్న పాత్రుడు కూడా ఒక సీనియర్ మోస్టు మెంబర్, అధ్యక్షా వారికి ఏమైనా జరిగినప్పుడు స్పీకర్ గారికి రాజీనామా ఇచ్చిన తర్వాత వారిని పిలిపించి ఎందుకు ఈ విధంగా జరిగిందని చెప్పి, హోం మినిష్టర్ గారిని పిలిచి జరిగిన విషయం తెలుసకొని అక్కడ జరిగిన విషయాన్ని పరిష్కారం చేసి వుంటే హుందాగా వుండేది. అది చేయలేకపోయారనేది మా బాధ, దాని పైన మా యొక్క తీవ్రమైన బాధను కూడా వ్యక్తపరుస్తున్నాము.

మ.1.30

రాజీనామా చేసిన గౌరవసభ్యులను స్పీకర్ గారు ఒకసారి పిలిచి మాట్లాడితే బాగుంటుందని తెలియచేస్తున్నాను. చాలా సందర్బాలలో మా తెలుగుదేశం పార్టీ నాయకులందరూ మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు కానీ, ముఖ్యమంత్రి గారు ధరల వివ రాలు మాట్లాడుతున్న సందర్బంలో కనీసం ఒక్కమాటైనా మాట్లాడే అవకాశం మాకు ఇవ్వలేదు. శాసనసభలో మంత్రిగారు, సభలోని శాసనసభ్యునిపై ఇష్టానుసారంగా మాట్లాడటం పద్దతి కాదు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఒక దళిత శాసనసభ్యుడు రెండు సినిమాలు తీసే ప్రయత్నం చేశారు. దానిని అవహేళనగా బొత్సా సత్యనారాయణగారు మాట్లాడటం మంచి పద్దతి కాదు. ఒక దళిత సభ్యుడు ప్రొడ్యూసర్ అయితే దానిని అవహేళన చేసి సభలో మాట్లాడటం ఏ మాత్రం మంచి పద్దతి కాదు. For the last one-hour you are behaving in a most irresponsible way. మినిష్టర్‌గా వారు అలా ప్రవర్తించడం పద్దతి కాదు. మీ మనసుకు మీరు చేస్తున్న పని గొప్పదనుకుంటే నేను ఏమీ చెప్పలేను. The way you are behaving in the House, the way you are insulting the Members, it is very bad on your part. మేము చెప్పదలచుకున్నది చెప్పాం. అది విన్నా, వినకపోయినా అది మీ ఖర్మ. ఎవరి సంగతి ఏమిటో ప్రజలే చూస్తారు. శాసనసభలోనే మీ ప్రవర్తన ఈ విధంగా ఉంటే, బయట ఎలా ఉంటుంది? మంత్రులుగా మీరే ఈ విధంగా ప్రవర్తిస్తే మీ ఆఫీసర్లు ఏ విధంగా ప్రవర్తిస్తారు? అధికారంలో ఉండి మీరు మాట్లాడిన విధంగా మరే మినిష్టర్ మాట్లాడలేదు. You are irritating them. You are provocating them.

శ్రీ బొత్సా సత్యనారాయణః మేడమ్ డెప్యూటీ స్పీకర్, గౌరవసభ్యులు దేవేందర్ గౌడ్ గారు నా ప్రవర్తన మీద మాట్లాడిన తీరు చూస్తే మేము ఎలా మాట్లాడాలో ఆయన దగ్గర పాఠాలు నేర్చుకోవాలి అనే తీరులో మాట్లాడుతున్నారు. దేవేందర్‌గౌడ్ గారు ఈ శాసనసభలోనే మంత్రిగా ఉన్నారు. కానీ నేను ఈ శాసనసభలోనే కాక పార్లమెంటులో కూడా మెంబర్‌గా ఉండి ఇక్కడికి వచ్చాను. సభా, సాంప్రదాయాలు మాకు తెలుసు. మాకు సంస్కారం తెలుసు. ఎవరితో ఏమి మాట్లాడాలో కూడా మాకు తెలుసు. దేవేందర్‌గౌడ్ గారు గతంలో ఈ శాసనసభలో అహంభావంతో ఎదుటివ్యక్తుల గురించి మాట్లాడిన విషయాలను గుర్తుచేసుకుంటే బాగుంటుంది. ఎవరి తప్పులు వారికి తెలియవు. కానీ ప్రజలు అన్నీ చూస్తుంటారు. నేను ఏ ఒక్క సభ్యుడిని ఉద్దేశించి అవహేళన చేయాలని మాట్లాడలేదు. ఎవరైనా మాట్లాడేటప్పుడు గతాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలి. సీట్లు మారినప్పుడల్లా మాటలు మార్చకూడదు.

దేవేందర్‌గౌడ్ గారూ, మీరూ నేనూ కూడా బలహీన వర్గాల నుంచి వచ్చిన వారిమే. నేనూ, మీరూ కూడా ఆకాశం నుంచి దిగి పడలేదు. నేను సభలో ఎవరి గురించైతే చులకనగా మాట్లాడానన్నారో ఆయన కూడా బలహీన వర్గాల నుంచి వచ్చిన వాడే. తోటి సోదరులను అవమానించాలనే ప్రయత్నం నేను చేయలేదు. కాని మీరు మాట్లాడే ప్రతీ మాటలోనూ కూడా వ్యక్తులను టార్గెట్ చేస్తూ, వ్యవస్థలను టార్గెట్ చేస్తూ, రెచ్చగొడుతూ రాజకీయ లబ్ది కోసం ప్రయత్నిస్తున్నారు. దేవేందర్ గౌడ్ గారూ, దయచేసి మీ రాజకీయ లబ్దికోసం చేసే ప్రయత్నాలు ఆపండి. మేము వచ్చి మీ దగ్గర పాఠాలు చెప్పించుకునే పరిస్థితులలో లేము. మేము ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకోగా ఈ సభకు వచ్చిన సభ్యులం. 1999 నుంచి ఈ రోజు వరకూ కూడా ప్రజలతో ఎన్ను కోబడినాం . మీరు అధికారంలో ఉన్నప్పుడు కూడా ప్రజల మన్ననలు పొందాం.

(INTERRUPTIONS FROM THE HON'BLE MEMBERS BELONGING TO T.D.P.)

MADAM DEPUTY SPEAKER: The House is Adjourned to meet again at 8.30 A.M. on Monday, the 10th March, 2008.

(Then the House adjourned at 1.35 p.m., to meet again at 8.30 a.m., on Monday, the 10th March, 2008)